వెన్నెల గత వారం మొక్కలు పై దృష్టి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Khammam, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem
6-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 216 పేజీలు: 16 వెల: 6.50

ఎన్డీయె కూటమిలో తేలని సర్దుబాట్లు
ముంబయి మహానగరానికి మానవ బాంబుల ముప్పు
5లో


శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన మంత్రి లోకేష్

## ప్రధాని మోడీతో మంత్రి లోకేష్ భేటీ

### రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సహకరించాలని వినతి

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని కోరారు.ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఐటి,ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని >>2

# గురువు స్ఫూర్తితో ముందుకు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** పిల్లల్లోవిజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, సత్యకుమార్ యాదవ్ లతోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు. విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ బెస్ట్ ప్రాక్టీసెస్ విధానాలను సీఎం పరిశీలించారు. పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని మంత్రి లోకేశ్ కు సీఎం సూచించారు. విద్యార్థులు జాతీయ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఎన్ ఐఆర్ ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్రవర్శిటీకి 4వ ర్యాంకు రావడం శుభపరిణా మమన్నారు, ఇలాంటి ర్యాంకులు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. అలానే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా నెలకొల్పిన గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్‌ను నిర్వాహకులు ముఖ్యమంత్రికి అందించారు. గురుపూజోత్సవం చాలా పవిత్రమైన కార్యక్రమమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. విజయవాడలో ఏ సమావేశ ప్రాంగణంలో దివంగత భారత రాష్ట్రపతికి విగ్రహానికి నివాళి అర్పించారు.జ్యోతి ప్రజలన అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మనం గుర్తు పెట్టుకునేది ఉపాధ్యాయులనే అని, అలాంటి వారిని జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేమని అన్నారు. విద్యార్థి దశలో



శుక్రవారం విజయవాడలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు. చిత్రంలో మంత్రులు సత్యకుమార్, లోకేష్ తదితరులు


విజ్ఞానంతోపాటు లౌకికం కూడా పెంపొందించుకోవాలి
పిల్లలకు పుస్తకాల బరువు తగ్గించాం
ఆంధ్ర వర్సిటీకి 4వ ర్యాంక్ శుభపరిణామం
నేను నిత్యవిద్యార్థిని..రోజూ నేర్చుకుంటా: సిఎం చంద్రబాబు

పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, అలానే మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువేనని తెలిపారు. భక్తవ త్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారని, నేను నిత్య విద్యార్థిని ప్రతిరోజు ఏదో ఒకటి నేర్చుకుంటానని సీఎం వివరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం మనకు ఆదర్శప్రాయమని చెప్పారు. రాధాకృష్ణన్ రేణిగుంట పాఠశాలలో టీచర్‌గా, ఏయూలో ఆచార్యుడిగా పని చేశారని అన్నారు. గత ఏడాది బుడమేరు వరదల కారణంగా గురుపూజోత్సవం జరుపుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేసారు. 175 మంది ఉపాధ్యాయులు ఇచ్చిన సూచన, సలహాలతో వారి ఫొటోలతో పుస్తకాన్ని ముద్రిస్తామని వెల్లడించారు. సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు కాని మా ఇంట్లో లోకేశ్ చదువు గురించి నా భార్య భువనేశ్వరి చూసేవారన్నారు.ఈ విషయంలో ఆ క్రెడిట్ ఆవిడదేనని సీఎం అన్నారు.విద్యను రాజకీయాలకు దూరం >>2

# తురకపాలెం ఘటనపై ప్రభుత్వం సీరియస్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 5:** గుంటూరు జిల్లా తురకపాలెంలో 5 నెలలుగా చోటుచేసుకుంటున్న మహమ్మారితో మృతులపై రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సీరియస్ అయ్యింది. అయిదు నెలలుగా మహమ్మారి వెంటాడుతున్నా ఎందుకు అలసత్వం వహించారంటూ జిల్లా వైద్యఅధికారులపై ప్రభుత్వం మండి పడినట్టు సమాచారం. పదుల సంఖ్యలో చనిపోయినా పట్టించుకోరా. అంటూ అధికారులను ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించినట్టు తెలిసింది. తురకపాలెం ఘటన నివేదికపై సమీక్షించిన సిఎం చంద్రబాబు ముమ్మర చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. బాధితులందరికీ తాము ఉన్నామంటూ ధైర్యం చెప్పాలంటూ వైద్యఆరోగ్యశాఖ మంత్రి ఆ గ్రామానికి వెళ్లాలని సిఎం ఆదేశించటంతో శుక్రవారం తురకపాలెంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించి ఘటనపై ఆరా తీశారు. ఊరులోని అన్నివీధుల్లో పర్యటించి బాధితుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.మహమ్మారి కబళించిన బాధిత కుటుంబాలకు వెళ్లిన సత్యకుమార్ వారిని ఓదార్చి పరామర్శించారు. మహమ్మారి ప్రబలటంపై కారణంపై నివేదికలకు ఆదేశించామని, త్వరలో రానున్న >>2

అధికారుల అలసత్వంపై సిఎం మండిపాటు
వారం రోజులపాటు బాధితులకు ఆహారం, నీరు సరఫరా
నేడు రక్త, నీటి నమూనాల సేకరణకు 50 బృందాల రాక


శుక్రవారం తురకపాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్




## 18 నుంచి అసెంబ్లీ

### 14,15న తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల జాతీయ సదస్సు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీసమావేశాలు ఈ నెల 18వ తేదీ నుంచి జరుగబోతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు.అసెంబ్లీ సమావేశాలు18వతేదీ ఉదయం 9గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10గంటలకు మొదలవుతాయి. మొదటి రోజుసమావేశం అనంతరం ఉభయ సభల బిఎసిసమావేశాలు జరుగుతాయి. >>2

## సిట్ విచారణలో వైఎస్ అనిల్ రెడ్డి పిఎ

**విజయవాడ, సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థ ( సిట్) శుక్రవారం కీలక పురోగతి సాధించింది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సోదరుడు, ఆయనకు అత్యంత సన్నిహితు వైఎస్ అనిల్ రెడ్డి వద్ద పీఏగా విధులు నిర్వహిస్తున్న దేవరాజులను ఉన్నతాధికారులు శుక్రవారం సిట్ కార్యాలయానికి పిలిపించారు. మద్యం కుంభకోణం వ్యవహారంలో పలువురి పాత్రపై ఆయనకు ప్రశ్నలు సంధించి.. అతని నుంచి జవాబులు రాబడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విచారణలో అతడు ఇచ్చే సమాచారం ఆధారంగా ఈ కేసు కీలక పురోగతి సాధిస్తుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ మద్యం కుంభకోణంలో ఇప్పటి వరకు పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో 12 మందిని అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఇక ఇదే కేసులో జగన్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం, మంత్రిగా పని చేసిన నారాయణ స్వామిని సైతం సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆయన స్టేట్‌మెంట్‌ను వారు రికార్డు చేసుకున్నారు.జగన్ ప్రభుత్వం హయాంలో మద్యం విక్రయాల లావాదేవిలన్నీ నేరుగా జరిగాయి. అంటే ఎక్కడ డిజిటల్ చెల్లింపులు అనేవి జరగలేదు. ఈ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలకు తెర తీశారు. ఈ మద్యం తాగడం వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారు. అలాగే పలువురు అనారోగ్యానికి గురయ్యారు. అంతేకాకుండా.. ఈ మద్యం విక్రయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం మద్యం కుంభకోణంపై సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిను సిట్ అధికారులు అరెస్ట్ చేసి.. విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్ప తదితరులను అరెస్ట్ చేశారు. వీరికి బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయిస్తున్నారు. కానీ వీరికి కోర్టు మాత్రం బెయిల్ మంజూరు చేయడం లేదు. దాదాపు రూ 3,500 కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. అదీకాక.. ఈ కేసు విచారణలో భాగంగా హైదరాబాద్ శంషాబాద్‌లో రూ. 11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ మద్యం కుంభకోణం ద్వారా సంపాదించిన నగదుతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రాజ్ కసిరెడ్డి పలు ఆస్తులు కొనుగోలు చేసినట్లు గుర్తించి.. వారిని సైతం సిట్ అధికారులు జప్తు చేసింది.

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పన కీలకంగా ప్రభుత్వం పెట్టుబడులకు ముందస్తు ప్రోత్సాహకాలు అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నాయుడుపేటలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు, కాపర్ క్లాడ్ లామినెట్ ప్లాంట్, ఈఎంఎస్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీ లిమిటెడ్, దాని సంయుక్త వెంచర్లకు 26.70 ఎకరాల కేటాయించారు. రూ.1,595 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడి పెడుతున్నారు. దీంతో 2,168 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇంటిగ్రేటెడ్ అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ ఫెసిలిటీని ఏర్పాటు చేసేందుకు హిండాల్కో ఇండస్ట్రీస్ చేసిన ప్రతిపాదనకు తాజా మంత్రి మండలి సమావేశంలో ఆ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెలలోనే జరుగునున్న అసెంబ్లీ సమావేశాల్లో మంత్రిమండలిలో ఆమోదించిన పథకాలన్నీ చట్టపరమైన ఆమోదం నిమిత్తం ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం సీఎంవో ద్వారా అందించిన సమాచారంలో పెట్టుబడికి ముందస్తు ప్రోత్సాహకాలుగా రూ.586 కోట్ల అందచేయడం ద్వారా 613 మందికి ఉద్యోగాలు లభించనున్నాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఈ సౌకర్యం ఆపిల్‌తో సహా ప్రపంచ సాంకేతిక సంస్థలకు నాణ్యత కలిగిన అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేస్తుంది. తిరుపతి మండలం సెట్టిపల్లి గ్రామంలోని అందరికీ ఇళ్లు విధానం ప్రకారం ప్రతి ప్లాట్ యజమానికి కనీసం 2 సెంట్లు కేటాయించేందుకు 2019లో రెవెన్యూ శాఖ చేసిన సవరణ ఆమోదించారు. ఎక్సైజ్ చట్టాన్ని సవరిస్తూ కుష్ఠు వ్యాధి లేదా ఏదైనా ఇతర అనే పదాలను తొలగించేందుకు ఉద్దేశించి ముసాయిదా బిల్లుకు ఆమోదం.

ఉపాధి, ఉద్యోగావకాశాలే లక్ష్యం: సిఎం చంద్రబాబు
భవనాల గరిష్ఠ ఎత్తు 24 మీటర్లకు పెంపు
నాయుడుపేటలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు ఏర్పాటు



రాష్ట్రంలోని 16 జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి దీపం2 పథకం ద్వారా 5 కిలోల ఎల్‌పీజీ సిలిండర్లు ఇస్తున్నారు. అయితే ఇక పై వీరికి 14.2 కిలోల గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది. 5 కిలోల సిలిండర్లు ఉన్న లబ్ధిదారులకు ఇప్పటివరకూ 14.2 కిలోల సిలిండర్లకు ఇచ్చే రాయితీ అందలేదు. దీనిపై తాజాగా మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని 23,912 మందికి ప్రయోజనం కలుగుతుంది.ఏపీలో భవనాల గరిష్ఠ ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచనున్నారు. ఈ మేరకు శాసనసభలో బిల్లు ప్రవేశపెడతారు. మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయాలను సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అందులో ముఖ్యమైనవి ఇలా ఉన్నాయి.

2025 జనవరి 1 లేదా ఆ తర్వాత రాజధాని అమరావతిలో విద్యా ఆరోగ్య సంరక్షణ సంస్థలకు భూమిని కేటాయించారు. అయితే వీటి అమ్మకం లేదా లీజు డీడ్ ఒప్పందాలను అమలు చేసే సందర్భంలో రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన స్టాంపు డ్యూటీ చెల్లింపు నుంచి మినహాయింపు ఇచ్చే ప్రతిపాదన ఆమోదించారు. పారిశ్రామికాభివృద్ధి విధానం 2024- 29లోని ఎర్లీబర్డ్ పథకం కింద అదానీ విల్మర్ లిమిటెడ్, రామ్ షీ బయో ప్రైవేట్ లిమిటెడ్, బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్, టైరోమర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, పట్టాభి ఆగ్రోఫుడ్స్‌లకు ప్రోత్సాహకాలు అందించేందుకు గతంలో చేసిన సిఫార్సులను ఎస్ఐపీబీ ఆమోదించింది.

స్పేస్ సిటీకి సంబంధించి తదుపరి నాలుగు ప్రధాన తయారీ ప్రతిపాదనలకు ఎకరానికి రూ.5లక్షలు కేటాయించారు. ఎర్త్ స్టోరబుల్ ఇంజిన్ టెస్ట్ ఫెసిలిటీ, క్రయోజనిక్ ఇంజిన్ టెస్ట్ ఫెసిలిటీ, క్రయోజనిక్ ఇంజిన్ టెస్ట్ ఫెసిలిటీ2 సదుపాయాలను ఈ స్పేస్ సిటీలో కల్పించనున్నారు. రూ.427 కోట్ల పెట్టుబడితో మదర్ డైరీ ఫ్రూట్, వెజిటెబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా 180 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.



# 9.5 లక్షల మె.ట ఎరువుల కేటాయింపు

### రబీసీజన్‌కు ఎలాంటి కొరతలేదు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ఈ విషయంలో ఎటువంటి దుష్ప్రచారం నమ్మవద్దని ఏపీ వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై క్రిష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు,శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు, ఈ.ఓ స్పెషల్ సిఎస్ రాజశేఖర్, డైరెక్టర్ ఢిల్లీరావులతో టెలీ కాన్ఫరెన్స్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిర్వహించారు. యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను అధిగమించాలని సూచించిన మంత్రి అచ్చెన్నాయుడు.భవిష్యత్ అవసరాల కోసం రబీ సీజన్ కు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న మంత్రి అచ్చెన్నాయుడుఅధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవల్ లో ఉన్నటువంటి యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షణ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు.జిల్లాలో ఉన్నటువంటి యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందచేయాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు..కిష్ణా, బాపట్ల, కడప, జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు.యూరియా నిల్వలు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల నుండి డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా కలెక్టర్లు చర్యలు చేపట్టాలి, రవాణా ఖర్చులను ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటామన్న మంత్రి అచ్చెన్నాయుడు..గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావలసిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకొని అనుకున్న సమాయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు.సోషల్ మీడియాలో, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై స్పందించాలని, ప్రతిరోజు వాస్తవికత విషయాలను, యూరియా నిల్వల గురించి కలక్టర్లు మీడియాకు వివరించాలని ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు.



## సిఎం చంద్రబాబుకు కొత్త హెలికాప్టర్

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు భద్రత దృష్ట్యా కొత్త హెలికాప్టర్‌ను వినియోగిస్తున్నారు. రెండు వారాలుగా ఇందులోనే జిల్లాల పర్యటనలకు వెళ్తున్నారు. ఇటీవలి వరకు వాడిన బెల్ తయారీ ఛాపర్ పాతది కావడంతో అధునాతన ఫీచర్లతో కూడిన ఎయిర్‌బస్ హెచ్160 మోడల్ హెలికాప్టర్‌కు మారారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రయాణాలకు అనువుగా ఉంటుందని నిపుణులు దీన్ని ఎంపిక చేశారు. పాత ఛాపర్ ఎక్కువ దూరం ప్రయాణానికి పనికొచ్చేది కాదు. సీఎం ఏదైనా జిల్లాకు వెళ్లాలంటే ఉండవల్లి నివాసంలోని హెలిప్యాడ్ నుంచి ఛాపర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో వెళ్లాల్సిన ప్రాంతానికి సమీపంలోని ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారు.



## రూ.65వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు

### అవసరమైన భూములు రిలయన్స్‌కు కేటాయించాలి: సిఎస్ విజయానంద్

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రిలయన్స్ ఆధ్వర్యంలో రూ.65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుకు అవసరమైన భూములు త్వరితగతిన అప్పగించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. రిలయన్స్ సంస్థకు 9 జిల్లాల్లో 2.34 లక్షల ఎకరాల భూమిని అప్పగించాలన్నారు. వృధాగా పోతున్న వర్షపు నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అన్ని చెరువులను పూర్తిగా నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటి సంరక్షణ భూగర్భ జలాలు పెంపును కలెక్టర్లు బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. యూరియా, పరిశ్రమలు, గురుకులాలు, కెజిబివిలు తదితర అంశాలపై ఈ సమావేశంలో కలెక్టర్లకు సూచనలు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం సరిపడి యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ రైతులకు విజ్ఞప్తి చేశారు..మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు,భుగర్భ జలాలు,పియం కుసుమ్,కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు భూమి అప్పగించుట,స్వచ్ఛాంధ్ర అవార్డులు తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రిలయెన్స్ సంస్థ ద్వారా ఏర్పాటు చేయనున్నకంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు సంబంధించి మొదటి దశ కింద 9 జిల్లాల్లో 2లక్షల 34 వేల ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని ఆయా భూములను త్వరిత గతిన అప్పగించాలని కలక్టర్లను ఆదేశించారు.అనంతరం మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు,భూగర్భ జలాల పెంపు అంశాలపై మాట్లాడుతూ వృధాగా పోతున్న వర్షపు నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

06-09pg2exHMWNJQE.qxd:06-09pg2exHMWNJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం

## మీడియేషన్, ఆర్బిట్రేషన్‌లతో వివాదాలకు పరిష్కారం
## విశాఖలో ఎడిఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం



శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విశాఖపట్నం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్థవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్థంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ విశాఖ పట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై దార్శనికాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకమని ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభంలాంటిదన్నారు. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధత, నిష్పాక్షి కతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీపౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్క రణల్ని అమలు చేస్తోందేన్నారు. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి." అని అన్నారు. విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టుల చుట్టూ తిరగటం భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశ అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈఫైలింగ్, మొబైల్ అప్డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఏపీలో ఈ ప్రక్రియ చాలా అవసరంప్రస్తుతం ఏపీలో 650 మంది జడ్జిలు ఉన్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు మరో 800 మంది న్యాయమూర్తులు అవసరమౌతారని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం మీడియేషన్ ప్రక్రియ చాలా అవసరం . మీడియేషన్ నిపుణులను తయారు చేసేందుకు 40 గంటల ట్రైనింగ్ అవసరం అవుతుందన్నారు.మీడియేషన్ చేసే వారికి చాలా నైపుణ్యం ఉండాలి. దానిని కొలిచేందుకు ఓ ప్రత్యేకమైన సర్టిఫికేషన్ ఉండాలి ఆర్బిట్రేషన్ రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు వస్తున్నారు. హౌసెస్, డిస్పెన్స్ ఆర్బిట్రేటర్లు కూడా ఉన్నారు. దీనికో ప్రత్యేకమైన యంత్రాంగం ఉండాలని భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహా, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయ మూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

# 18 నుంచి అసెంబ్లీ

>> ఆ రోజు సమావేశాల ఎజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానివారిపై అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు. తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కాను న్నట్లు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించిన సంగతి తెలిసిందే.ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు. సమావేశాల ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరుగుతాయని, ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్లు అయ్యన్న పేర్కొన్నారు.

# అలిపిరి మెట్ల మార్గంలో 'కంచె' అవశ్యం

## హైకోర్టు ఆదేశాలతో నడకదారి భక్తుల భద్రతకోసం
## టిటిడి చర్యలకు అడుగులు



**తిరుమల,సెప్టెంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** "ఏడుకొండలవాడ గోవిందా...తిరుమలవాసా గోవింద"నామస్మరణతో భక్తితో కాలినడకన అలిపిరి మెట్లమార్గంలో తిరుమలకు చేరుకునే భక్తులకు పూర్తిస్థాయిలో రక్షణకల్పించాలని హైకోర్టు ఆదేశాలతో ఇప్పుడు తక్షణకర్తవ్యంపై టిటిడి ఆలోచన చేయాల్సిన అవసరం వచ్చింది. నడకమార్గంలో ఇరువైపులా ఇనుప "కంచె"ఏర్పాటుకు మూడునెలల్లో చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. ఇందుకు జెఎసి కూడా ఏర్పాటుచేసుకుని తగిన విధంగా స్పందించాలని న్యాయస్థానం ఆదేశాలతో టిటిడి అధికారులు ,అటవీశాఖ వన్యప్రాణిసంరక్షణవిభాగం సంయుక్తంగా కంచె పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈనెలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటం, 24వతేదీ సిఎం చంద్రబాబునాయుడు తిరుమలకు వస్తుండటంతో హైకోర్టు ఆదేశాలపై టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు చర్చించి తదుపరి కంచె ఏర్పాటుకు ఉపక్రమించనున్నారనేది తెలుస్తోంది. రెండుసంవత్సరాల క్రిందట అలిపిరి మెట్లమార్గంలో ఓ చిన్నారిని చిరుతపులి లాక్కెళ్ళి చంపితినిన దారుణ విషాద ఘటన తరువాత అలిపిరి నడకమార్గంలో కంచె శరణ్యమని భక్తులు,నిపుణులు సూచనలు చేశారు. అయితే అప్పటి టిటిడి పాలకమండలి అందుకు చర్యలు తీసుకునే దిశగా కార్యాచరణ సిద్ధంచేసినా చివరకు వన్యప్రాణిచట్టం అంగీకరించకపోవడంతో ఆలోచనకు బ్రేక్ పడింది. ఇప్పుడు మళ్ళీ నడకమార్గంలో చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచారంతో భక్తులు భయపడుతున్నారు. భక్తులను చిరుతపులి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి.దీంతో కాలినడక మార్గానికి ఇరువైపులా కంచె ఏర్పాటుచేయాలని హైకోర్టు న్యాయస్థానం ఆదేశాలతో టిటిడి ముందుకు కదలనుంది.

శేషాచలం అటవీప్రాంతంలో కొండలను విడదీసి కొన్ని ఏళ్ళక్రిందట నడకమార్గాలను ఏర్పాటుచేసిన టిటిడి ఇరువైపులా రక్షణకంచె విషయం అప్పట్లో అవసరం లేకపోయింది. ఇప్పుడు వన్యప్రాణులు యధేచ్ఛగా అడవులను వదలి జనసంచారంలోకి వస్తుండటంతో భక్తుల భద్రతపై పునరాలోచన చేయాల్సివస్తోంది. తిరుమలకు ఎంతో పవిత్రంగా,భక్తితో కాలినడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో క్రూరమృగాల నుంచి పూర్తి రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సుమారు 8కిలోమీటర్లు దూరం దట్టమైన కొండల మధ్య ఉన్న అలిపిరి కాలినడక మార్గం మెట్లదారికిరువైపులా అటవీప్రాంతమే. మెట్లమార్గానికి రెండువైపులా ఎత్తయిన రక్షణ గోడలు లేకపోవడం, అడవికి ఆనుకునే ఉండటంతో ఎటువైపు నుండి ఎప్పుడు,ఎక్కడ ఎలా చిరుతలు, ఎలుగుబంట్లు భక్తులపై దాడిచేస్తాయో తెలియని భయం. ఈ నేపథ్యంలో భక్తుల రక్షణకు మెట్లమార్గంలో బలమైన ఇనుప"కంచె" ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన హైకోర్టు ఆదేశాలతో ఆచరణకు రానుంది. గతంలో 2023లో చిన్నారిని చిరుతపులి చంపి తినడంతో భక్తుల రక్షణకు ప్రాథమికంగా చేతులకు "ఊతకర్రలు"ఇచ్చి పంపారు. తిరుమలకొండలు రిజర్వ్‌ఫారెస్టు ప్రాంతంలో ఉన్న కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం యధేచ్ఛగా ఉండేలా చూడటం అటవీశాఖ చట్టంలోని అంశం. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు దారులు పూర్తిగా దట్టమైన అడవిని చీల్చి మధ్యలో ఏర్పాటుచేసినవేకావడం విశేషం. దేవునిపై విశ్వాసంతో సాధారణరోజుల్లో 20వేలమంది వరకు భక్తులు నడకమార్గంలో తిరుమలకు వస్తున్నారు. తరచూ చిరుతలు కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులను వెంబడించడం, దాడిచేయడం,గాయాలతో విడిచిపెట్టడం జరుగుతున్నాయి. కంచె ఏర్పాటు చేస్తే భక్తులకు రక్షణ కల్పించవచ్చనేది హైకోర్టు ఆదేశాలు. శేషాచలంఅడవిలో వందకుపైగా చిరుతలు సంచరిస్తున్నా దాదాపు 10వరకు చిరుతలు ఇటు ఘాట్‌రోడ్లలో,కాలినడక మార్గాల్లో సంచరిస్తున్నాయనేది ఇటీవల తెలిసిన విషయం. అయితే నడకమార్గాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసిన ట్రాప్ సిసికెమెరాల నిఘాతో నాలుగు చిరుతలు మాత్రమే అడవిలో ఇటు ఘాట్‌రోడ్లు, అటు నడకమార్గాల వైపు సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నడకమార్గంలో భక్తులకు భద్రత సిబ్బంది తోడుగా రక్షణకల్పిస్తున్నారు. భక్తులను గుంపులుగా అనుమతినిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**06-09-2025, శనివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**భాద్రపద మాసం, దక్షిణాయణం**
**వర్ష ఋతువు, శుక్లపక్షం**
చతుర్దశి రా.1.38
ధనిష్ఠ రా.10.52
వర్జ్యం : తె.5.41–ఉ.7.12
దు.తె.5.56–ఉ.7.33
రాహుకాలం - ఉ.9.00–10.30

## వార్తాఫలం

**మేషం :** భూముల విషయంలో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం :** ఆరోగ్యం వాహనాల విషయంలో మెలుకువ అవసరం. సోదరుల కలయిక.

**మిథునం:** సంతాన విద్యా విషయంలో నూతన బాధ్యతలు చేపడతారు. శుభవార్తలు.

**కర్కాటకం :** సోదరి, సోదరులతో విభేదాలు తలెత్తుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రుల ద్వారా కీలక సమాచారం తెలుసుకుంటారు. వాహనసౌఖ్యం.

**కన్య :** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రయాణాలు.

**తుల :** గృహం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. సంఘంలో ఓ ప్రత్యేక గౌరవం పొందుతారు.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం.

**ధనుస్సు:** కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. శుభకార్యాలలో బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** రాజకీయ, కళా రంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** భూముల విషయంలో నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఋణాలు తీరుస్తారు.

**మీనం :** కొన్ని అవకాశాలు అప్రయత్నంగా లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గురువు స్ఫూర్తితో ముందుకు

>> గా ఉంచాం. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకోగలిగానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. అందరం కలిసి కట్టుగా ఆంధ్రా మోడల్ విద్యా వ్యవస్థను ప్రపంచానికి చాటుదామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో రాజకీయాలను దూరం పెట్టాలని సూచించారు. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు



ఉత్తమ ఉపాధ్యాయురాలికి అవార్డు అందచేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

చేయాలని సూచించారు. అలానే మెగా పేరెంట్‌టీచర్ సమావేశాలు ఏర్పాటు చేశామని ఇంకా పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అలానే కొన్ని పథకాలకి సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టామని తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి రోజు తాను ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటానన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేమన్నారు. తాను కూడా టీచర్ కావాల్సి ఉందన్నారు. లెక్చరర్‌గా చేరాలని యూనివర్సిటీ వీసీ తనను కోరారని తెలిపారు. లెక్చరర్‌గా కాదు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆయనకు తెలిపానని చెప్పారు. హైదరాబాద్‌ను నెంబర్‌వన్‌గా చేసేందుకు తాను ఎంతో కష్టపడ్డానని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగు వారు నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన కోరిక అని తెలిపారు. ఐఐటీ కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారన్నారు. సీఎం సిఫార్సు చేసినా సీటు ఇవ్వబోనని ఆయన నిక్కచ్చిగా చెప్పేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అందుకే చుక్కా రామయ్య అంటే తనకు ఎంతో గౌరవం పెరిగిందని చెప్పారు. 10 వేలమంది దరఖాస్తు చేస్తే 100 మందికే ఐఐటీ శిక్షణ ఇచ్చేవారని.. అలా వందకు వంద మందినీ ఐఐటీకి ఆయన పంపేవారంటూ చుక్కా రామయ్యలోని విశిష్ట లక్షణాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఇక రాష్ట్ర విభజన కంటే కూడా గత పాలకుల వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ నష్టం కలిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కన్నా చదివిస్తే ఊహించనంత ఎత్తుకు ఎదుగుతారు. 2014-19 మధ్య రాష్ట్రం కోసం కష్టపడ్డాను.. కానీ ఆ తర్వాత రకరకాల కారణాల వల్ల ఓడిపోయాను.నేను రాజకీయాలపై ఫోకస్ పెట్టిన ప్రతిసారీ గెలిచాను. ఉద్యోగులు, టీచర్లు ఈ ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారో... అవన్నీ రానున్న రోజుల్లో అందించే బాధ్యత తీసుకుంటాం. రాష్ట్రాన్ని నెంబర్1గా చేసేందుకు అవసరమైన వసతులు కల్పించే బాధ్యత నాది... దాన్ని అందిపుచ్చుకునే బాధ్యత టీచర్లది. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో కేంద్రం మార్పులు తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ అవుతుందని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోనే ఏపీ నెంబర్‌వన్‌గా మారాలనేదే తన లక్ష్యమన్నారు. రానున్న 22 ఏళ్ల పాటు మనమంతా దృష్టి పెడితే ఇది సాధ్యమే అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.

# మేం సిద్ధంగా ఉన్నాం.. వైద్య సేవలు పొందండి

## తురకపాలెంవాసులకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 5:** రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమం , వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండ్యన్ , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులుతో కలసి శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో పర్యటించారు. అక్కడి వైద్యశిబిరానికి వెళ్లి అక్కడ ఇప్పటివరకు జరిగిన పరీక్షల నిర్వహణ వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, గుంటూరు జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి ఇప్పటి వరకు స్థానికులకు అందించిన వైద్య సేవల్ని మంత్రికి వివరించారు. శిబిరం వద్ద పరీక్షల కోసం వేచి ఉన్న స్థానికులతోను మాట్లాడారు. మీకు అండగా ప్రభుత్వం ఉంది. వైద్యుల ద్వారా చికిత్స పొందాలని, ఆందోళన చెందొద్దు అని వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ తురకపాలెం గ్రామవాసులకు ధైర్యం చెప్పారు. స్వల్పంగా అనారోగ్యం ఉన్నప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు స్థానికులు సంశయిస్తున్న విషయాన్ని

గుర్తించిన మంత్రి సత్యకుమార్ నేరుగా ఓ ఇంటికి వెళ్లి భార్యాభర్తలకు నచ్చచెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు ఆసుపత్రుల్లో ఉండి చికిత్స పొందేందుకు వెనకాడుతున్నారని, సాధారణ వైద్యంతో సరిపెడుతున్నారని మంత్రి గమనించారు. తానే స్వయంగా వైద్య శిబిరానికి అరకిలో మీటరు దూరంలో ఉన్న దంపతులు జి.శ్రీనివాసరావు, విజయకుమారి ఇంటికి మంత్రి సత్యకుమార్ నడుచుకుంటూ వెళ్లారు.

ఈ సందర్భంగా అనారోగ్యంతో ఉండి కోలుకుంటున్నానని చెప్పిన విజయకుమారితో గుంటూరు జీజీహెచ్ కు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. రక్త పరీక్షలతో పాటు అవసరమైతే స్కానింగ్ వంటి పరీక్షల్ని ఉచితంగా చేస్తారని, సంశయించవద్దని మంత్రి కోరారు. తురకపాలెం గ్రామ వాసులకోసం గుంటూరు జీజీహెచ్‌లో ప్రత్యేకంగా ఒక వార్డును ఏర్పాటు చేశామని తెలిపారు. ఇదే సమయంలో అక్కడున్న ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి , ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు కూడా ఆసుపత్రిలో చికిత్స పొందాలని నచ్చచెప్పారు. గుంటూరు జీజీహెచ్ లో మరణించిన వారి కేస్ షీట్లను వైద్య నిపుణులతో పరిశీలన చేయించాలని డిఎంఇ డాక్టర్ రఘునందన్‌ను వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ఆయన మాట్లాడారు.

# తురకపాలెం ఘటనపై ప్రభుత్వం సీరియస్

>> నమూనా ఫలితాల ఆదారంగా నివారణ చర్యలు చేపడతామని బాధితులకు భరోసా నిచ్చారు. అయితే సిఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం ఆగ్రామంలో ముమ్మర చర్యలకు శ్రీకారం చుట్టింది. సిఎం చంద్రబాబునాయుడు తురకపాలెంలో పూర్తిగా మహమ్మారి అదుపులోకి వచ్చేంతవరకు నిత్యం వైద్యాధికారులు, ఇతర అధికారులు ఏరోజుకు ఆరోజు ఆగ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తూ బాధితులకు ధైర్యం చెప్పాలని కోరారు. బాధిత కుటుంబాలకు వారం రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వమే ఆహారం మంచినీరు సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. రక్త, నీటి నమూనాల ఫలితాలు వచ్చేంతవరకు బాధిత కుటుంబాలందరికీ ప్రభుత్వమే ఆహారం, మంచినీటి సరఫరా చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఏ బాధిత కుటుంబం కూడా ఆహారం తయారు చేసుకోకుండా, ప్రభుత్వమే వారికి ఈ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. వీధుల్లోని పారిశుద్ధ్య పనులను కూడా ముమ్మరం చేశారు. జిల్లా పంచాతీయ అధికారి సాయికుమార్ నేతృత్వంలో పారిశుద్ధ్య సిబ్బంది తురకపాలెంలో ప్రతివీధిలో పారిశుద్ధ్యం పనులను ముమ్మరం చేశారు. ఈ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యేంతవరకు సిబ్బంది అక్కడే తిష్టవేసి దోమలు, బ్యాక్టీరియా నివారణకు బ్లీచింగ్, ఫినాయిల్ , కిరోసిన్ వంటి ద్రవాలతో నిర్మూలనా చర్యలు చేపడుతున్నారు. నీటి నిల్వలు, మురికి కుంటలను పూర్తిగా లేకుండా చేస్తూ బ్లీచింగ్, ఫినాయిల్‌తో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. అంతుచిక్కని ఈ మహమ్మారి ప్రబలటానికి వైద్యబృందం అన్వేషణ మొదలుపెట్టింది. రక్త, నీటి నమూనాలు సేకరణకు 50 వైద్యబృందాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు తురకపలెం రానున్నాయి. ఈ వైద్యబృందాలు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి రక్త నమూనాల సేకరణతోపాటు, మంచినీటి పథకాల నీటిని కూడా సేకరించే పనిలో నిమగ్నం కానున్నాయి. ఏది ఏమైనా పూర్తిస్థాయిలో ఈ మహమ్మారిని నిర్మూలించేవరకు అధికార యంత్రాంగం ముమ్మరంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నేతృత్వంలో అధికారులదరూ ఆ గ్రామంలో చర్యలు చేపట్టారు. ఈ గ్రామంలో ఒకరికి జ్వరం రావటం కాళ్లు, ఒళ్లునొప్పులు రావటం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురవుతూ అయిదు నెలల కాలంలో 45 మంది మృత్యువాత పడినట్టు సమాచారం. ఈ మహమ్మారి బారినపడి మరో 300 మంది కోలుకుంటున్నారు. ఈ యొక్క మహమ్మారి ఎక్కువ దళితకాలనీలోనే ఎక్కువ మందిని పొట్టనపెట్టుకుంది. నీరు కలుషితం అయ్యిందని, నీరు తాగటం వల్లే దద్దర్లు, అనారోగ్యం ఏర్పడుతుందని గత ఏడాది అక్టోబర్‌లోనే గ్రామ ప్రజలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకున్నా... ఫలితం శూన్యమైంది. కాలువ నుంచి వచ్చే మంచినీటిని సమీపంలోని క్వారీ గుంతల్లోకి తరలించి ఇక్కడ నుంచి ట్యాంకుల ఎక్కించి సరఫరా చేయటం జరిగింది. ఈ క్వారీ గుంత నాచుపట్టి పూర్తిగా కలుషితమై ఉన్నప్పటికీ అధికారులు ఆ నీటినే సరఫరా చేయటం వల్ల ఎక్కువ మందిని కోల్పోవాల్సి వచ్చిందంటూ గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం చుట్టూ వాటర్ ప్లాంట్‌లు ఉన్నా ధనికులకే ఆ నీరు సాధ్యమైందని, తాము డబ్బులు లేక కొనలేక ఈ నీటిపైనే ఆధారపడి తమ వారిని కోల్పోవాల్సి వచ్చిందంటూ బాధితులు 'ప్రభాతవార్త' ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఒకవైపు కలుషిత నీరు మరోవైపు పడకేసిన పారిశుద్ధ్యంతో ప్రబలిన మహమ్మారి తమకు తీరని అన్యాయం చేసిందని బాధిత కుటుంబాలు వాపోతున్నారు. ప్రభుత్వాధికారులు సకాలంలో స్పందించి ఉంటే తమకు ఈ దుస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తమవారిని కోల్పోయిన తర్వాత ప్రభుత్వం స్పందించి పెద్దఎత్తున 3 రోజులుగా ముమ్మర చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. తాము ఫిర్యాదు చేసిన నాడే అధికారులు స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగేది కాదని విలపించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా సత్వర చర్యటు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పర్యవేక్షణలో తురకపాలెంలో ముమ్మర చర్యలు కొనసాగుతున్నాయి.

# తురకపాలెం మరణాల సమాచారలోపంపై సమగ్ర విచారణ

## డిఎస్‌హెచ్ డాక్టర్ సిరి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

## బాధ్యులపై చర్యలు తప్పవు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 5:** శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమం , వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండ్యన్ , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులతో కలసి గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను , పరీక్షల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమం , వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మెడియాతో మాట్లాడుతూ తురకపాలెం మరణాల వివరాల సమాచార లోపం జరగడంపై సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. డియస్‌హెచ్ డాక్టర్ సిరి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో అధికంగా నమోదైన మరణాల గురించిన వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకురావడంలో జరిగిన వైఫల్యాలు గుర్తించేందుకు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదానిపై ప్రభుత్వానికి సిఫారసు చేసేందుకు ఐఎఎస్ అధికారి డాక్టర్ అట్టాడ సిరి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా విధుల నిర్వహణలో విఫలం చెందిన వైద్యారోగ్య సిబ్బందిపై శాఖాపరంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో అలక్ష్యాన్ని ప్రదర్శించిన అన్ని స్థాయిల్లో ఉన్నవారిపై తప్పకుండా చర్యలుంటాయన్నారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ గా ఉన్న(డియస్‌హెచ్) డాక్టర్ సిరి కమిటీ వారంలోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని మంత్రి చెప్పారు. సాధారణ స్థాయిలో కంటే మరణాలు అధికంగా ఉన్నప్పుడు అన్ని స్థాయిల్లోని అధికారులకు వెంటనే సమాచారం అందేలా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవడంపై కూడా ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలిస్తుందని చెప్పారు.

మరణాలకు దారితీసిన కారణాలపై లోతుగా విశ్లేషణ గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో శుక్రవారం నాడు మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. ఉచిత వైద్య శిబిరంలో స్థానికులకు అందుతున్న వైద్య సేవలను నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈఏడాది జులై నుంచి సెప్టెంబర్ తొలి వారం వరకు 23 మరణాలు జరిగాయి. అయినప్పటికీ క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ఉన్నతాధికారుల్ని అప్రమత్తం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. మరణించిన వారిలో ఏడుగురు 70 ఏళ్లు దాటినవారున్నారు. మిగతా వారి వయసు సగటున 55 ఏళ్లవరకు ఉంది. మరణాలకు గల కారణాలపై లోతుగా విశ్లేషిస్తున్నామని, 14 రకాల వైద్య బృందాలు ఏర్పాటు చేశారని, వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. అందరి రక్త నమూనాలతో పాటు నీరు, మట్టి నమూనాలు కూడా తీసుకున్నారని చెప్పారు. జ్వరంబారిని పడినవారందరికీ రక్త పరీక్షలు చేస్తున్నారన్నారు. మైలోడియోసిస్‌పై సమాచారం లేదు మైలోడియోసిస్ బ్యాక్టిరియా ఉన్నట్లు వార్తలొచ్చాయని, అయితే ఇప్పటివరకు అందిన రక్తనమూనాల పరీక్షల ఫలితాల్లో అటువంటిది కనిపించలేదన్నారు. ఎలాంటి బ్యాక్టీరియా అనేది ఇంతవరకు అంతుచిక్కలేదన్నారు. కెమికల్, బయోలాజికల్ పరీక్షలు కూడా చేయిస్తున్నామన్నారు. బాధితులకు గుంటూరు జీజీహెచ్‌లో పూర్తిస్థాయిలో చికిత్స అందిస్తున్నామన్నారు. మరణాలకు రకరకాల కారణాలు చెబుతున్నారని అపరిశుభ్రత, కలుషిత నీరు వంటి కారణాలు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు.

# ప్రధాని మోడీతో మంత్రి లోకేష్ భేటీ

>> విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ 2047లో భాగస్వాములం అవుతామని అన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీజీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రధానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మంత్రి లోకేష్ వివరించారు. ప్రధాని మోడీ స్పందిస్తూ రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ బహుకరించారు.

# ఉపాధ్యాయుల్ని సత్కరించిన 'కోలా'


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** :శ్రీకాళహస్తిలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల్ని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో జీవనం ప్రారంభించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత దేశ రాష్ట్రపతి అయ్యారని ఉపాధ్యాయ వృత్తి ప్రధాన్యతను దేశ నలుమూలల చాటారని వివరించారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులు ఎందరో మహోన్నత వ్యక్తులను తీర్చి దిద్దుతున్నారని వివరించారు. నేడు మనం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామంటే అది ఉపాధ్యాయులకు ఇచ్చే గౌరవం అన్నారు. మన భవిష్యత్తును తీర్చి దిద్దే మొదటి వారు గురువులే అన్నారు. తల్లి దండ్రులు కలలు కంటే ఆ కలలను సాకా రం దిశగా ప్రయత్నించే మహామహులు ఉపాధ్యాయులు అన్నారు. విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దే వారు ఉపాధ్యా యులన్నారు. ఒక నాడు విద్యకోసం మన పూర్వికులు ఆశ్రమాలకు వెళ్లే వారని నేడు ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలు కల్పిస్తుం దన్నారు. విదేశీ విద్యకు నేడు ఎన్నో సదుపాయాలు కల్పి స్తున్నట్లు తెలిపారు. కాబట్టి మన జీవితంలో మొదటి స్థానం గురువులకు ఇవ్వాలని తెలిపారు.గురువు కృషి వెలకట్టలేనిదన్నారు. మన సంప్రదాయాలు, సంస్కృతిని, సంప్రదాయాలను తీర్చిదిద్దే గురువును విస్మరించరాదన్నారు. ఉపాధ్యాయులు సుబ్రమణ్యంరెడ్డి, మునీంద్ర, జయచంద్రాంరెడ్డి, రమేష్, సుబ్బ,శర్మలను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు కొండేటి గోపాల్,గరికపాటి రమేష్‌బాబు, ఇమిడిశెట్టి మోహన్, కోనేటి అయ్యప్ప, నరేంద్ర, చందురాయల్, సిద్దు రాయల్, సజ్జా హరిష్, భరత్‌నాయుడు,చోటు తులసి,కుమార్, గిరిధర్‌సాయి. మారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం

### - మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాత వార్తప్రతినిధి:** దేశంలో పన్ను వ్యవస్థను సులభతరం చేయడం కోసం జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదనిమంత్రి కందుల దుర్గేష్ అన్నారు.జీఎస్టీ స్లాబుల సరళీకరణ - పర్యాటక, సినిమా రంగాలకు ఊతమన్నారు.జీఎస్టీ సంస్కరణలతో తక్కువ ధరల్లో వినోదం అన్నారు. పర్యాటక, సినిమా రంగాల బలోపేతానికి దోహదమవుతుందన్నారు.బడ్జెట్ ట్రావెలర్, డొమెస్టిక్ టూరిజంలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.18 శ్లాబ్ పరిధిలోకి సినిమా ప్రొడక్షన్ సేవలు..తద్వారా నిర్మాతలకు ఆర్థికంగా మేలు అన్నారు. ట్యాక్స్ లు తగ్గితే సినిమా, పర్యాటక రంగాల్లో ఉపాధి పెరుగుతుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడు తుందన్నారు. హోటల్ రూమ్ టారిఫ్‌లు రూ.7,500 లోపు ఉన్న వాటిపై పన్ను 12 నుండి 5 కు తగ్గింపు ఉంటుందన్నారు. ఒస్టారెంట్ బిల్లులపై పన్ను కూడా 12-18 నుండి 5 కి తగ్గించబడుతుందన్నారు..సినిమా టికెట్లు రూ.100 లోపు ఉంటే 12 జీఎస్టీ, రూ.100 పైగా ఉంటే 18 జీఎస్టీ కొనసాగుతుంది: మంత్రి దుర్గేష్.. జీఎస్టీ సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్.

## దొంగిలించిన హుండీ సొమ్ము తిరిగి అమ్మవారికి

### అనారోగ్యంపాలైన కుటుంబసభ్యులు


హుండీని లెక్కపెడుతున్న గ్రామస్తులు

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎంతో ప్రతిభగల అమ్మవారు శ్రీ ముసలమ్మతల్లి దేవాలయం గ్రామ సమీపంలో ఉన్నది. బుక్కరాయసముద్రంతోపాటు అనంతపురం ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటూఉంటారు. ముఖ్యంగ చెప్పాలంటేనే బుక్కరాయసముద్రం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే అది ఒక ముసలమ్మ తల్లి అనుగ్రహమే నని చెప్పవచ్చు,గ్రామ సమీపంలో ఉన్న చెరువు కట్ట అను నిత్యం తెగిపోతాఉంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామానికి చెందిన తిరుమలరెడ్డి కుటుంబీలైన శ్రీ ముసలమ్మ తల్లి చెరువుకట్టకు బలిహారం కావడంతో చెరువుకట్ట తెగిపోకుండ నిలబడినాదని చరిత్ర చెప్పుతుంది.భక్తుల కోరిన కోర్కెలు తీర్చు శ్రీ ముసలమ్మ తల్లి దేవాలయంలో 22.7.2025 న కొందరు గుర్తు తెలియని దుండగులు సీసీకెమరాలను ద్వంసంచేసి గుడిలోకి చొరబడి గుడిలో ఉన్న హుండీని గొంగలించారు.ఈ విషయం పై ఆలయ ధర్మకర్త సుశీలమ్మ పోలీస్టేషన్ ల్లో ఫిర్యాదుచేయగా పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేసున్నారు.శుక్రవారం హుడిని దొంగలించిన దుండగులు తిరిగి అమ్మవారి ఆలయ ప్రాంగనంలో పడేసి పోయారు.వాటిని గమనించిన ఆలయకమిటీ ధర్మకర్త సుశీలమ్మ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసుల సమక్షంలో హుండీని తెరవగా అందులో ఒక లేఖను రాసి పెట్టారు ఆ లేఖలో అమ్మవారి హుండీని నలుగురం చోరిచేశామని చోరిచేసినప్పటినుండి తమ ఇండ్లలో పిల్లల అనారోగ్యం తో బాదపడుతున్నారు.తెలియక అమ్మవారి సొమ్ము దొంగలించామని అందులో కొంతవాడుకున్నామని రాసి సంచిలో పెట్టి వెల్లిపోయారు.అనంతరం పోలీసుల సమక్షంలో హుండీని లెక్కించగా అందులో 1,86,486 రూపాయలు ఉన్నట్లు తెలిపారు.

# కాణిపాకంలో కన్నుల పండువగా త్రిశూలస్నానం


స్వామివారి ఆయుధం త్రిశూలానికి కలశాలలోని పవిత్రజలం, పాలతో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

**కాణిపాకం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలో భాగంగా నవరాత్రి ఉత్సవాల చివరిరోజు శుక్రవారం త్రిశూలస్నానం కన్నుల పండువగా జరిగింది. ఆలయంలో గత నెల 28 నుండి ప్రారంభమైన స్వామివారి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం జరిగిన ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంతసేవతో ముగిసింది. నవరా త్రి ఉత్సవాల అంకురార్పణ సందర్భంగా ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో నవదాన్యాలను మొలకపోసి, అష్టోత్తర కలశాలను ఏర్పాటు చేసి ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో యాగశాల పూజలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా స్వామివారి ఆయుధమైన త్రిశూలాన్ని స్వామివారు వాహనసేవల్లో ఊరేగే కాణిపాకం పురవీధుల్లో ప్రతిరోజూ ఉదయం ఊరేగిస్తుంటారు. స్వామివారి నవరాత్రి ఉత్సవాలు ముగిసినందున త్రిశూల స్నానం గావించారు. తిరుమల చక్రస్నానం తరహాలో కాణిపాకంలో త్రిశూల స్నానం ఘట్టం జరిగింది. ఈసందర్భంగా ముందుగా యాగశాలలో యాగమూరి ్తకి పూజలు నిర్వహించి పూర్ణాహుతి అనంతరం త్రిశూలాన్ని కాణిపాకం పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. అనంతరం ఆలయం పవిత్ర పుష్కరిణి వద్దకు తీసుకువచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం పుష్కరిణిలోని నీటిలో త్రిశూలస్నానం గావించారు. ఈసందర్భంగా యాగశాలలోని అష్టోత్తర కలశాలలోని పవిత్రజలంతో త్రిశూలానికి అభిషేకం గావించారు. అలాగే అంకురార్పణ రోజున మొలకపోసిన నవదాన్యాలను పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, ధనపాల్, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు,స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ లీలా సుధీర్‌లతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనంలో అపశ్రుతి

### మంటపం వద్ద పేలుడు ఇరువురికి గాయాలు

**కోవూరు,(నెల్లూరు) సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** శుక్రవారం తెల్లవారుజామున కోవూరులోని సత్రం వీధి ప్రాంతంలో గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో అపశృతి జరిగి తృటితో భారీ ప్రమాదం తప్పింది. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సమాచారం మేరకు కోవూరులోని సత్రంవీధి ప్రాంతంలో యథావిధిగా వినాయకచవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి అక్కడి నుంచి ఊరేగింపుగా విగ్రహం బయలుదేరింది. ఈ నేపథ్యంలో సత్రంవీధి ప్రాంతంకు వచ్చే సరికి సాయిబాబా మెడికల్స్ షాపు పక్కనే ఉన్న స్థలంలో ఈ గణేష్ ఉత్సవ నిర్వాహకులు మెట్ల ప్రాంతంలో పేలుడు సామగ్రిని నిల్వ ఉంచారు. ఈ నేపథ్యంలో రహదారిలో టపాసులు కాలుస్తుండగా అందులో ఉన్న నిప్పు రవ్వలు నిల్వ ఉన్న టపాసులపై పడి భారీ స్థాయిలో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఆ ప్రాంతంలో ఉన్న ఎలక్ట్రికల్ స్కూటీ కూడా పేలిపోయింది. ఈ సంఘటనలో సాయిబాబా మెడికల్ షాపు యజమాని బ్రహ్మయ్య సతీమణి లక్ష్మి(45) తీవ్రగాయాలయ్యాయి. అదే ప్రాంతంలో ఉన్న రామ్‌దేవ్‌బాబాకు గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సిబ్బందితో వెళ్లి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ పేలుడు సందర్భంగా షాప్ షట్టర్ దెబ్బతినడ, షాపులో ఉన్న మెడికల్ వస్తువులు కూడా కింద పడిపోవడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్తలా నిరాడంబర జీవితాన్ని అలవాటు చేసుకోవాలి

### ఆదర్శాలకు స్వస్తి: దారితప్పుతున్న జీవన గమనం:హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** మహమ్మద్ ప్రవక్త ఆచరించిన నిరాడంబర జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు.శుక్రవారం జామియా మస్‌జిద్‌లో రేహాన్, నూర్‌ఏమస్‌జిద్‌లో ˇ మౌలానా మహమ్మద్‌ఆలీ సాహెబ్‌లు దివ్యఖుర్ ఆన్ పఠనానికి సంబందించి చైతన్య పరచారు.జామియా మస్‌జిద్‌లో రేహాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా సంబరాలు జరిపించుకోవటం కాదు. అది మన సంప్రదాయం, సంస్కృతి కాదన్నారు.ఆయన తను జన్మించిన సోమవారం, గురువారం ఉపవాస దీక్షలు పాటించేవారు అన్నారు. ఆయన నిరాడంబర జీవితాన్ని అనుభవిస్తూ భావి తరాలకు మార్గదర్శకులయ్యారన్నారు.నేడు మనం జన్మదినం అంటే సంబరాలుమిన్నుముట్టుతున్నాయన్నారు. మనం నిత్యం అల్లాహ్ మార్గాలను విడనాడి మనం స్వర్గం ప్రాప్తించాలని కోరుకోవటం కరెక్టు కాదన్నారు. మనం దివ్యఖుర్‌ఆన్‌తో సంబంధం లేకుండా జీవనం గడుపుతున్నామని దాని వల్ల నిత్యం దుఃఖంలో మునిగి తెలుతున్నామన్నారు. మనం ఎంత సంపాదించిన ఒదుగు కనబడటం లేదన్నారు. ఆయన శుక్రవారం నూర్‌ఏ మస్‌జిద్‌లో దివ్యఖుర్ ఆన్ పఠనానికి సంబందించి దిశ దేశ నిర్దేశం చేసారు. మనం ఇస్లాం మతంలో పుట్టి ముస్లింలుగా నటిస్తున్నాము తప్ప నాడు మన ప్రవక్త ఆచరించిన విధానాలు,ఆచారాలు, సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ స్వర్గస్తులు కావాలని కోరుకోవటం సరికాదన్నారు. ప్రవక్త జీవితం మనకు మార్గదర్శకం కావాల్సి ఉండగా ఆచారాలకుతుంగలో తొక్కి కట్టుబొట్టు అన్ని మార్చుకున్నామన్నారు.మనం కలియుగం అంతంతో ఉన్నామన్నారు. అల్లాహ్ ఆదేశాలను మన ప్రవక్త ద్వారా అందించారని అయితే మనం కనీసం ఐదుపూటల్లా నమాజును కూడా ఆచరించలేని దీన స్థితిలో ఉన్నామన్నారు.ఈ నిర్లక్ష్యం నుంచి బయట పడాలన్నారు.ప్రవక్త ఆచరించిన మార్గాన్ని ఆచరిస్తూ యుగాంతంలో స్వర్గస్తులు కావాలని సూచించారు. జన్మదినాలంటే సంబరాలు జరుపుకోటం కాదు.ఆయన ఆచరించిన విధానాలను,జీవిత మార్గాలను ఆచరిస్తూ సన్మార్గంలో పయనించాలన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ రమణరావు సస్పెన్షన్

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న జాయింట్ వన్ సబ్ రిజిస్టర్ రమణరావు ను సస్పెన్షన్ చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి విజయలక్ష్మి బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. సబ్ రిజిస్టర్ రమణరావు ఇటీవల డబల్ రిజిస్టర్లు చేయడంతో ఫిర్యాదులు వచ్చాయి.

దీనిపైన విచారణ చేసి సస్పెన్షన్ చేయడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు



**విజయ వాడ, సెప్టెం బరు5, పభా తవా ర్తప్రతి నిధి:** ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు చేశారు. ˆశిష్యుల ఉన్నతిలోనే తమ విజయాన్ని చూసుకొని ఉపాధ్యాయులు సంతోషిస్తారు. తల్లితండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పే గురువును దైవంతో సమానంగా పూజించే సంస్కృతి మనది. నేడు గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయి అధ్యాపకులు, ఆచార్యులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు అకడమిక్ సంబంధిత అంశాలతోపాటు నైతిక విలువలు కూడా నేర్పించాలని ఉపాధ్యాయులను కోరుతున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకం చేపట్టింది. డీఎస్సీ నియామకంతో విధుల్లోకి రాబోతున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేస్తున్నాన్న అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ మండలంలో గల మదగడ గిరిజన గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయింది. ప్రభుత్వం పరంగా కార్యక్రమాలు, సమావేశాలతో బిజీగా ఉండటంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. మదగడ గిరిజన గ్రామాన్ని శుక్రవారం సందర్శిస్తానని ఇటీవల పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఉపాధ్యాయులకు వైఎస్సార్సీ అధినేత జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయులందరికీ వైసిపి అధినేత జగన్ శుభాంకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ శుక్రవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో..ˇ మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ మనస్ఫూర్తిగా నివాళులు. నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలుˇ అని పేర్కొన్నారు.

## అంధ విద్యార్థులకూ సైన్స్ కోర్సులు : ప్రభుత్వం ఉత్తర్వుజారీ

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** అంధ విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో సైన్స్ కోర్సులు చదివేందుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇందుకు సంబంధించిన జిఒ 278ను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గురువారం విడుదల చేశారు. ఈ విద్యాసంవత్సరం నుంచి అంధ విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మేథమేటిక్స్ వంటి కోర్సుల్లో చదువుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రాక్టికల్స్ స్థానంలో విద్యార్థులకు బహుళ ఎంపిక ప్రశ్నాపత్రం అందిస్తామని పేర్కొన్నారు. దృష్టిలోపం విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డు కాకూడదని, మిగిలిన విద్యార్థులతో వీరికి సమానంగా అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపారని మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించాలని విద్యార్థులు కోరడంతో మంత్రి ఈమేరకు చొరవ తీసుకున్నారని పేర్కొంది.

## వైభవంగా గణనాధుని ధ్వజారోహణం

**కాణిపాకం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శుక్రవారం ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంతసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.గత నెల 27 నుండి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా 28న ధ ్వజారోహణంతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం జరిగిన ధ్వజావరోహణంతో ముగిసింది. ముందుగా ఉదయం ఆలయంలో త్రిశూల స్నానం, వసంతోత్సవం కార్యక్రమంను కన్నుల పండువగా నిర్వహించారు. అలాగే రాత్రి ధ్వజావరోహణం కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ గత నెల 28న ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించగా, తొమ్మిది రోజులు అనంతరం శుక్రవారం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదారులచే స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభంపై ఎగుర వేసిన మూషికపటాన్ని శాస్త్రోక్తంగా పూజల అనంతరం అవతనం గావించారు. ఈసందర్భంగా మూషిక పటానికి పూజలు నిర్వహించారు. అనంతర ం స్వామివారికి వడాయత్తు ఉత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి వడలతో మాలవేసి, పెసరు పప్పు పాయసాన్ని నైవేధ్యంగా సమర్పించారు.

# తిరుమల సమాచారం

## 24నుండి శ్రీవారి సేవకు ట్రైనర్ల శిక్షణ

### - 8 అంశాలలో నైపుణ్యం



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న అశేషసంఖ్య భక్తులకు అన్ని విభాగాల్లో ఇతోధిక సేవలందిస్తున్న శ్రీవారిసేవకులకు మరింత నైపుణ్యం కలిగించేందుకు ట్రైనర్లకు శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నారు. మొదటివిడత శిక్షణను ఈనెల 24వతేదీ నుండి అమలుచేసే దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. గ్రూప్‌పర్యవేక్షకులు, సేవకుల ట్రైనర్ల శిక్షణ మాడ్యూల్‌పై ప్లానింగ్ విభాగానికి చెందిన నలుగురు నిపుణులుపవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. శ్రీవారిసేవకులకు సంబంధించి గ్రూప్ పర్యవేక్షకులు, ట్రైనర్ల శిక్షణ మాడ్యూల్‌పై శుక్రవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, రాష్ట్ర ప్లానింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావుతో కలిసి వర్చువల్‌గా ఐఐఎం అహమ్మదాబాద్ నుండి ఆచార్యులు విశ్వనాథ్, రామమోహన్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిలతో ఇఒ శ్యామలరావు సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు సూచనలతో శ్రీవారిసేవకుల ప్రమాణాలను పెంపొందించాలనే ఉన్నతమైన సంకల్పంతో తగ కొద్దికాలంగా పలు సంస్కరణలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా గ్రూప్ సూపర్‌వైజర్లు, సేవకుల ట్రైనర్‌ల రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక యాప్‌ను ప్రారంభించామన్నారు. శ్రీవారిసేవకుల ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణనిచ్చేందుకు మరింత పటిష్ట ప్రణాళికలు,బోధన పాఠ్యాంశాలను రూపొందించాలని సూచించారు. శిక్షణ పొందిన ట్రైనర్లు, సూపర్‌వైజర్లు సేవకులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. మొదటివిడతగా ఈనెల 24వతేదీ శిక్షణ ప్రారంభించి మూడురోజులు కొనసాగుతుందన్నారు. ఉదయంవిధానపరమైన అంశాలపై, మధ్యాహ్నం వివిధ సేవా కేంద్రాల్లో క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్ళి పరిశీలించేలా రూపొందించాలన్నారు. పటిష్టసేవ అందించేందుకు నైపుణ్యాలు, స్ఫూర్తిదాయకమైన నాయకత్వం, సులభపద్ధతిలో అందరికీ అర్థమయ్యేలా ఆదర్శసేవకుడి లక్షణాలు ,పలుభాషలలో ప్రాథమిక నైపుణ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇఒ సూచించారు. ఈ సమావేశంలో టిటిడి సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, డిఎఫ్‌ఒ,ఐటి ఇన్‌ఛార్జి జిఎం ఫణికుమార్‌నాయుడు, శ్వేతడైరెక్టర్ రాజగోపాల్, పిఆర్‌ఒ నీలిమ పాల్గొన్నారు.

## శ్రీవారిసేవలో పాట్నా హైకోర్ట్ జడ్జి అనుపమ చక్రవర్తి



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటంబంతో కలసి పాట్నా హైకోర్ట్ జడ్జి జస్టీస్ అనుపమ చక్రవర్తి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదేవుని దర్శనం బాగా జరిగిందని తెలిపారు.

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి అజ్ఞాతభక్తుడు రూ.కోటిన్నర విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్‌కు ఓ అజ్ఞాతభక్తుడు భారీ విరాళం అందించాడు. బెంగుళూరుకు చెందిన ఓ అజ్ఞాతదాత 1.50కోట్ల రూపాయలు విరాళాలను శుక్రవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి ఆందజేశారు. శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో ఈ విరాళమిచ్చినట్లు ఆ భక్తుడు తెలిపాడు.

## భగవంతుని ఆశీర్వాదం అందరిపై ఉండాలి

### - ఎన్‌హెచ్‌ఆర్సీ ఛైర్మన్ జస్టిస్ రామసుబ్రమణ్యం



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని ఆశీర్వాదంతోనే ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని, భగవన్నామస్మరణతోనే మంచి జరుగుతుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్ జస్టీస్ రామసుబ్రమణ్యం తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి దర్శనానంతరం ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. టిటిడి రిసెప్షన్ ఓఎస్‌డి సత్రానాయక్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలి

### - నూతన సిఎస్ రామకృష్ణారావు



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణ సస్యశ్యామలంగా అభివృద్ధిచెందాలని ఆరాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆకాంక్షించారు. స్వామివారి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. శుక్రవారం ఉదయం నైవేద్యవిరామసమయంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇప్పటినుండే అప్రమత్తంగా ఉండాలి

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుని సాలకట్ల బ్రహ్మోత్సవాలు రెండువారాల్లో జరగనున్నా ఇప్పటినుండే అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు ప్రముఖులు, వివిఐపిలతోబాటు సామాన్యభక్తులు విచ్చేస్తారని, వారందరికీ గ్యాలరీల్లోకి ప్రవేశనిష్క్రమణ మార్గాలు సాఫీగా ఉండేలా చూసుకోవాలన్నారు. గ్యాలరీల వద్ద నిరంతరం భద్రత ఉండాలని, తరచూ తిరుమల, ఆలయ మాఢవీధులు తనిఖీలు చేసుకోవాలన్నారు. శుక్రవారంసాయంత్రం తిరుమలకు వచ్చిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడుతో కలసి ఆలయ మాఢవీధులను పరిశీలించారు. ఆలయం ముందు బేడి ఆంజనేయస్వామి ఆలయం, ఆస్థానమండపం, అఖిలాండం వద్ద భక్తులు వేచిఉండటం, సిఎం పట్టువస్త్రాలు సమర్పణకుపర్యటించే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన భద్రతపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికలుసిద్దంచేయాలని అధికారులకుసూచించారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VISAKHAPATNAM
E-TENDER NOTICE
T.No. 51 to 63/25-26/SE/O/VSP
Tenders are invited from the Registered Contractors for "Carrying out of monthly spot billing work on work contract basis in 13 No's Operation Sub-Divisions of Zone-1, Zone-2 and Zone-3 Operation Divisions in Visakhapatnam circle for a period of 24 months from 01.10.2025 to 30.09.2027". For detailed tender notice explore website www.apeasternpower.com or www.tenders.apeprocurement.gov.in. Last date for receipt of tenders on line is Dt: 22.09.2025 at 15:00 Hrs.
Ph: 0891 - 2718091 Advt-76 Sd/- Superintending Engineer

వార్త

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని, మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.

-రాజాజి

# ఆశావహ సంస్కరణలు!

నిత్యావసర వస్తువుల కొనుగోలుదారుల్లో, వాణిజ్య వ్యాపార రంగాల వారికి తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టీ2.0 సంస్కరణలు కొత్త ఆశలు మొలకెత్తింప చేశాయి.ఆశయాల మాటెలా ఉన్నా ప్రతిపాదనలు బేషుగ్గా ఉన్నాయి. నాలుగు శ్లాబుల పన్ను రేటు నుంచి కేవలం రెండే శ్లాబులను, అదీ మునుపటి కన్నా తక్కువగా నిర్ణయించడమంటే ఇది భారతీయుల విజయం కిందనే లెక్క. అదీగాక దీపావళి నుంచి అమల్లోకి వస్తాయనుకున్న పన్ను రేట్లు ఈ నెల 22 నుంచే తగ్గుతాయంటే జనంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఈ తగ్గింపుల కారణంగా సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రయోజనాలను అందించేవే. ఇప్పటివరకు వేధించిన 12 శాతం, 28శాతం పన్నులు ఇక ఉండబోవని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంతో సామాన్యులకు ఎన్నో సడలింపులు కలుగుతాయి. తద్వారా వారు కొనుగోలు చేసే ప్రతి వస్తువుపైనా ధరల సర్దుబాట్లు జరిగి వినిమయ వస్తువులధరల్లో తగ్గింపు కనపడుతుంది. 56వ జిఎస్‌టి మండలి నిర్ణయాలకు అశేష భారతీయ జనావళి స్వాగతిస్తూ జేజేలు పలికారు. కాని వస్తుసేవల పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం సంస్కరణల కోసం ఎనిమిదేళ్లు అవసరమా అంటూ విపక్షాలు దుయ్యబట్టడమొక్కటే మిగిలింది. 2017 తర్వాత ఇన్నాళ్లకు జిఎస్టీ వలన సాధారణ వర్తకులు కార్పొరేట్ వాణిజ్యవేత్తలు ముక్తకంఠంతో సంతోషం వ్యక్తంచేశారు. కారణమేదైనా జిఎస్టీ శ్లాబుల సవరింపు బేషుగ్గా ఉంది. మందగమనంలో ఆర్థిక వృద్ధి, పొదుపు సంస్కరణలు, కుటుంబ రుణాల విస్తృతి,సామాన్యుడి నెత్తిన పడుతున్న ఆర్థిక భారాలు, జిఎస్టీ పన్ను, సంస్కరణలకు దారితీసి ఉంటాయని అంచనా. విపక్షాలు తమ వంతు విమర్శగా బీహారు ఎన్నికలు, అమెరికా టారిఫ్‌ల ఒత్తిడి కారణంగానే జిఎస్టీ పన్నుల విషయంలో ముందస్తు ప్రకటన చేసి ఉంటారంటున్నారు. తమ పార్టీ ఎన్నో ఏళ్లుగా జిఎస్టీ సంస్కరణ కోసం పట్టుబడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇంతవరకు జిఎస్టీలో 64శాతం పేద, మధ్యతరతగతి నుంచే వస్తుండగా కుబేరుల వంతు మూడు శాతమేనని, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. సంక్లిష్టంగా ఉన్న జిఎస్టీ నిబంధనలను సరళతరం చేయడంతోపాటు ఎంఎస్‌ఎంఇ రంగానికి ప్రయోజనం కలిగించే నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోగ్య బీమాకు పన్నులు ఉపసంహరించడాన్ని విశ్లేషకులు ఎంతో ఉత్తమమైన సంస్కరణగా భావిస్తున్నారు. నిన్నమొన్నటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని నరేంద్రమోడీ ఎర్రకోట నుంచి తన ప్రసంగంలో ప్రస్తావించిన జిఎస్టీ 2.0 సంస్కరణల కోసం ఎదురు చూసిన సామాన్యునికి ఈ రోజున మనసు కాస్తంత తేలికపడింది. వాటి ఫలాలు అంది ధరల భారం నుంచి గట్టెక్కిన నాడు నిజంగా స్వాతంత్ర్య దినోత్సవ ఫలితాలను అందుకున్నట్లే సంబరపడతాడు. జేబులు కత్తిరించే జిఎస్టీ విధానమని హుంకరించిన ప్రతిపక్షాలు సైతం జేబులు నింపే సంస్కరణలు చూడగలుతున్న ఏకైక సంస్కరణ విధానం భారతదేశంలో తొలిసారిగా ఆవిష్కరింపబడిందంటే నమ్మాలి మరి! వస్తుసేవల పన్ను అనగానే ఎంతోఆందోళన చెందిన ప్రజలకు, దేశాభివృద్ధికి 'డబుల్ దోస్' మద్దతుగా ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారంటేనే ఈ సంస్కరణల ప్రయోజనాలు అర్థమౌతాయి. పన్నుల వ్యవస్థను సంస్కరించటానికి చాన్నాళ్లు పట్టిందన్న విమర్శ తప్పితే అన్నివర్గాలు తృప్తి చెందాయి. సాధారణ ప్రజలకు డబ్బు ఆదా కావడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవడం జిఎస్టీ సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ప్రధానంగా మానవ జీవితానికి అవసరమైన ఆరోగ్యబీమా 18 శాతం జిఎస్టీ రేటు నుంచి మినహాయింపునివ్వటమే నేటి జిఎస్టీలో చారిత్రక నిర్ణయమని బీమాదారులు నమ్ముతున్నారు. వైద్యసంబంధిత ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో సామాన్య కుటుంబాలకు కూడా వైద్యబీమా కల్పించగల శక్తి ఏర్పడ్తుంది. అందుకే ఈనాటి పన్ను సంస్కరణలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన అందరికీ నచ్చే సంస్కరణలుగా పారిశ్రామిక వర్గాలు సైతం భావిస్తున్నాయి. రైతులనుంచి ఎంఎస్‌ఎంఈల వరకు ఫార్మా రంగమే కాకుండా దాని అనుబంధ రంగాలకు, తద్వారా వినియోగదారులకు గణనీయ లబ్ది చేకూరగలదు. వ్యవసాయ సంబంధిత సాగు పరికరాలు,వస్తువులపై 12 శాతం నుంచి జిఎస్టీ 5 శాతానికి తగ్గింది. సిమెంటుపై 28 శాతం నుంచి 18 శాతానికి మార్చడం గృహ నిర్మాణానికి సాను కూల సంకేతం, టీవీలు, ఎసిలు, ఎలక్ట్రానిక్ వస్తువులు 28 శాతం నుంచి 18 శాతానికి మారనుండగా, హానికర వస్తువులపై పన్ను స్థాయి 40 శాతానికి పెరుగుతుంది. అంటే వ్యవసాయానికి నిర్మాణరంగానికి పన్ను సడలింపులు వస్తుండగా, పొగాకు ఉత్పత్తులపై భారం ఎక్కువ పడుతోంది. వీటిపై పన్నులు పెంచడం ద్వారా వినియోగ దారులను నిరుత్సాహపరచడం మంచి ఆలోచన. అయితే ధరాభారంతో దుర్వ్యసనాలను దూరం చేయాలనుకోవడం ఆహ్వానించదగిన పరిణామం. జిఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాలతో ఆయా రాష్ట్రాల వస్తుసేవల పన్ను వసూళ్లలో వచ్చే నష్టాన్ని భర్తీ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. అయితే ఐదేళ్లపాటు రాష్ట్రాలను ఆదుకుంటే తప్ప అవి నిలదొక్కుకోలేవు.ఈ విధంగా వెసులుబాటు కల్పించగలిగితే జిఎస్టీ సంస్కరణలు అఖిల పక్షాలకు ఆశాభావమే!

పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.



తిరువళ్లువర్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# ప్రజావాక్కు



## క్యాష్‌లెస్ స్కీమ్

మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, కాలిన గాయాలు, విష ప్రయోగాలు,నేరదాడులురోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇలాంటి అత్యవసర సందర్భాల్లో బాధితుడికి వెంటనే వైద్యసహాయం అందకపోతే ప్రాణాలుకోల్పోవాల్సి వస్తుంది.అయితే ప్రైవేట్ ఆసుపత్రులలో చాలా చోట్ల ముందస్తు డబ్బుఅడగడం, లేకపోతే బెడ్‌లేదు అంటూ తిరస్కరించడం సాధారణమైపోయింది. బాధితులు అంబులెన్స్‌లలోనే ప్రాణాలు వదిలే ఘటనలు మన కళ్లముందే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఆదేశం ప్రశంసనీయం.2007 ప్రైవేట్ మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్, 2016 గుడ్ సమారిటన్ యాక్ట్ మోటార్ వెహికల్స్‌యాక్ట్‌ప్రకారం, ప్రతి ఆసుపత్రి ముందస్తు చెల్లింపు లేకుండా దుర్ఘటన బాధితులను వెంటనే చికిత్స చేయాల్సిఉందేనని మళ్లీ గుర్తు చేసింది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## భక్తిశ్రద్ధలతో పూజిద్దాం..

ఐకమత్యానొదిలి పోటీతత్వం షురూ జేస్తున్నారు. ప్రకృతిని పరిరక్షి ంచే మట్టి ప్రతిమలనొదిలి రంగు రంగుల ప్రతిమలను కొనేందుకు ఎగబడుతున్నారు. వికృత చేష్టలతో చిందులేస్తూ వినాయకుడినే అపవిత్రం చేస్తున్నారు. భక్తిశ్రద్ధలతో పాడే కీర్తనలు మరిసి సౌండ్‌బాక్సులల్లా పెట్టుకొని పూజిస్తున్నారు.భజన నృత్యాలతో సాగేఊరేగింపు భక్తికి విరుద్ధమైన పాటలు పెట్టీ ఎగురుతున్నారు. భగవంతుని భక్తిశ్రద్ధలతో కొలవాలే గాని భారీ విగ్రహం పెట్టామనే పొగడ్తల కోసం కాదు. భారీ ప్రతిమలతో కాదు భక్తి శ్రద్ధలతో పూజిద్దాం.

- కాల్వ నిఖిత, సిద్దిపేట

## పరిశోధకుల టీంలను ఏర్పాటు చేయాలి

తెలంగాణరాష్ట్రంలోని పాఠశాలస్థాయిలో,జూనియర్ కళాశాలస్థాయిలో,డిగ్రీకళాశాలస్థాయిలో, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ స్థాయిలో,గురుకులాలతో పాటుగావిద్యాసంస్థలలో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టాలి. వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందిన లెక్చరర్స్‌ను ఎంపిక చేసి ఇతర రాష్ట్రాలు,ఇతరదేశాలలో విద్యావ్యవస్థలో ఉన్న సంస్కరణ మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి గాను టీచింగ్ పరిశోధకుల టీంలను ఏర్పాటు చేయాలి. వీరి సలహాలు, సూచనలను ప్రభుత్వం విద్యాశాఖ అనుసరించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## బ్యాంకుల్లో సొమ్ము జాగ్రత్త

ఈ మధ్య క్రిమినల్స్ ఇతరుల బ్యాంక్ ఖాతాల్లోకి జొరబడి కొంత సొమ్మును జమ చేయడం ఇది సైబర్ క్రైమ్‌కు సంబంధించినదని బ్యాంకు వారికి సమాచారం ఇవ్వడంతో బ్యాంకు వారు వెంటనే స్పందించి ఖాతాలను స్తంభింపచేయటం జరుగుతున్నది.ఎ.టి.ఎమ్.లో డబ్బుతీసుకుందామని వెడితే మీ ఖాతా తిరస్కరించబడినది. అనే మెసేజ్ రాగా, సైబర్ క్రైమ్ నంబరు 1930 ను సంప్రదిస్తే సమస్యను పరిష్కరించడానికి బదులు వారు దగ్గరనున్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని సలహాయిచ్చారు. ఈడబ్బును ఎవరు జమచేసారో వాళ్లను స్వయంగా సంప్రదించమన్నారు.ఆ డబ్బు ఇతరరాష్ట్రాల నుండి వచ్చిందని తెలిపారు.బ్యాంకుకు వెళ్ళిఅడుగగా వారు పరిష్కారం చేయడం జరిగింది. ఇది జరిగిన వారం తరువాత మరల ఎవరో కొంత సొమ్మును పంపి ఇది సైబర్‌క్రైమ్‌కు సంబంధించినదనిమెసేజ్. ఇలా ఎందుకు జరుగుతోంది?ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా?ఇలాంటి ఉదంతం సికింద్రాబాద్‌లో నున్న యూనియన్ బ్యాంక్, అల్వాల్ బ్రాంచిలో ఓఖాతాదారునికి ఇలాగే జరిగింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మహిళా న్యాయమూర్తులను నియమించాలి

కోర్టులలో మహిళ న్యాయమూర్తులను నియమించడం తగ్గిపోయింది.ముఖ్యంగా మైనారిటీల నియామకం ఏ మాత్రం లేదు. దేశం లోమహిళ సమానత్వం గురించి చర్చ జరుగుతున్నప్పుడు ఉన్నత స్థానాలలోవాటా దక్కాలికదా మరిఎందుకు అలా జరగడం లేదు అనేది పెద్ద ప్రశ్న. ఒక్క నాగరత్న తప్ప ఇప్పుడు సుప్రీం కోర్ట్‌లో ఒక్క మహిళ న్యాయమూర్తి లేరు అంటే అతిశయోక్తి లేదు.ఒక్క ఎన్‌వీ రమణ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ఎక్కువమహిళ న్యాయమూర్తులనీ నియమించగా అది మొత్తం న్యాయమూర్తులలో 10 శాతం దాటలేదు అనే నిష్ఠుర సత్యం జీర్ణం చేసుకోవాల్సి రావడమే విడ్డూరం.

-భారత అవినాష్, జనగామ

## ఉపాధి హామీ కల్పించాలి

తెలంగాణలో పెరిగిన నీటి వసతులు భూమి అభివృద్ధి కార్యక్రమాలను ఉపాధి హామీ కింద చేసేందుకు హామీ ఇస్తున్నాయి. ఒకప్పుడు మురికి తుమ్మలు మొలిచిన నెలలు నేడు సాగు యోగ్యంగా మారడానికి ఉపాధి హామీ హామీ పడుతుంది. చిన్నచిన్న గూడెంలలో కూడా ఎక్కువలో ఎక్కువగా 10 నుండి 15ఎకరాలలో మాత్రమే పాడుబడ్డ భూములున్నాయి.

-కె.రామారావు, నల్గొండ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రజాస్వామ్య లీల.. ప్రహసన హేల!

**చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషనర్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు ప్రాముఖ్యత వచ్చాయి. ఒక్కమాటల్లో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ అంటూ ఒకటి ఉందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది.రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నితీ,నిజాయితీతో వ్యవహరిస్తే ఉన్నచట్టాలతో ఎంత వరకు చేయవచ్చునో ఆయన చేతల్లోచేసి చూపించారు.కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలుపట్టించారు. కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితులు కల్పించారు. ఏ తప్పు చేస్తే ఏ మూల నుంచి కనిపెట్టి చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరుల్లోకూడా తెప్పించారు. కానీ ఆయన తర్వాత ఎన్నికల కమిషన్ అంతటి సమర్థత చూపలేకపోతున్నది.**

దామెర్ల సాయిబాబ

ఎలాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో నీతి,నిజాయితిలతో ఆదర్శనీయంగా, అనుకరణీయంగా జీవనం సాగించి మంచివారుగా బతకాలని కొందరు త్రికరణశుద్ధిగా భావిస్తున్నా, పరిస్థితుల, వూహించని సంఘటనలు పరిస్థితిలు ప్రభావంతో మారి చెడ్డవారిగా ముద్ర వేయించుకొంటుంటారు. మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను మోసం చేద్దామా? అమాయకులను దగా చేసి, రాత్రికి రాత్రే లక్ష్మీపుత్రులు కావాలనే ఆరాటంలో చేయరాని, చేయకూడని పనులు చేయాలనీ తహతహలాడుతున్నా అవకాశాలు రాక మంచివారుగా మిగిలిపోతున్నారు.. గతంలో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైనపుడు మాత్రమే గెలుపే ధ్యేయంగా అక్రమాలకు పాల్పడేందుకు సిద్ధపడేవారు. తాము చేసే అక్రమాలు వెలుగుచూస్తే సమాజం ముందు తలవంచుకోనే పరిస్థితులు దాపురిస్తాయనే భయభక్తులుండేవి. ఇప్పుడా పరిస్థితులులేవు. ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు నుండే పత్యర్థులను రాజకీయంగా సమాధి చేయాలనే వ్యూహాలు పన్నుతున్నారు. ప్రత్యర్థుల,వారి సానుభూతిపరులు ఓట్లు తొలగించడం, తమకు అనుకూలమైన వారి ఓట్లతో జాబితా నింపడం పరిపాటిగా మారిపోతున్నది. బీహార్ ఎన్నికలు మరో రెండు నెలల్లో జరగనున్నాయి. ఇప్పటి నుంచే హోరాహోరీగా పోరాటం మొదలైంది. లక్షల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారంలో ఏ పార్టీ ఉన్నా అవకతవకలకు ఒక్క అడుగు ముందే ఉంటున్నట్లు గతంలో జరిగిన ఎన్నికలు చెప్పకనే చెబుతున్నాయి.అధికారంలో ఉన్న పెద్దల సేవలో తరించి పోవాలనే తపన ఉన్న అధికారులు పెరిగిపోతుండంతో ఈ ఎన్నికల నిర్వహణలో ఈ దురదృష్ట పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇక వరాల వర్షం గూర్చి చెప్పాల్సిన పనిలేదు. ప్రజలు అడిగిన పనులే కాదు అడగని వరాలు కూడా గుప్పిస్తుంటారు. ఎన్నికల సమయంలో తప్ప తాము అడిగినపనులు నేతలు చేయరనే భావన గట్టిగా పట్టుబట్టి తమ కోరికలను తీర్చిన వారికే తమ ఓట్లని చెబుతున్నారు. గతంలో కూడా ఇదే ధోరణి ఉన్నా, గుడిగోపురాలు, కమ్యూనిటీ హాలు గురించి అడిగేవారు. ఇప్పుడీ పరిస్థితులు కూడా మారిపోయాయి. ఓటు వేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచనవైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా ఎన్నికల వ్యయం పెరిగిపోతున్నది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సినదాని కన్నా ఇరవై,ముప్ఫైరెట్లు అధికంగాఖర్చు పెట్టాల్సి వస్తున్నది.అంతటి ఆర్థిక, అంగబలం ఉన్నవారే ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. పార్టీలు కూడా టిక్కెట్ కేటాయించే ముందు ఈ అర్హతలనే పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఫలితంగా ప్రజా సేవచేయాలనే తపన ఉన్నవారు అంతో ఇంతో నిజాయితీగా వ్యవహరించేవారు ఈ వ్యయాన్ని భరించలేక ఎన్నికలకు దూరమవుతున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్న వారికి తమపెట్టుబడిని తిరిగి రాబట్టుకోవాలని ఉండటం సహజం. అందుకే రాజకీయాల్లో అవినీతి ఒక భాగమైపోయింది. అవినీతి పెరగడానికి పరోక్షంగా నేర చరితులు, అవినీతిపరులు అందలం ఎక్కడంతో ప్రజల పాత్ర కీలకమని వాదించేవారు ఉన్నారు. ఇకపోతే గతంలో నాయకులు ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన వ్యవహారశైలి, నడక, నడవడిక, క్రమశిక్షణే కాదు వేష భాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ప్రతినిత్యం వెయ్యికళ్ల గమనిస్తుంటాయనే జంకు, భయం వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు అంతో

ఒక్క మాట

ఇంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటినిమించిన ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామసర్పం చులుగా రాజకీయ ప్రవేశం చేసిన వారు అంచెలంచెలుగా ఆనాటి సమితి అధ్యక్షులుగా,శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా,రాష్ట్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా పెరిగిన వారెందరో ఉన్నారు. నేరచరితులు పెరిగిపోతున్నారు. దీన్ని అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. గత ఇరవైయేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించిన వారిలో లెక్కలు పరిశీలిస్తే ఎన్నికల ఎన్నికలకు నేరచరితుల సంఖ్య పెరిగి పోతున్న విషయంస్పష్టమవుతున్నది.రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుందనడానికి ఆ అంకెలే అద్దం పడుతున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏదోకొద్ది మంది కొన్ని పార్టీలు తప్ప అన్నిపార్టీలు అదేబాటలో పయనిస్తున్నాయి. ఏమిచేసి అయినా అధికారాన్ని కైవసం చేసు కోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు లోదకాలిస్తున్నాయి.ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులు కూడా చేస్తున్నారు. ఎన్ని చట్టాలు చేసినా,మరెంత పకడ్బం దీగా ఏర్పాటు చేసినా పోలింగ్‌లో కొన్నిప్రాంతాల్లో రిగ్గింగ్‌ను, దౌర్జన్యాన్ని నిరోధించలేకపోతున్నారు. రాజకీయ పార్టీలు విరాళాల పేరుతో నల్లధనస్వాముల నుంచి నిధులు పోగేసు కుంటున్నాయి. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బును వెదజల్లు తున్నారు. చట్టంలో లొసుగులను అడ్డం పెట్టుకొని కొన్ని పార్టీలు ధనసేకరణకు పెద్దఎత్తున పాల్పడుతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టింది కాకపోయినా రాను రాను పెరిగిపోతున్నది.కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపేణ నల్లధనాన్ని మార్చుకు నేందుకు ఉద్భవించాయనే ఆరోపణల ను తోసిపుచ్చలేం. గ్రామస్థాయి నుండి సాధారణ శాసనసభ, లోక్‌సభ, ఒక్కటే మిటి ఏ ఎన్నికలు జరిగినా కోట్లాదిధనం నీరులా ప్రవహిం పచేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే వీటిని నియంత్రించేందుకు ఏనాటి నుంచో చట్టాలు న్నాయి. మరెన్నో నిబంధనలున్నాయి. వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. భారతదేశంలో లోక్‌సభ నియోజకవర్గాలకు కానీ,శాసనసభ లకు పోటీపడుతున్న అభ్యర్థులు గరిష్టంగా ఎంతఖర్చుచేయ వచ్చో పటిష్టమైన చట్టం, నిబంధలు ఏర్పా టుచేశారు. ఇవి ఎంతవరకు అమలు అవుతున్నాయో అందరికి తెలుసు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు చేస్తున్న ఖర్చు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొన్నిరాష్ట్రాల్లో డబ్బులు, చీరలు, ముక్కు పుడకలు, కమ్మలు ఒక్క టేమిటి ఏమి ఇస్తే తమకు ఓట్లు వేస్తారోననే తర్జనభర్జనలు చేసి ఎంతో ముందుగానే నిలవచేసుకుంటున్నారు. ప్రతిఎన్నికల్లో పోలీసులకు పట్టుబడుతూనే ఉన్నాయి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఈ ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి.రాష్ట్ర పతి,ఉపరాష్ట్రపతి ఎన్నికలుకూడా కమిషన్ పరిధిలోకే వస్తాయి. మొదట్లో ఏకసభ్య కమిషన్ ఏర్పడిన తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎంత ఖర్చు పెట్టాలి?సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు?ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఈ నియమని బంధనలన్నింటినీ చాలాకాలం ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషనర్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు ప్రాముఖ్యత వచ్చాయి.ఒక్క మాటల్లో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ అంటూ ఒకటి ఉందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నితీ,నిజాయితీతో వ్యవహరిస్తే ఉన్నచట్టాలతోఎంత వరకు చేయవచ్చునో ఆయన చేతల్లోచేసి చూపించారు.కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలుపట్టించారు.కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితులు కల్పించారు. ఏ తప్పు చేస్తే ఏ మూల నుంచి కనిపెట్టి చర్యలకు ఒడిగడతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరుల్లోనూ తెప్పించారు. కానీ ఆయన తర్వాత ఎన్నికల కమిషన్ అంతటి సమర్థత చూపలేకపోతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే ప్రజాసేవకే అర్థం మారిపోవడంఖాయం.ఎన్నికల కమిషన్ రాజ కీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి.సవరణలు కొత్త చట్టాలు మాటఅటుంచి ఉన్నచట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కమిషన్ కృషిచేయాలి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం ప్రహసనంగా మారక తప్పదు. •

# వర్ష వైపరీత్యాలకు ముందస్తు జాగ్రత్తలు అవసరమే


దాడిశెట్టి శ్యామ్ కుమార్

వర్షాకాలంలో తరచుగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు అల్పపీడన ద్రోణి ప్రభావం ప్రకృతి వైపరీత్యాల కారణంగా కురుస్తున్న మోతాదుకు మించిన వర్షాలు ఈదురుగాలులతో కూడి వాన బీభత్సం సృష్టిస్తుంటే పట్టణాలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం అస్తవ్యస్తమవుతుంది. పట్టణాలు గ్రామాలు జలదిగ్బంధానికి అడపాదడప గురవుతూ జలదారలుగా ప్రవహిస్తున్న వర్షపు నీటితో జనజీవనం స్తంభించిపోతుంది. పట్టణాల్లో ఎక్కడ పడితే అక్కడ ప్రణాళిక బద్ధంగా లేని కట్టడాలు ఎక్కువ అవుతుండడం, జల ప్రవాహం సాఫీగా పోయే ప్రాంతాల్లో అడ్డుకట్టాలుగా నిర్మించిన కట్టడాలు, ప్రకృతి వైపరీత్యాలలో సంభవించే వరద తాకిడికి పరిసర ప్రాంతాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటం సర్వసాధారణం అయిపోతుంది. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు చెరువుల సమీపంలో బఫర్ జోన్లు ఫుల్ ట్యాంక్‌జోన్లు పరిధిలో నాలాలుపై క్రమబద్ధీకరించబడని అక్రమ కట్టడాలతో పట్టణ పరిసర ప్రాంతాల్లో అకాల వర్షాలతో వర్ష బీభత్సంతోపట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండటమే కాకుండా అధికారులకు కూడా ఇలాంటి కట్టడాలతో వరద నీరును మళ్లించే ప్రయత్నంలో తీవ్రమైన ఇబ్బందులు పడవలసి వస్తున్నది. నీటి ప్రవాహం వెళ్లే దారులు మూసుకోవడంతో ప్రతికూల ప్రభావంతో వర్షాకాలంలో పట్టణం జలదిగ్బంధంగా మారిపోతూ దినచర్యలో అంతరాయం కలుగుతుంది. పట్టణాల్లో నిర్దిష్టమైన ప్రణాళికలతో సంబంధిత అధికారులుముమ్ముందు రాబోయే ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడానికి వరద నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటికి అనుగుణమైనటువంటి మార్గాలను అనుసరించవలసిన విధానాలను చట్టపరమైన రీతిలో అవలంబించవలసిన ఆవశ్యకత మరింత ఉందేమో. నిపుణులు అధికారులు ముందు చూపుతో సమాజంలో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రజల సహకారంతో పట్టణాలను సురక్షిత జోన్లుగా ఉండే విధంగా పట్టణాలను, గ్రామాలను సైతం ప్రగతి పథంలోకి తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరోవైపు అధిక వర్షపాతంతో గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు మత్తడి పోస్తూ చెరువు కట్టలు తెగిపోతుండడంతో పంటలు నీట మునిగిపోతూ రైతులు తలడిల్లి పోతున్నారు. అకస్మాత్తుగా వస్తున్న వాతావరణ మార్పులతో అన్నదాత రైతన్న పంటలను కోల్పోయి పెట్టిన పెట్టుబడి చేతికందకుండా దిగుబడి పూర్తిగా కోల్పోయి నష్టాల ఒడిలో కూరుకుపోయి నేలకొరిగిన పంటలను చూస్తూ కన్నీటి పర్యంతం అవుతున్న రైతన్నల ఆవేదన వర్ణాతీతమే.వ్యవసాయాన్ని కష్టాన్ని నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకునే రైతాంగం తరచుగా వర్షాకాలంలో మోతాదుకు మించి పడుతున్న వర్షాలతో వ్యవసాయరంగంలోని భిన్న పరిస్థితులతో అనేక సమస్యలతో సతమతం అవుతుండడం మరో ఎత్తు అవుతుంది. దేశానికి వెన్నెముక అన్నంపెట్టే రైతన్న పొలాన్ని దుక్కిదున్ని పంట పండించిస్తే అల్పపీడన ద్రోణి ప్రభావంతో అధిక వర్షాలతో చేతికి వస్తుందని అనుకున్న పంట కనుల ముందే చూస్తుండగానే మొత్తం భూమిపాలై నష్టపోవడంతో పంటలు కోల్పోయిన రైతన్న కళ్లల్లో కన్నీళ్లు తిరుగుతుండటం సహజమే. భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతన్నలు చాలా ఎకరాలలో సాగుచేసిన మొక్కజొన్న పత్తి,వరి,పసుపులాంటి పంటలు ఎదుగుతున్న తరుణంలో అధిక వర్షాల ప్రభావంతో పంట మొత్తం నేలకు ఒరిగిపోతే అన్నదాత దిగులుగా నష్టపోయిన పంటను చూస్తూ ఎవరోవస్తారని ఏదైన సహాయం చేస్తారేమోనని ఆశతో అల్లాడిపోతున్న రైతులకు ప్రభుత్వాలు మరింతగా భరోసా కల్పించేలా నష్టపోయిన పంటకు పరిహారంచెల్లించేలా సహాయ సహకారాలు అందించాలి. •

# నయా వలసవాదం అంటే ట్రంప్ విధానాలే కదా!

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అంతర్జాతీయ వాణిజ్యవిధానాలను అమెరికా తన గుప్పెట్లోకి తీసుకొని ప్రపంచంలోనే అత్యధికంగా మన దేశంపై 50 శాతం పైగా దిగుమతి సుంకాలను విధించింది.పెట్టుబడిదారీ దేశాలకు లాభోద్దేశం తప్పవేరే ఆలోచన ఉండదు. ప్రపంచంలో భారత్, అమెరికా పెద్దప్రజాస్వామ్య దేశాలు. వీరి మధ్య నడుస్తున్న వాణిజ్యయుద్ధాలు ప్రజలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. భారత్లో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీనే మించిపోయింది ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం. మన దేశాభివృద్ధికి మన పాలకులు అనుసరించే ఆర్థిక అభివృద్ధి,వివిధ రంగాల సంరక్షణ విధానాలను ప్రశ్నించేందుకు, ఎదిరించేందుకు అమెరికా ప్రెసిడెంట్ ఎవరు? వ్యవసాయం,పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన ప్రాథమిక రంగాల నుంచి పారిశ్రామిక రక్షణరంగాల వరకు మనం చేపట్టే విధానాలను ఎప్పుడు వ్యతిరేకించడమేనా అమెరికా పని. ఏమైతేనేం తాజా సుంకాల భారం మన దేశంనుంచి పోయే 66ఎగుమతులపై తీవ్ర ప్రభావమే చూపగలదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందువల్ల ఈ ఏడాది వచ్చే ఏడాది మన వృద్ధిపై 0.8కోత పడవచ్చును అంటున్నారు. రత్నాభరణములు, దుస్తులు,వాహనాల విడిభాగాలు,స్టీలు,రొయ్యలు,తోలు ఉత్పత్తులు మొదలైన ఎగుమతులపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఈ రంగాలలో అనిశ్చితి ఏర్పడుతుందని అంచనా. ఈ రంగాలలో పనిచేసే లక్షలాది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవలసి వస్తుంది. అమెరికా తమ డైరీ ఉత్పత్తులను జన్యు మార్పిడి ఆహార ఉత్పత్తులను మనకు ఎగుమతి చేయాలని ఒత్తిడినీ అంగీకరించపోవడం ట్రంపు కడుపు మంటకు కారణం. కానీ రష్యా నుంచి దిగుమతి చేసుకునే ముడిచమురు కారణంగా చెబుతున్నారు. భారత్లో 46శాతం మంది సాగు రంగంపై ఆధారపడుతున్నారు. అమెరికాలో ఇది ఒక్క శాతం మాత్రమే. మన దేశ జనాభాలో సగం మంది ఆధారపడే సాగు రంగాన్ని నిర్వీర్యం చేయాలట. అమెరికాలో ఆ ఒక్క శాతం జనాభా చేసే డైరీ ఉత్పత్తులను జన్యు మార్పిడి ఆహార ఉత్పత్తులను మనము దిగుమతి చేసుకోవాలట. భారతదేశ వివిధ కారణాల వల్ల గత పాతిక సంవత్సరాలుగా అమెరికన్ శిబిరానికి సన్నిహితంగాఉంటూ వచ్చింది. ఇటీవల కాలంలో బలహీనపడుతున్న అమెరికాకు మన దేశం పట్ల ప్రపంచం పట్ల దృష్టి మారి గతం కన్నా భిన్నమైన విధానాలను రూపొందించుకుంటున్నది.ఈ కొత్త పరిస్థితి భారతదేశానికి ఒక పరీక్షగా మారింది అన్నది గుర్తించవలసిన విషయం. అమెరికా విధానాలలోని మార్పులవల్ల వాణిజ్య ఒప్పందపు చర్చల రూపంలో ఇతరత్రా కూడా




ఎదురవుతున్న ఆర్థికరంగ సమస్యలు కనిపిస్తున్నావే. ప్రపంచంలో భారత్ మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతున్న వేళ అమెరికా తన నయా వలస పాలన బహిర్గతమవుతున్నది. అమెరికాలో 50 లక్షల మంది ఇండియన్ అమెరికన్లు ఆ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని తరచూ అభినందిస్తూ ఉంటారు. వీరు పెద్ద టెక్ సంస్థలైన గూగుల్ మైక్రోసాఫ్ట్, ఫైనాన్షియల్ సంస్థలను నడుపుతున్నారు. విద్యా విధాన నిర్ణయానక సంస్థల్లో కీలక పదవుల్లో ఉన్నారు. యుఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి భారతీయులు ఎంతోకృషిచేసినారు.యుఎస్ సెకండ్ లేడీ అయినా ఉష బాల చిలుకూరి సుప్రసిద్ధ అమెరికన్ లాయర్ కూడా భారతీయురాలే. ఇండియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరు చూసి వారికి విచారం వేయడం నిజమేకదా. అమెరికా తాను ఆపాదించుకున్న ప్రపంచ పెద్దన్న పెద్దరికంతో తాను విశ్వసనీయ భాగస్వామిగాగుర్తించాలంటే అమెరికా కనుసన్నల్లో ఉండడమేనా? వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా? భారతదేశపు మార్కెట్ చాలా పెద్దదని అమెరికాకు తెలుసు.అమెరికాతో మనం శాస్త్రసాంకేతిక రంగాలలో పోటీ పడుతున్నామని కూడా తెలుసు.మన మానవ వనరులు అమెరికా దేశాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయో తెలుసు. మన ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, విద్యావంతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ డాక్టర్స్ ఇతర సేవారంగాలు అమెరికా శాస్త్రసాంకేతిక రంగాలలోతోడ్పడుతున్నారు. మార్కెట్ రీత్యా గాని మానవ వనరుల అభివృద్ధి పరంగా గాని భారతదేశం అతి పెద్ద ఆర్థికవ్యవస్థ. అయితే పటిష్టవంతమైన ఆర్థిక విధానాలు,ప్రభుత్వ నియంత్రణ లేనందున స్వయం పోషకత్వంలో చైనా లాగా మనం నిలదొక్కు లేకపోతున్నాం. సామ్యవాద తరహా సమాజ నుంచి పెట్టుబడి దారి సమాజం వైపు అడుగులు వేసాం.దీనివలన ప్రపంచ పెట్టుబడిదారీ దేశాల కనుసన్నల్లో ముఖ్యంగా అమెరికావిధానాలకు లోబడిపోయే పరిస్థితి ఏర్పడింది.79 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాద ఇండియాను తన ఆదేశాలను పాటించాలని బెదిరిస్తుంది. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలియనీర్ల రాజ్యం వైపుగా భారత్ ఇప్పటికే పునాదులు వేసుకున్నది. ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకమైపోయింది.బడా బుర్జువావర్గ ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను దేశాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోగలదా?అగ్ర రాజ్యమని చెప్పుకునే అమెరికా తమ పెట్టుబడిదారులను ప్రోత్సహించి ప్రపంచ పెట్టుబడిదారులను నియంత్రించే పరిస్థితి ఉన్నది నేడు. ప్రభుత్వపాలన పెట్టుబడిదారీ కనుసన్నల్లో కాకుండా ప్రజలను శాస్త్ర సాంకేతిక రంగాలలోమమేకం చేసి వస్తు ఉత్పత్తి చేస్తే ఎవరికి ఏమీ మనము తీసిపోము. జరగాలి. స్వాలంబనకు భారత్ ఇప్పుడు తీవ్రమైనసవాలను ఎదుర్కొంటుంది.ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గంఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడితో మమేకమైపోయింది. ప్రభుత్వాలు చేపట్టే మేక్ ఇన్ ఇండియా లాంటి పథకాలు విజయవంతం కావడంలేదు.ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సామ్రాజ్యవాద పెత్తనం నుండి దేశం బయటపడాలి. •

06-9Pg5.qxd:06-9Pg5.qxd 1/1/02 5:43 AM Page 1



# ఎన్డీయె కూటమిలో తేలని 'సర్దుబాట్లు'

## ఎక్కువ సీట్లు పట్టుబడుతున్న మిత్రపక్షాలు



**పాట్నా, సెప్టెంబరు 5:** ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో బీహార్ ఎన్డీఏ కూటమిలో సీట్ల లొల్లి ప్రారంభమైంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లు (80) గెల్చుకున్నప్పటికీ, జేడీ(యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిలో ఇంతవరకు చిన్న భాగస్వామిగా ఉన్న చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), జితన్ రామ్ మాంఝీ హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) పార్టీలు ఇకపై కేవలం సహకారం అందించే పాత్రకే పరిమితం కారాదని భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ పార్టీలు ఎక్కువ సీట్లను కోరుతున్నాయి. దీంతో ఎన్డీఏలో ముసలం మొదలైంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లను గెల్చుకున్న చిరాగ్ పాశ్వాన్ అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లు కావాలని డిమాండ్ చేసే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒక వేళ అన్ని సీట్లు తమకు ఇవ్వకపోతే మొత్తం 243 అసెంబ్లీ సీట్లలో తమ పార్టీ సొంతంగా పోటీ చేస్తుందని చిరాగ్ పాశ్వాన్ హెచ్చరిస్తున్నారు. పలు అంశాల్లో పార్టీ సొంత వైఖరిని వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానిగా కొనసాగినంత కాలం తమ మద్దతు తప్పనిసరి అని ఆయన స్పష్టం చేస్తున్నారు. కాగా, స్థానికంగా తమకు ఎక్కువ మద్దతు ఉన్న గయా, ఔరంగాబాద్‌ల్లోని అన్ని సీట్లను తమకే కేటాయించాలని మరో సంకీర్ణ పార్టీ హెచ్ఏఎం చీఫ్ జితన్ రామ్ మాంఝీ డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన 20 సీట్లు అడుగుతున్నారు. తమ పార్టీ మద్దతు లేకుండా ఎన్డీఏ విజయం సాధించలేదని అయన ప్రకటించారు. ప్రస్తుతం తమ కూటమిలోని పార్టీలు విడిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్డీఏకు నేతృత్వం వహిస్తున్న బీజేపీపై ఉంది. ఆ పార్టీల డిమాండ్లను సమన్వయంతో పరిష్కరించకపోతే అవి విడిగా పోటీచేసే ప్రమాదం ఉంది. దీంతో కూటమికి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలి విజయావకాశాలు గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారాన్ని చేపట్టాలని మరోవైపు మహాఘట్ బంధన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ కూటమిలో కాంగ్రెస్, ఆర్జేడీతో పాటు సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ కూటమి ఎక్కువగా యువత, తమ సంప్రదాయ ముస్లింయాదవ్ ఓట్ల బ్యాంక్‌పై ఆధారపడింది. ఈ ఎన్నికల్లో తమ కూటమి పార్టీలను సమన్వయం చేయడంలో ఎన్డీఏ విఫలమైతే అది మహాఘట్ బంధన్ కూటమికి పూర్తి లాభం చేకూరుస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌లు రాష్ట్రంలో 'ఓటర్ రైట్స్ మార్చ్' ద్వారా పాదయాత్ర జరిపి తమ కూటమికి అనుకూల వాతావరణం సృష్టించే ప్రయత్నం చేశారు. వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం(ఎఎంఎంకే) నేత దినకరన్ ఎన్డీయే కూటమి నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించారు. మాజీ సీఎం పన్నీర్ సెల్వం కూటమిని వీడిన కొద్ది వారాలకే దినకరన్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. కడలూర్‌లో దినకరన్ విలేకరులతో మాట్లాడుతూ ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. ద్రోహాన్ని తన పార్టీ భరించలేదని తెలిపారు. కూటమిలో పెరుగుతున్న విభేదాలను పరిష్కరించడంలో బీజేపీ కేంద్ర నాయకత్వం విఫలమైందని చెప్పారు.



# ఏడు కాదు మూడు యుద్ధాలను ఆపా!

## యుద్ధ విరమణ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు యూటర్న్

**వాషింగ్టన్, సెప్టెంబరు 5:** తనను తాను గొప్ప శాంతి దూతగా అభివర్ణించుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తన పాత వ్యాఖ్యలను తానే సవరించుకున్నారు. తాను ఏడు దేశాల మధ్య యుద్ధాలను ఆపానని గతంలో పదేపదే చెప్పుకున్న ఆయన, తాజాగా ఆ సంఖ్యను మూడుకు తగ్గించారు. వైట్‌హౌస్‌లో టెక్నాలజీ సంస్థల అధినేతలకు ఇచ్చిన విందు సందర్భంగా ట్రంప్ ఈ కొత్త ప్రకటన చేశారు. వైట్‌హౌస్‌లో టెక్ కంపెనీల సీఈవోలతో సమావేశమైన అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ క్రమంలో ఓ జర్నలిస్టు రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎలా ముగిస్తారని ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ, మీకు తెలుసా? నేను ఇప్పటివరకు మూడు యుద్ధాలను ఆపానని ట్రంప్ పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా ఘర్షణ పడుతున్న దేశాల మధ్య తాను శాంతిని నెలకొల్పానని, అది అసాధ్యమని చాలామంది చెప్పినా తాను చేసి చూపించానని అన్నారు. అయితే, ఆ మూడు యుద్ధాలు ఏవనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. ప్రస్తుతం రష్యా ఉక్రెయిన్ యుద్ధం క్లిష్టంగా మారినప్పటికీ, దాన్ని కూడా తాను కచ్చితంగా ఆపుతానని ధీమా వ్యక్తం చేశారు. థాయ్‌లాండ్ కంబోడియా, ఇజ్రాయెల్ఇరాన్, ఇజ్రాయెల్ హమాస్, రువాండాడెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెర్బియాకొసావో, ఈజిప్ట్ఇథియోపియా, ఇండియాపాకిస్థాన్ మధ్య ట్రంప్ యుద్ధాలు ఆపినట్టు వైట్ హౌస్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ లాంటి దేశాలు ఆయనను నోబెల్ శాంతి బహుమతికి కూడా నామినేట్ చేశారు. ఇక, భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను కూడా తానే తగ్గించానని గతంలో ట్రంప్ పలుమార్లు వ్యాఖ్యానించారు. అయితే, భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ వచ్చింది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో దేశం ప్రమేయం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా స్పష్టం చేశారు. ఇప్పుడు ట్రంప్ తన పాత లెక్కను మార్చి, ఏడు నుంచి మూడుకు తగ్గించడం చర్చనీయాంశంగా మారింది.



# భర్తకంటే భార్యకు ఆదాయం ఎక్కువ ఉంటే భరణం అవసరంలేదు

## చెన్నై హైకోర్టు సంచలన తీర్పు

**చెన్నై, సెప్టెంబరు 5:** భార్యాభర్తల మధ్య భరణం చెల్లింపు కేసులకు సంబంధించి మద్రాస్ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. భార్యకు భర్త కన్నా ఎక్కువ ఆదాయం, ఆస్తులు ఉన్నప్పుడు ఆమెకు భరణం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. చెన్నైకి చెందిన వైద్య దంపతుల కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. చెన్నైలో వైద్యులుగా పనిచేస్తున్న భార్యాభర్తలు విభేదాల కారణంగా విడిపోయారు. విడాకుల కోసం చెన్నై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన ఫ్యామిలీ కోర్టు భార్యకు నెలకు రూ.30,000 చొప్పున భరణంగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సదరు వైద్యుడు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బాలాజీ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా తన భార్యకు ఇప్పటికే గణనీయమైన ఆస్తులు ఉన్నాయని, ఆమె సొంతంగా ఒక స్కానింగ్ సెంటర్ నడుపుతూ అధిక ఆదాయం సంపాదిస్తోందని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ఆధారాలను, పత్రాలను కూడా సమర్పించారు. వాదనలు విన్న న్యాయస్థానం, భార్య ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు భర్త నుంచి భరణం ఆశించడం సరికాదని అభిప్రాయపడింది. అదే సమయంలో, వారి కుమారుడు నీట్ పరీక్షకు సిద్ధమవుతున్నాడని, అతని చదువుకు అయ్యే ఖర్చు రూ.2.77 లక్షలను తాను భరించేందుకు సిద్ధంగా ఉన్నానని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, కుమారుడి చదువు ఖర్చుల విషయంలో జోక్యం చేసుకోబోమని పేర్కొంది. భార్యకు భరణం చెల్లించాలంటూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను పూర్తిగా రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది.

# మౌంట్ రష్మోర్‌పై ట్రంప్ శిలా ముఖచిత్రం

## అమెరికా అధ్యక్షుడి మదిలో మెదిలిన మరో కోరిక



**వాషింగ్టన్, సెప్టెంబరు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన చిరకాల కోరికను మరోసారి బలంగా బయటపెట్టారు. అమెరికా చరిత్రలో నిలిచిపోయిన నలుగురు గొప్ప అధ్యక్షుల ముఖచిత్రాలతో ఉన్న మౌంట్ రష్మోర్‌పై తన ముఖాన్ని కూడా చూడాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఈ మేరకు, ఆ అధ్యక్షుల ముఖాల పక్కనే తన ముఖం ఉన్నట్లుగా రూపొందించిన ఒక ఏఐ వీడియోను ఆయన తాజాగాట్రూత్ ఖాతాలో పంచుకున్నారు. ఇది ప్రస్తుతం అమెరికాలో కొత్త చర్చకు దారితీసింది. దక్షిణ డకోటాలోని బ్లాక్ హిల్స్‌లో ఉన్న మౌంట్ రష్మోర్ ఒక జాతీయ స్మారక చిహ్నం. ఇక్కడి భారీ గ్రానైట్ పర్వతంపై అమెరికా జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మాజీ అధ్యక్షులు జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, థియోడర్ రూజ్‌వెల్ట్, అబ్రహం లింకన్‌ల 60 అడుగుల ముఖ శిల్పాలు చెక్కారు. ఏటా లక్షలాది మంది పర్యాటకులు దీనిని సందర్శిస్తుంటారు. ఈ దిగ్గజాల సరసన తన శిల్పం కూడా ఉండాలనేది ట్రంప్ కోరిక. ఈ ఏడాది ఫిబ్రవరిలో కాంగ్రెస్ సభ్యురాలు అన్నా పౌలినా లూనా ట్రంప్ ముఖాన్ని అక్కడ చేర్చాలంటూ ప్రతిపాదన కూడా తీసుకువచ్చారు. అయితే, ట్రంప్ ఆశలకు అధికారులు, నిపుణులు బ్రేకులు వేస్తున్నారు. ఆ పర్వతంపై ఐదో ముఖాన్ని చెక్కడం ఆచరణ సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. మౌంట్ రష్మోర్ నిర్వహణ చూసే నేషనల్ పార్క్ సర్వీస్ కూడా ఇదే విషయాన్ని తేల్చి చెప్పింది. ఆ పర్వతంపై కొత్తగా శిల్పాన్ని చెక్కేందుకు సురక్షితమైన, స్థిరమైన ప్రదేశం లేదని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న శిల్పాల కారణంగా పర్వతంపై మరిన్ని చెక్కడాలు ప్రమాదకరమని వారు విశ్లేషిస్తున్నారు. గతంలో జాన్ ఎఫ్. కెన్నడీ, రోనాల్డ్ రీగన్, బరాక్ ఒబామా వంటి అధ్యక్షుల ముఖాలు కూడా మౌంట్ రష్మోర్‌పై చేర్చేందుకు ప్రస్తావనకు వచ్చినా, అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ట్రంప్ విషయంలో కూడా సాంకేతిక కారణాల వల్ల ఆయన కోరిక నెరవేరడం కష్టమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆ ఫోటోచూస్తే ప్రతి అమెరికన్‌కు వణుకే...

## పుతిన్, జిన్‌పింగ్, మోడీ ఒకే ఫొటోపై ఎనలిస్టు వ్యాఖ్యలు



**న్యూయార్క్, సెప్టెంబరు 5:** చైనాలో ఇటీవల జరిగిన షాంఘై కో ఆపరేషన్ సదస్సుకు సంబంధించిన ఓ ఫొటో ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకుపుట్టించేలా ఉందని అమెరికా రాజకీయ విశ్లేషకుడు వాన్ జోన్స్ పేర్కొన్నారు. ప్రపంచంపై ఆసియా ఆధిపత్యం చెలాయించ నుందని చెప్పేందుకు ఇది సంకేతంలా కనిపిస్తోందన్నారు. షాంఘై సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ నవ్వుతూ మాట్లాడుకోవడం మీడియా కెమెరాలు బంధించాయి. ఈ ముగ్గురు నేతలూ నవ్వుతూ చేతిలో చేయి వేసుకుని మాట్లాడుకోవడం అమెరికన్లను వణికించేలా ఉందని వాన్ జోన్స్ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల బాధిత దేశాధినేతలు ఒకే వేదికపై నవ్వులు పంచుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ఫొటోలు పాశ్చాత్య మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీనిపై వాన్ జోన్స్ మాట్లాడుతూ "ఈ రోజును చరిత్రాత్మకంగా, అతిపెద్ద మలుపుగా గుర్తుంచుకుంటాం" ఎందుకంటే, అమెరికా సుంకాల బాధిత దేశాల్లో మూడు కీలక దేశాల అధినేతలు నవ్వుతూ మాట్లాడుకోవడం వారి మధ్య మైత్రి బలపడుతోందనేందుకు సంకేతం. ఇది అమెరికాకు మంచిది కాదు. ఈ సమావేశం 'నూతన ప్రపంచవ్యవస్థ' కు సంకేతం. ఒకప్పుడు ఇలా అమెరికా, చైనా, రష్యా మాత్రమే ఉండేవి. ఇప్పుడు మనం అందులో లేము అందరూ మనకు వ్యతిరేకంగా ఉన్నారు" అని ఆయన అన్నారు. పాశ్చాత్య మీడియాలో ఈ ఫొటో సంచలనంగా మారింది. అమెరికా వ్యతిరేక వర్గంగా ముద్రపడిన నాలుగు దేశాలు ఇరాన్, ఉత్తర కొరియా, చైనా, రష్యాల మొదటి సమావేశంగా విశ్లేషకులు అభిప్రాయపడినట్టు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. 'ఈ ఫొటో జిన్‌పింగ్, పుతిన్ మధ్య ఉన్న స్నేహం అమెరికాను సవాలు చేసేలా ఉంది. సుంకాలతో ట్రంప్ భారత్‌ను దూరం చేసుకోగా భారత దేశం చైనాకు దగ్గరవుతోందని అమెరికా పత్రికలు విశ్లేషించాయి.

# ఇసుకతవ్వకాలపై డిప్యూటీ సిఎం, ఐపిఎస్ మధ్య వాగ్వాదం

## వైరల్ అయిన విడియోతో పవార్‌పై నెటిజన్ల విమర్శలు



**ముంబయి, సెప్టెంబరు 5:** ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడానికి వెళ్లిన ఓ ఐపీఎస్ అధికారిణికి ఏకంగా ఉపముఖ్యమంత్రి ఫోన్ చేయడం మహారాష్ట్రలో సంచలనంగా మారింది. అక్రమార్కులపై చర్యలు వద్దని ఫోన్‌లో ఉప ముఖ్యమంత్రి ఆదేశించడంతో ఇదే విషయాన్ని వీడియో కాల్‌లో చెప్పాలని సదరు ఐపీఎస్ అధికారిణి కోరారు. దీంతో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సోలాపూర్ జిల్లాలోని కర్మలా తాలూకాలోని కుద్దు గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని సబ్‌డివిజనల్ పోలీసు అధికారిణి, ఐపీఎస్ అంజనా కృష్ణకు ఫిర్యాదులు అందాయి. దీంతో సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లిన అంజనా కృష్ణ ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు గ్రామస్థులు, స్థానిక ఎన్సీపీ కార్యకర్తలు అధికారులతో ఘర్షణకు దిగారు. వారిలో ఒకరు తమ పార్టీ అధినేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు ఫోన్ చేసి ఐపీఎస్ అంజనాకృష్ణకు ఇచ్చారు. ఫోన్‌లో ఇసుక తవ్వకాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం ఆపాలని పవార్ ఆమెను ఆదేశించారు. అయితే, తాను ఫోన్‌లో మాట్లాడుతున్నది ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోనేనని రుజువు చేసుకోవాలని, తనకు వీడియోకాల్ చేయాలని అంజనీకృష్ణ కోరారు. దీంతో ఆగ్రహంచెందిన అజిత్ పవార్ 'నన్నే వీడియో కాల్ చేయమంటావా నీకు ఎంత ధైర్యం?. మీపై చర్యలు తీసుకుంటా. నన్ను చూడాలనుకుంటున్నారుగా నాకు వీడియో కాల్ చేయండి' అంటూ నెంబర్ చెప్పి ఫోన్ పెట్టేశారు. దీంతో పవార్‌కు ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణ వీడియో కాల్ చేశారు. ఈ సందర్భంగా తక్షణమే చర్యలు ఆపేయాలంటూ పవార్ ఆదేశించారు. కాగా, ఈ వీడియో వైరల్‌గా మారడంతో అజిత్ పవార్‌పై నెటిజన్లు మండిపడుతున్నారు. ఐపీఎస్ అధికారిణి విధులకు అడ్డుపడ్డారని, అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా అడ్డుకున్నారని విమర్శిస్తున్నారు. ఈ విమర్శలపై ఎన్సీపీ నేత సునీల్ తట్కరే స్పందిస్తూ పవార్ వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. కార్యకర్తలను శాంతింపజేసేందుకు ఐపీఎస్ అధికారిణిని అజిత్ మందలించి ఉండవచ్చని అన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అజిత్ పవార్ మద్దతివ్వరని స్పష్టం చేశారు. ఈ వీడియోపై మాట్లాడేందుకు ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణ నిరాకరించారు.

# సంక్షిప్తంగా..

## యుఎస్ మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు తలపై గాయం!



**వాషింగ్టన్, సెప్టెంబరు5:** అమెరికా మాజీ అధ్య క్షుడు జో బైడెన్ ఆరోగ్య పరిస్థితిపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల ఆయన తలపై ఒక గాయంతో, మునుపటి కంటే నీరసంగా, బడలికతో కనిపిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. ఈ వీడియోలు చూసిన నెటిజన్లు, రాజకీయ విశ్లే షకులు ఆయన ఆరోగ్యస్థితి గురించి రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, బైడెన్‌కు ఇటీవలే చర్మ క్యాన్సర్‌కు సంబంధించిన శస్త్రచికిత్స జరిగింది. ఈ ఆపరేషన్ కారణంగానే ఆయన తలపై గాయం ఏర్పడిందని తెలుస్తోంది. తాజాగా బయటకు వచ్చిన వీడియోలలో బైడెన్ చాలా అలసి పోయినట్లు, బలహీనంగా కనిపించడం తో ఆయన ఆరోగ్యం చుట్టూ జరుగు తున్న చర్చ మరింత ఊపందుకుంది. 82 యేళ్ల జో బైడెన్ ఆరోగ్యంపై చర్చ జరగడం ఇది మొదటిసారేమీ కాదు. గతంలో కూడా ఆయనకు చర్మ క్యాన్సర్‌కు సంబంధించి చిన్నపాటి చికిత్సలు జరిగినట్లు వైద్య నివేదికలు వెల్లడించాయి. అయితే, తాజా శస్త్రచికిత్స తీవ్రత, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

## ట్రంప్ వైట్‌హౌస్ విందుకు హాజరుకాని మస్క్..



**వాషింగ్టన్, సెప్టెంబరు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం టెక్ దిగ్గజాలతో సమావేశమైన విషయం విదితమే. ఈ సమావేశానికి ట్రంప్ మాజీ సహచరుడు, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ హాజరు కాలేదు. అయితే తాను హాజరు కాకపోవడంపై మస్క్ తాజాగా స్పందించారు. ఆ సమావేశానికి ప్రెసిడెంట్ ట్రంప్ యంత్రాంగం నుంచి తనకు ఆహ్వానం అందిందని, అనివార్య కారణాల వల్ల తాను వెళ్ల లేకపోయానని వివరణ ఇచ్చారు. తనకు బదు లుగా తన కంపెనీ నుంచి ఓ ప్రతినిధిని పంపించానని మస్క్ తెలిపారు. ట్రంప్ సమావేశంపై ఆంగ్లమీడియా సంస్థ ఓ కథనం ప్రసారం చేస్తూ ఈ మీటింగ్‌కు ట్రంప్ యంత్రాంగం ఎలాన్ మస్క్‌కు ఆహ్వానం పంపలేదని పేర్కొంది. ఆహ్వానితుల జాబితాలో మస్క్ పేరు లేదని తెలిపింది. మస్క్ తాజా వివరణ నేపథ్యంలో టెస్లా, స్పేస్ ఎక్స్ కంపెనీల తరఫున ఎవరైనా హాజరై ఉండొచ్చని పేర్కొంది. అయితే, మస్క్ ప్రతినిధి హాజరుపై అటు ట్రంప్ యంత్రాంగం కానీ, ఇటు మీడియా సంస్థలు కానీ ఎలాంటి నిర్ధారణ ప్రకటన చేయకపోవడం గమనార్హం.

# ముంబయి మహానగరానికి మానవబాంబుల ముప్ప

## 14మంది ఉగ్రవాదులున్నారంటూ ఇమెయిల్ హెచ్చరికలు



**ముంబై, సెప్టెంబరు 5:** ముంబైకి బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. 34 వాహనాల్లో 400 కిలోల ఆర్డీఎక్స్‌తో మానవబాంబులు నగరంలోకి ప్రవేశించాయని, నగరం మొత్తాన్ని పేలుళ్లతో కుదిపేయనున్నామని పేర్కొంటూ బెదిరింపు సందేశాలు వచ్చినట్టు పోలీసులు తెలిపారు. లష్కర్ ఏ జిహాదీ అనే ఖాతా నుంచి ఈ బెదిరింపు వచ్చిందని, 14 మంది పాక్ ఉగ్రవాదులు ఇప్పటికే భారత్‌లోకి చొరబడినట్టు కూడా అందులో పేర్కొన్నారని వివరించారు. కాగా, బెదిరింపు సమాచారంతో ముంబై పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు బలగాలను అప్రమత్తం చేశారు. అన్ని కోణాల నుంచి విచారణ జరుపుతున్నారు. నగరంలోని కీలక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. అనుమానాస్పద వాహనాలను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. మరో ఘటనలో, మహారాష్ట్రలోని థానే జిల్లాలో బాంబు బెదిరింపు చేసిన 43 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడిని రూపేల్ మధుకర్‌గా గుర్తించినట్టు గవర్న్‌మెంట్ రైల్వే పోలీసులు తెలిపారు. కల్వ రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టినట్టు ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు ఇతని నుంచి పోలీస్ హెల్ప్‌లైన్‌కు సమాచారం వచ్చింది. అయితే ఈ బెదిరింపు ఉత్తదే అని తేలింది. గత నెలలో గిర్‌గావ్‌లోని ఇస్కాన్ ఆలయానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపే వచ్చింది. ఆలయం ఆవరణలో బాంబులు పెట్టినట్టు టెంపుల్ ఆఫీస్ ఈమెయిల్ ఐడీకి మెసేజ్ వచ్చింది. ఆలయ నిర్వాహకులు పోలీసులను అప్రమత్తం చేయడంతో బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ అర్ధరాత్రి సోదాలు జరిపింది. అయితే పేలుడు పదార్థాలు ఏవీ ఆవరణలో కనబడకపోవడంతో ఉత్తుత్తి బెదిరింపుగా తేలింది. గత మేలో కూడా మహారాష్ట్ర సెక్రటేరియట్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. 48 గంటల్లో పేలుతుందంటూ హెచ్చరికలు రావడంతో గాలింపు చర్యలు చేపట్టగా ఎలాంటి అనుమానాస్పద వస్తువు కనిపించలేదు. ఇటీవల కాలంలో నకిలీ బెదిరింపు కాల్స్ ఎక్కువవుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. స్కూళ్లు, విమానాశ్రయాలు, బహిరంగ ప్రదేశాల్లో బాంబులు పెట్టినట్టు మెయిల్స్ వస్తున్నాయి. అయితే ఈ బెదిరింపులు ఉత్తవే అని తేలుతున్నాయి. గత మేలో ముంబై ఛత్ర పతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్‌కు సైతం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.



# సైనిక దళాలకు హైపర్ సోనిక్ క్షిపణులు, అణుశక్తి యుద్ధ నౌకలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక దళాలకు అత్యాధునిక ఆయుధాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికను మోడీ సర్కార్ ఆవిష్కరించింది. దాదాపు 15 ఏళ్ల వ్యవధిలో ఈ లక్ష్యాలను పూర్తి చేసేలా రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసింది. ఇందుకోసం భారీ మొత్తంలో వెచ్చించేందుకు సిద్ధమైంది. కనీసం 500కు తగ్గకుండా హైపర్‌సోనిక్ క్షిపణులను దళాలకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విజన్ డాక్యుమెంట్ ప్రకారం పాత టి-72 యుద్ధట్యాంక్‌లను 1800 అత్యాధునిక ఫ్యూచర్ ట్యాంక్‌లతో భర్తీ చేయనున్నారు. మరో 400 తేలికపాటి ట్యాంక్‌లను దళాలకు అందించనున్నారు. ట్యాంక్‌పై నుంచి ప్రయోగించే 50,000 యాంటీ గైడెడ్ మిస్సైల్స్, 6,00,000 శతఘ్ని గుండ్లు, మానవ రహిత విమానాలను సమకూర్చుకోనుంది. వీటితో పాటు 700 రోబోటిక్ కౌంటర్ ఐఇడి సిస్టమ్‌లను రంగంలోకి దించాలని నిర్ణయించింది. ఇక నౌకాదళంకోసం సరికొత్త ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, 10అత్యాధునిక ఫ్రిగెట్‌లు, 7 అడ్వాన్స్‌డ్ కార్వెట్టీలు, 4 ల్యాండ్ డాక్ ప్లాట్‌ఫారమ్స్, హెలికాప్టర్‌లకు ప్లాన్ చేస్తోంది. వీటితోపాటు అణుశక్తితో నడిచే యుద్ధనౌకలు, ఎలక్ట్రోమాగ్నెట్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## షిర్డీ సాయినాథునికి కోటిన్నర విలువైన కానుక





**ముంబయి, సెప్టెంబరు 5:** మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయానికి దుబాయ్‌కి చెందిన భక్తుడు రూ.1.58 కోట్ల విలువైన కానుకలను సమర్పించాడు. 1 కిలో 623 గ్రాముల బంగారంతో రూపొందించిన 'ఓం సాయి రామ్' అనే అక్షరాలను శిర్డీ ఆలయానికి విరాళంగా ఇచ్చాడు. అయితే తన వివరాలు బహిర్గతం చేయవద్దని సాయి బాబా సంస్థాను కోరినట్లు తెలుస్తోంది. దుబాయ్‌కి చెందిన భక్తుడి కుటుంబం ప్రతినెల షిరిడీ సాయినాథుడి దర్శనంచేసుకుని రూ. లక్ష విరాళంగా ఇస్తారని దేవాలయ అధికారులు పేర్కొన్నారు. గురువారం మరో సారి షిరిడీని సందర్శించిన భక్తుడు కోటి న్నరవిలువైన బంగారు అక్షరాలను బహూకరించి నట్లు తెలిపారు. ఆలయంలోని రెండు ప్రధానద్వారాలకు వీటిని అమర్చినట్లు తెలిపారు.

# ఉక్రెయిన్‌కు సహకరించే వారే లక్ష్యం: పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 5:** ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించే ఏ దేశాలనైనా తమ సైన్యం లక్ష్యంగా చేసుకుంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్న సమయంలో తమకు వ్యతిరేకంగా నిలిచే దేశాలను చట్టబద్ధమైన లక్ష్యాలుగా చేసుకునే అధికారం తమకు ఉంటుందన్నారు. ఇటువంటి బలగాల మోహరింపు దీర్ఘకాలిక శాంతికి అనుకూలంగా ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. పశ్చిమ దేశాలతో ఉక్రెయిన్‌కు ఉన్న సన్నిహిత సైనిక సంబంధాలు ఇరుదేశాల మధ్య సంఘర్షణకు మూలకారణమని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధయయ శాంతి చర్చలు ఫలించి యుద్ధం ఆగిపోతే, ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో ఇతర దళాలను మోహరించాల్సిన అవసరం ఏముంటుందని పుతిన్ ప్రశ్నించారు. దీర్ఘకాలిక శాంతికి దారితీసే నిర్ణయాలు తీసుకుంటే.. అసలు ఉక్రెయిన్‌లో ఇతర దళాలు మోహరించాల్సిన అవసరమే ఉండదన్నారు. తాము చేసుకున్న ఒప్పందానికి రష్యా కట్టుబడి ఉంటుందని తెలిపారు. 26 ఐరోపా దేశాల నేతలు గురు వారం పారిస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమైన నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## థాయ్‌లాండ్ కొత్త ప్రధానిగా అనుతిన్ చార్న్‌విరకూల్



**బ్యాంకాక్, సెప్టెంబరు 5:** థాయ్‌లాండ్ తదుపరి ప్రధానిగా అనుతిన్ చార్న్ విరాకుల్‌ను అక్కడి పార్లమెంట్ ఎన్నుకుంది. మాజీ ప్రధాని పేటోం గ్టార్న్ షినవత్రను అక్కడి రాజ్యాంగ న్యాయ స్థానం పదవి నుంచి తొలగించిన నేపథ్యంలో కొత్త ప్రధాని ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. భూమ్‌జైతై పార్టీకి చెందిన అనుతిన్.. షినవత్ర నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో పనిచేశారు. గత రెండేళ్లలోనే థాయ్‌లాండ్‌కు మూడో ప్రధాని రావడం గమనార్హం. కంబోడియా సెనేట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో థాయ్‌లాండ్ ప్రధాని షినవత్ర ఫోనులో మాట్లాడడం సంచలనం రేపింది. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదాలు తీవ్రంగా ఉన్న సమయంలో పొరుగుదేశం నేతతో కీలక విషయాలు పంచుకున్న తీరు వివాదాస్పదమైంది.

06-09pg6exHMNWJQEP.qxd:06-09pg6exHMNWJQEP.qxd 1/1/02 6:45 AM Page 1



# రెడ్ బుక్ రాజ్యాంగంతో కక్షపూరిత రాజకీయాలు

## అరెస్టు చేసి రోజులు గడుస్తున్నా కేసు ట్రయిల్ ఎక్కడ? : మాజీ స్పీకర్ తమ్మినేని, మార్గాని



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 5** (ప్రభాతవార్త): చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం,మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ లు విమర్శించారు. సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలవడానికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, కర్ణాటకకు చెందిన శాసనసభ్యులు ఎన్.ఆర్ విశ్వనాథన్, సి. విష్ణు రెడ్డి లతో కల్సి సెంట్రల్ జైలు బయట మీడియాతో మాట్లాడారు. విపక్షంలో ఉన్నపుడు ప్రస్తుత లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ రాష్ట్రంలో తిరిగారని, అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఏవిధంగా నడుపుతున్నారో అందరూ చూస్తున్నారని అన్నారు.మిథున్ రెడ్డిని అరెస్టు చేసి సుమారు 45రోజులు, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను అరెస్టు చేసి వందరోజులు,చెవిరెడ్డి భాస్కర రెడ్డిని అరెస్టు చేసి 80రోజులు అయిందని ప్రస్తావించారు. అసలు ఈ కేసులు ఎప్పుడు ట్రయిల్ చేసారని వారు ప్రశ్నించారు. మనీ ట్రయిల్ ఎలా జరిగింది, ఎక్కడ జరిగింది అనేది ఏది తేల్చకుండా కేవలం జైలులో పెట్టాలనే ఉద్దేశ్యంతోనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని భరత్ విమర్శించారు. చంద్రబాబు కంటే ఎక్కువ రోజులు మిదున్ రెడ్డిని జైలులో పెడితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీద కక్ష తీర్చుకున్నట్లు అవుతుందన్న భావన కన్పిస్తోందని ఆయన వాపోయారు. రేపొద్దున మా ప్రభుత్వం వచ్చాక, దీనిపై పూర్తిస్థాయి విచారణ ఉంటుందని, చేసిన వ్యవహారాలకు శిక్షార్హులు అవుతారఅన్నారు. రైతులకు యూరియా అందించే విధానంపై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే, నాన్ బెయిల్ బుల్ సెక్షన్లతో అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం ఉండదని గుర్తుపెట్టుకోవాలన్నారు.

తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని స్పష్టంచేసారు.



# దుర్గమ్మ ఆలయంలో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు

ఇన్‌కంటాక్స్ కమీషనర్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో రు.30లక్షల విలువైన రెండు మంచినీటి ప్లాంట్లను ఇఓ వికె శీనా నాయక్ దంపతులు శుక్రవారం ప్రారంభించారు. దివిస్ ల్యాబొరెటరీస్ సహకారంతో ఈ ప్లాంట్లను ఒకటి అద్దాల మండపం సమీపాన, మరోటి కొత్త పూజా మండపాల వద్ద ఏర్పాటు చేశామన్నారు. దివిస్ ల్యాబ్ వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం రు.80లక్షలతో ఐదు ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి దివిస్ లాబోరేటరీస్ వారు ముందుకొచ్చి, గతంలో రెండు ప్లాంట్లను పూర్తిచేసి భక్తులకు అందుబాటులో వుంచారన్నారు. మరో ప్లాంట్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, వైదిక కమిటీ, దివిస్ లేబ్స్ ప్రతినిథులు బి కిషోర్ కుమార్, సిహెచ్ శ్రీనివాసులు, ఎస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ఇఓ వికె శీనా నాయక్ శుక్రవారం పరిశీలించారు. హైవే రోడ్డు వద్ద కొత్తగా ఖాళీ చేసిన స్థలంలో నిర్మాణంలో వున్న భవనంలో సమాచార కేంద్రం, వృద్దులకు విశ్రాంతి మందిరం ఏర్పాటు చేయాలన్నారు. అక్కడినుండి వృద్దులను దుర్గమ్మ ఆలయానికి బ్యాటరీ వాహనాల ద్వారా తీసుకురావాలన్నారు. అన్నదాన భవనం, లడ్డూపోటు లను ఇఓ పరిశీలించి, ప్రసాదం నాణ్యత, పంపిణీ లో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఎఇఓ వాసుకు ఆదేశాలిచ్చారు. కొత్త భవనాల్లో అన్నదానం, ప్రసాదం పోటు లలో మురుగునీటి వ్యవస్తను పరిశీలించారు. పరిశుభ్రతలో లోపం వుండరాదన్నారు. కనకదుర్గానగర్లో ప్రసాద విక్రయ కేంద్రాలను పరిశీలించి భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త బిల్డింగ్‌లో అన్నదానం ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అన్నదాన విభాగ ఏఇఓ బివి రెడ్డికి ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇఓతో పాటు ఇంజనీర్2 పి రాంబాబు, ఇతర డిఇ, ఏఇ, అదికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని ఏపి, తెలంగాణ ఇన్‌కంటాక్స్ కమీషనర్ ఎం అనిల్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ వికె శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



## జీవితమంతా నా గురువు సిఎం చంద్రబాబు :మంత్రి నారా లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** జీవితమంతా తనకు గురువు అని సీఎం చంద్రబాబు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. సీఎం చంద్రబాబు చేసిన తొలి సంతకం మెగా డీఎస్సీ అని ఆయన గుర్తు చేశారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిగా ఆయన పాల్గొన్నారు. టీచర్ల అందరిని చూసినప్పుడు స్కూల్ డేస్ గుర్తుకు వస్తున్నాయని పేర్కొన్నారు. తనది బ్యాక్ బెంచ్.. గోడ బ్యాచ్ అయినా తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి వెళ్లానని.. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను లోకేశ్ గుర్తుకు తెచ్చుకున్నారు. ఇంటర్ మీడియట్‌కు వచ్చినప్పుడు మంత్రి నారాయణ తనకు బ్రిడ్జి కోర్సు నేర్పించారని మంత్రి లోకేశ్ తెలిపారు. రాజ్‌రెడ్డి తనను గైడ్ చేశారని చెప్పారు. ఫీల్డ్‌లో మంచిగా పనిచేస్తున్న ఉపాధ్యాయులతో వారానికి ఒకరితో కుర్చోని మాట్లాడినట్లు పేర్కొన్నారు. ప్రైవేటు స్కూల్ లలో బ్యాగులు, పుస్తకాలకు డబ్బులు ఖర్చు చేయాలని అన్నారు. అదే ప్రభుత్వ పాఠశాలలో అన్ని ప్రభుత్వమే అందిస్తుందని స్పష్టం చేశారు. కొన్ని పాఠశాలల్లో అడ్మిషన్లు అయిపోయాయి.. అనే బోర్డులు కనిపించాయని హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు ఎక్కడ వెనుకబడి ఉన్నరో తెలుసుకునేలా రిపోర్టు కార్డు రూపోందించి ఇచ్చామని వివరించారు. మంత్రిత్వ శాఖల విషయంలో విద్యాశాఖ వద్దు.. అని ఐటీ, ఇండస్ట్రీస్, ఎనర్జీ వంటివి తీసుకోవాలని సూచించారని పేర్కొన్నారు. కానీ తను విద్యా శాఖ కావాలని తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో అనేకమార్లు కూర్చుని సంస్కరణలు తెచ్చామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇక రాబోయే నాలుగు సంవత్సరాలు సంస్కరణలు ఉండవని స్పష్టం చేశారు. లీప్ మోడల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రైమరీ స్కూళ్లలో 33 శాతం వన్ క్లాస్ వన్ టీచర్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# వైభవోపేతంగా మొహమ్మద్ ప్రవక్త 1500ల వసంతోత్సవం

## - ఆనందోత్సాహాలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 5,ప్రభాతవార్త** మహమ్మద్ ప్రవక్త 1500ల జయంతి ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఆనందోత్సాహాలతో, అంరగంగ వైభవంగా ఘనంగా జరిగాయి. గుంతకల్లు రైల్వే ప్రాంతాల్లోని మిస్కినాబాద్, రైల్వే స్టేషన్ రోడ్డులోని జామియా మసీదులతో పాటు రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాలలో గురువారం సంధ్యా సమయం నుండి శుక్రవారం సాయంత్రం సంధ్యా సమయం వరకు ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో అత్యంత ప్రధానమైన, కీలకమైన మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశాన్ని ముస్లింలు భక్తిశ్రద్దలతో ఆనందోత్సహాలతో తిలకించారు. ఈ సందర్భంగా ఆయా మసీదులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. స్థానిక మిస్కినాబాద్‌లోని హజరత్ సయ్యద్ గులాం షా ఖాద్రి బాబా దర్గా షరీఫ్ నుంచి ప్రధాన మార్గాల మీదుగా హజరత్ సయ్యద్ అలీ అక్బర్ ఉరఫ్ మస్తాన్‌వలీ బాబా దర్గా షరీఫ్ వరకు వేలాది మందితో భారీగా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పవిత్రమైన మక్కా, కాబతుల్లా,మదీనా,అజ్మీర్ దర్గా షరీఫ్ తదితర నమూనాలతో రూపొందించిన ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణ ఖాజీలు రజాక్ ఖాద్రీ అబ్దుల్ సత్తార్ లతీఫీ, అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు సయ్యద్ జాఫర్,కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలు అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులను, ప్రధాన రోడ్లను విద్యుత్ దీపాలతో వివిధ రకాల నమూనాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్‌పి శ్రీనివాసులు ఆద్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎపి, తెలంగాణలో మారుతి సుజుకి కొత్త ఎస్‌వియు విక్టోరియస్ ఆవిష్కరణ



**హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** :మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ (ఎంఎస్‌ఐఎల్) తన కొత్త ఎస్‌యువి విక్టోరియస్‌ను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల కోసం హైదరాబాద్‌లోని ఒకహోటల్‌లో గ్రాండ్ రీజినల్ అన్‌వీలింగ్ చేసింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల నేతలు, ఫైనాన్షియర్లు, లీజింగ్ భాగస్వాములు, అలాగే డీలర్ ప్రతినిధులు హాజరయ్యారు. అందరి సమక్షంలో ఈ కార్యక్రమం గాట్ ఇట్ ఆల్ ఎస్‌యువిగా నిలిచే కొత్త విక్టోరియస్ ఆవిష్కరణ జరిగింది. కార్పొరేట్స్, ఫైనాన్షియర్లు, డీలర్ భాగస్వాములకు ప్రత్యేక ప్రదర్శన చేశారు. విక్టోరియస్ కోసం ఏపి, తెలంగాణ మార్కెట్లలో ఉన్న భారీ ఆసక్తి ఉత్సాహం ప్రతిబింబించిన సందర్భంగా నిలువనుంది. భారతదేశంలో ఎస్‌యువి అనుభవాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లడానికి విక్టోరియస్ ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. 8స్పీకర్ ప్రీమియం ఇన్ఫినిటీ బై హామాన్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ తో డాల్బీ ఆల్టోమోనస్ 5.1 థియేటర్ ఆన్ వీల్స్ అనుభవం, 10.1 స్మార్ట్ ప్లే ప్రొ ఎక్స్ టచ్ స్క్రీన్, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టం, జెశ్చర్ కంట్రోల్ పవర్డ్ టెయిల్‌గేట్, 64కలర్ అంబియెంట్ లైటింగ్ - అదనపు సౌకర్యంగా ఉంది.

అధునాతన సేఫ్టీ ఫీచర్లు - లెవెల్ 2 ఏడిఏఎస్, 6 ఎయిర్‌బ్యాగ్‌లు, హెచ్‌డీ 360 వ్యూ కెమెరా బహుళ పవర్‌ట్రైన్ ఆప్షన్లు - స్ట్రాంగ్ హైబ్రిడ్ ఈవి నిజు మోడ్‌తో, పెట్రోల, ఎస్ సిఎన్‌జి టెక్నాలజీతో అందుబాటులో ఉండనుంది.

# వరుస సెలవులతో భారీగా పెరిగిన భక్తులు

## - వెంకన్న దర్శనానికి 26గంటలు

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులకు ముందే వరుసగా మూడురోజులు సెలవులు రావడం...వారాంతం కావడంతో శుక్రవారం ఉదయానికే తిరుమల భక్తజనసంద్రంగా మారింది. గోవిందుని దర్శనానికి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్ లలోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల రెండు కిలోమీటర్ల క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 26గంటలు సమయం పైగానే పడుతోంది. టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు 10గంటలు దర్శనం సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఎనిమిదిగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు 43వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

# కాఫీ రైతుల సహకారంతో కాఫీ బెర్రీ బోరర్‌నిర్మూలించవచ్చు

**కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలిడ్వామా ప్రాజెక్ట్ అధికారి డా. విద్యాసాగర్**

పాడేరు / అరుకువేలి, సెప్టెంబర్ 05: కాఫీ రైతుల సహకారంతో కాఫీ బెర్రీ బోరర్ నిర్మూలించవచ్చు, కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని డ్వామా ప్రాజెక్ట్ అధికారి డా. విద్యాసాగర్ అన్నారు.డ్వామా ప్రాజెక్టు అధికారి శుక్రవారం అరకువ్యాలీ మండలం పాకనకుడ్డి గ్రామంలో కాఫీ బెర్రీ బోరర్ సోకి నష్టపోయిన కాఫీ రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ చినలబుడు గ్రామపంచాయతీ పకనకుడి 29 ఎకరాలు, మలివలస 29 ఎకరాలు, మలసింగారం 07 ఎకరాలు, చినలబుడు 05 ఎకరాలు, తురాయికీయిడ 02 ఎకరాలకు సోకినట్లు గుర్తించడం జరిగిందన్నారు. కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, కాఫీ బెర్రీ బోరర్ సోకిన ప్రాంతం నుండి ఎంత వరకు ఇన్ఫెక్షన్ ఏరియా గుర్తించి జోన్ ల వారిగా రెడ్, ఎల్లో, బ్లూ ఫ్లాగ్స్ ఏర్పాటు చేసి జోన్ ల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాఫీ ఫీల్డ్ ఫంక్షనరీ సూచనల మేరకు కాఫీ బోర్డు కెజి కాఫీ కి రూ.50/ నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని, అలాగే పూడ్చిపెట్టే ఖర్చు మరియు ఇతర ప్రయోజనాల కోసం ఎకరానికి రూ.5,000/ చెల్లించడం జరుగుతుందన్నారు. కాఫీ తోటకి పట్టిన పురుగుని నాశనం చేయాలన్నారు. లేకపోతే కాఫీ ఉత్పత్తి తగ్గుతుందన్నారు. కాఫీ పంటలో వచ్చిన పంటను తీసి వేడినీటిలో ఉడకబెట్టి దానిని మట్టిఖిలో పూడ్చాలన్నారు. లేకపోతే ఆ పురుగు విస్తరించి మరింత నష్టాన్ని కలిగిస్తుందన్నారు. నష్టపోయిన రైతులు ఎవరూ కలత చెందవద్దని నష్టపరివారం ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కాఫీ బోర్డు సహాయసంచాలకులు బొంజుబాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకంతో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన వైఎస్ఆర్

## - బిపిపి విధానంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ దుర్మార్గం : వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** ఆరోగ్యశ్రీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చి దేశానికే రోల్ మోడల్‌గా పథకాన్ని అందించారని వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడానికి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొస్తే ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఆ పథకానికి మెరుగులు దిద్దడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యకు పెద్ద పీట వేస్తూ 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. వైసిపి హయాంలోనే ఐదు కళాశాలలను ప్రారంభించి 750 ఎంబిబిఎస్ సీట్లను అందుబాటులోకి తెచ్చారన్నారు. అయితే ప్రైవేట్ మెడికల్ కళాశాలలను తమ అనునాయిలకు కట్టబెట్టేందుకు క్యాబినెట్‌లో 10 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికిఇ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ప్రతిసారి ప్రైవేట్ పరానికే ప్రాధాన్యత ఇస్తుంటారని విమర్శించారు. మెడికల్ క ళాశాలను ప్రైవేట్ పరం చేస్తే పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని లేని పక్షంలో ప్రజా సంఘాలు, ఇతర పార్టీలతోకలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదే విధంగా రైతుల విషయంలో సైతం చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గ కరంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత ఏడాది ఖరీఫ్, రబి సీజన్‌లలో అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతిన్నా ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి అందించలేదని విమర్శించారు. కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో విత్తనం నుంచి ఎరువుల వరకు రైతులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నించినా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, పత్రికల్లో కథనాలు వచ్చినా ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బెదిరిస్తారా అని ఆయన ప్రశ్నించారు. యూరియాను డిస్ట్రి బ్యూటర్లే అధికారులు, ప్రజా ప్రతినిధుల అండతో బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శించారు. నేడు చిన్న వ్యాపారులపై విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారని బ్లాక్ మార్కెట్‌కు తరలించిన డిస్ట్రిబ్యూటర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అన్నదాత పట్ల ప్రకృతి చిన్న చూపు చూస్తే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. హెచ్‌ఎల్‌సికి నీరు వస్తున్నా నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు విడుదల చేయడం లేదని ఆయన విమర్శించారు. తక్షణమే నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల పట్ల కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్‌సి ఆధ్వర్యంలో అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో 9వ తేది ర్యాలీలు చేపట్టి ఆర్డిఓలకు వినతిపత్రాలు అందించడం జరుగుతుందన్నారు.

అనంతరం నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీని కొనసాగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డిఉన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్‌షాకు ఆర్డిటి విషయంలో వినతిపత్రం సమర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** ంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌టిఎ ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీ మద్దతు ఉందా లేదా అన్నది అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోంది. బిజెపికి, తెలుగుదేశం పార్టీకి కొండంత అండగా నిలబడుతోంది ఈ నేపథ్యంలో కరువులకు నిలయమై అత్యంత వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపుబడిన అనంతపురం జిల్లాలో దశాబ్దాల కాలం నుంచి ఎన్నో సేవలు అందిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎందుకు మిన్నకుండి పోయింది..? నెల రోజుల క్రితం ఢిల్లీకి వెళ్లి ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు కేంద్రాన్ని మొరపెట్టుకున్నా.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసినా ఇంతవరకు అతీగతి కనిపించడం లేదు. వారం రోజుల్లోపు తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారని ఆగస్టు మొదటి వారంలో ఢిల్లీకి వెళ్లిన ఎమ్మెల్యేలు, ఎంపిలు చెబుతూ వచ్చారు. ఇంత వరకు ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వస్తాయా లేదా రాబోయే కాలంలో ఆర్డిటి తన కార్యకలాపాలను శ్రీలంక, తదితర దేశాలకు తరలి పోవాల్సిందేనా అని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా అనంతపురం నగరంలో రాష్ట్ర స్థాయి బహిరంగ సభను లక్షలాది మందితో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు గత వారం రోజులుగా అనంతపురంలోనే తిష్ట వేసి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారాలోకేష్ లాంటి అతిరథ మహారథులు ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి ముఖ్య ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సభలో సూపర్‌సిక్స్ హామీలకు సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని ప్రజలకు చాటి చెప్పేందుకు కూటమి ప్రభుత్వం అనంతపురం బహిరంగ సభ వేదిక ద్వారా ప్రజలకు వివరించబోతోంది. ఈ నేపథ్యంలో నాలుగైదు దశాబ్దాల కాలం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేసిందని, ప్రస్తుతం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను నిలుపుదల చేయడం వల్ల విదేశాల నుంచి ప్రతియేటా వచ్చే 350 నుంచి 500 కోట్ల రూపాయలు నిధులు ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం చొరవతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను ఇప్పించామని అనంతపురంలో ఈ నెల 10వ తేదిన జరిగే బహిరంగ సభలో కూటమి ప్రభుత్వ ముఖ్యులు ప్రకటించబోతున్నారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను నిలుపుదల చేసిన నేపథ్యంలో కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం ఒక ఎత్తు అయితే, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు చొరవ తీసుకుని, కేంద్ర హోం శాఖ మంత్రి.



# కవిత విషయంలో ఆచితూచి అడుగులేస్తున్న బిఆర్ఎస్ అధినాయకత్వం

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ గణపతి హోమం కెసిఆర్ మా బాస్ : మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** భారత రాష్ట్రసమితి (బిఆర్ఎస్) నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేశాక కూడా బిఆర్ఎస్ నాయకత్వంపై విమర్శల దాడులు కొనసాగిస్తున్నప్పటికీ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు, మాజీఎంపి సంతోష్‌రావు ఎలాంటి ప్రతి విమ ర్శలు చేయకుండా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. లండన్ పర్యటనలో ఉన్న హరీశ్‌రావును.. కవిత వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించాలని కోరినా ఆయన నిరాకరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన ట్విట్టర్ హ్యాండిల్ నుంచి కారు గుర్తును, కెసిఆర్ పక్కన తాను కూర్చొని ఉన్న ఫొటోను తొలగించారు. బయోలో ఇంతకు ముందు ఎమ్మెల్సీ ఉండగా దానిని సైతం తొలగించారు. మాజీ ఎంపి తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలుగా మాత్రమే పెట్టుకొన్నారు. కెసిఆర్ కుటుంబం మౌనంగా ఉన్నప్పటికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు మీడియా సమావేశం వేదికగా కవిత వైఖరిని తప్పుపడుతున్నారు. ఇరువైపులా సోషల్ మీడియా బృందాలు ఆసక్తికరమైన పోస్టులు చేస్తూ బిఆర్ఎస్ రాజకీయాలపై ఉత్కంఠత కలిగిస్తున్నారు. కవిత తన కూతురు పుట్టిరోజు సందర్భంగా ఇంట్లోనే పూజలు చేసి కేక్ కట్‌చేశారు. ఆనవాయితీగా జూబ్లిహిల్స్ పెద్దమ్మగుడిలో పూజలు నిర్వహించాల్సి ఉండగా ఈ యేడు గుడికి పోనట్లు తెలిసింది. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవెల్లిలోని తన వ్యవసాయక్షేత్రంలో గణపతిహోమం చేశారు. గత ఐదురోజులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిరామరావు, మాజీ మంత్రలు ప్రశాంత్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి ఇతర నాయకులు అక్కడే ఉన్నారు. తెలంగాణజాగృతి నాయకులు కూడా కవితను విబేధిస్తూ విమర్శలు చేస్తున్నారు.

కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఏకంగా ప్రెస్‌మీట్‌లో కవితకు మతిభ్రమించిందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటిస్తున్న హరీష్‌రావు అక్కడి బిఆర్ఎస్ నేతలతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఆటుపోట్లు కొత్తేమి కాదన్నారు. కేసులకు భయపడని చరిత్ర గులాబి శ్రేణులదని, బిఆర్ఎస్‌కు ఎప్పటికైనా సుప్రీం కెసిఆర్ అని తెలిపారు. పార్టీలో సొంత నిర్ణయాలు ఉండవని కలిసికట్టుగానే నిర్ణయాలు తీసుకొని పనిచేయడం ప్రజాసేవచేడం కెసిఆర్ తమకు నేర్పారని ఆయనతెలిపారు. రేవంత్ ప్రభుత్వం ఎంక్వైరీలతో డైవర్షన్ రాజకీయాలతో పాలనను గాలికి వదిలేసిందని అన్నారు. హరీష్‌రావు కాళేశ్వరంలో అవినీతికి పాల్పడ్డారని తమ కుటుంబాన్ని చీల్చడానికి కుట్రలు చేశారని ఆరోపించడంతోపాటు ఫ్లైట్‌లో రేవంత్ కాళ్లు హరీష్ పట్టుకొన్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మీడియా ప్రశ్నించినా ఆయన ఇండియాకు వెళ్లాక మాట్లాడుతానని చెప్పారు. ఆయన వ్యక్తిగత సిబ్బంది కూడా తరువాత మాట్లా డుతారని మీడియాను బుజ్జగించారు. శనివారం హైదరాబాద్‌కు రాగానే నేరుగా ఎర్ర వెల్లి ఫామ్‌హౌజ్‌కు వెళ్లి కెసిఆర్‌తో సమావేశం కాబోతుండటంతో ఉత్కంఠత నెల కొంది. కాళేశ్వరం మూడు పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వంపై ఆయన లండన్‌లో విరుచుకుపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయడం లేదని, హైడ్రా వల్ల నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో రియల్‌ఎస్టేట్ కుప్ప కూలిందని అన్నారు. తెలంగాణకు ఎన్నారైలు పెట్టుబడి పెట్టేందుకు వెనుకాడు తున్నారని ఆయన ఆవేదన చెందారు. తెలం గాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని రాసిపెట్టుకోండని కామెంట్ చేశారు. రేవంత్‌రెడ్డి పాలన చూశాక ప్రజలకు కెసిఆర్ విలువ ఏంటో తెలిసిందని అన్నారు. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా రాజ్యమేలుతోందని తెలంగాణలో కాంగ్రెస్ వెనుకబడి పోతున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

6-9pg 9.qxd:6-9pg 9.qxd 1/1/02 5:59 AM Page 1



# ఆమె కొలువుదీర్చిన విగ్రహాలు



**చుట్టూ గణపతి నవరాత్రుల కోలాహలం! పోటాపోటీగా కొలువుదీర్చిన విగ్రహాలు... చూపరులకు కనుల పండగే. కానీ వాటిని తీర్చడం వెనక ఎంతోమంది శ్రమ దాగుంటుంది. వారిలో ప్రత్యేకంగా నిలుస్తూ కితాబులు అందుకుంటోంది దీపిక పాల్!**

విగ్రహాల తయారీలో మహిళలూ కనిపిస్తున్నా ఇదీ పురుషాధిక్య రంగమే. అలాంటిదానిలో తన ఉనికిని చాటుకుంటుంది దీపిక, గువాహటిలో విగ్రహాలు తయారుచేసే ఏకైక మహిళగా ఈమెకు పేరు. కనీసం ఆరునెలల ముందు ఆర్డర్ ఇచ్చి మరీ తయారు చేయించుకుంటారు. ఆమె తీర్చిదిద్దే విగ్రహాలకు అసోంలో అంతటి పేరు వచ్చింది. నాన్న నుంచి ఈ వారసత్వాన్ని అందుకుంది దీపిక ఆయన విగ్రహాలు తయారుచేస్తోంటే మట్టి తీసుకుని సరదాగా ప్రయత్నించడమే. ఆదే తనకు ఉపాధి అవుతుందని అప్పటికి ఆమె కూడా ఊహించి ఉండదు. పెళ్లయ్యేవరకూ దీపిక కూడా సాధారణ అమ్మాయే. తరవాతే కష్టాలు చుట్టుముట్టాయి. ఇద్దరు పిల్లలు పుట్టాక భర్త ఆమెను వదిలేశాడు. అందరూ 'ఎలా బతుకుతుందో' అంటే.. దీపిక తనకు ప్రావీణ్యమున్న విగ్రహాల తయారీనే ఎంచుకుంది. 'మగవాళ్లకే కష్టం. రెండు రోజుల్లో దుకాణం మూసేస్తావ్! పెట్టుబడి దండగే' అన్నారంతా. ఆమె మాత్రం అధైర్యపడలేదు. కాబట్టే 15 ఏళ్లుగా ఈ రంగంలో కొనసాగుతోంది. 'శివశంకర్ శిల్పాలయం' పేరుతో వర్క్‌షాప్ ద్వారా తాను ఉపాధి పొందడమే కాదు, మరికొందరికి జీవితాన్ని కలిగిస్తోంది. 'వినాయకుడు, దుర్గ మాత్రమే కాదు... మరెన్నో శిల్పాలను తీర్చిదిద్దుతాను. మట్టి, వెదురు వంటివాటితో వీటిని తయారుచేస్తాం. ఉదయం మొదలు పెడితే అర్ధరాత్రి వరకూ మా పని కొనసాగు తుంది. ఒక్కో విగ్రహం ఎత్తునుబట్టి రూ.30 వేల నుంచి రూ.70 వేల వరకూ తీసుకుంటాం. నేను మొదలు పెట్టిన తొలిరోజుల్లో అంతా నవ్వినవారే. చుట్టుముట్టిన ఆర్థిక కష్టాలు బోలెడే. నా మీద ఆధారపడ్డ కుటుంబాలకోసం ఎన్ని కష్టాలేదురైనా కొనసాగించా. నాకంటూ గుర్తింపు తెచ్చుకున్నా'నని దీపిక... పనికి చిన్నా పెద్దా ఉండదు. ఎవరిమీదా ఆధారపడకుండా చేస్తే కష్టమేదైనా గొప్పదే అంటుంది. కాబట్టే ఆమె విగ్రహాలకే కాదు... తన పట్టుదల, కష్టాలకు లొంగని తత్వం, తనపై తనకు నమ్మకం... వంటి లక్షణాలకూ సలామ్ కొడతారంతా. □

# జీవనోపాధి కోసం ట్రాక్టర్లను నడిపిస్తూ..

**ఒకప్పుడు అమ్మాయిలు సైకిల్ నేర్చుకుంటానంటేనే నీ వల్ల కాదనేవారు... తర్వాత బైక్ నడుపుతుంటే మగరాయుడంటూ హేళన చేసేవారు.అలాగని చాలామంది మహిళలు అక్కడితఆగిపోలేదు. కాలక్రమంలో కారు, ఆటో, బస్సు... వంటి వాటిమీద దూసుకుపోతున్నారు. అలాంటివారిలో తాళ్లూరు మండలం తురకపాలెం మగువల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సుమారు 20 మంది మహిళలు జీవనోపాధికోసం ట్రాక్టర్లను అవలీలగా నడిపిస్తున్నారు. ..**

అది ప్రకాశం జిల్లాలోని తురకపాలెం, మహిళా సాధికారత అంటే వైట్ కాలర్ ఉద్యోగాల్లోనూ, బోర్డు స్థానాల్లో మాత్రమేకనిపించడం కాదనుకున్నారేమో! ఆ ఊళ్లోకి అడుగు పెట్టగానే ట్రాక్టర్లపై దూసుకెళ్లే మహిళలు చాలామందే కనిపిస్తారు. అలాగని ఒకరో ఇద్దరో అలా సరదాగానేర్చు కుంటున్నారేమో అనుకునేరు. అక్కడ ఇరవైమంది మహిళలు ట్రాక్టర్లు నడపుతున్నారు. అది వారి దినచర్యవాళ్లలో కొందరు వాటిపై పశువులకు మేత కోసుకొస్తుంటే, ఇంకొందరు దుక్కి దున్నడానికి, ఎరువులు తేవడానికి... వెళ్తారు. నిజానికి ఈ దృశ్యం మనకి కొత్తగా అనిపించినా... వాళ్లంతా దాన్ని చాలా సాధారణంగా తీసుకుంటారు. ఎందుకంటే ఈ గ్రామంలో ఎక్కువగా సన్న, చిన్నకారు కుటుంబాలు ఉన్నాయి. వీళ్లంతా వ్యవసాయం, అనుబంధంగా పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారే. భార్యాభర్తలు ఇద్దరూకష్టపడితేనే కానీ, నిలదొక్కుకోలేం అన్న ఆలోచనతో ఒకరిని చూసి మరొకరు స్ఫూర్తిని పొంది ఈ పని చేస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కుమ్మిత నాగమల్లీశ్వరి తొలిసారిగా ట్రాక్టరు నడిపి ఇతరులకు మార్గదర్శకం అయ్యారు. దాదాపు పన్నెండు సంవత్సరాలకు పైగా ఆమె కుటుంబ అవసరాల కోసం ట్రాక్టరు నడుపు తున్నారట. అవసరం ఏ పనైనా నేర్పిస్తుంది. చిన్నప్పటి నుంచీ నాకు బాగా చదువుకోవాలన్న కోరిక. అమ్మానాన్నలు సోము వెంకటరెడ్డి, సుబ్బాయమ్మలు వ్యవసాయం చేసేవారు. వారికి మేం నలుగురం సంతానం, అందులోనూ ముగ్గురం ఆడపిల్లలమే కావడంతో మమ్మల్ని చదివించడంలో నాన్న స్థోమతకు మించిన పనైంది. దాంతో అక్కను, తమ్ముడిని బడిలో చేర్చారు. చెల్లి చిన్నది కావడం, పనులకు సాయంగా ఉంటానని భావించి నన్ను చదివేందుకు ఇష్టపడలేదు. అయినా, నేను పట్టు వదలక ఐదువరకూ చదువుకున్నా. తర్వాత కొనసాగించలేకపోయింది. పొలంలో నాన్నతోపాటు పనికి వెళ్లేదాన్ని. చేదోడు వాదోడుగా. ఉంటున్నానని భావించి ట్రాక్టర్ నడపడం నేర్పించారు. దాంతో అప్పటి నుంచి దాన్ని కొనసాగిస్తున్నా. పెళ్లయ్యాక మావారు వెంకటరెడ్డి అభ్యంతరం పెట్టలేదు. పైగా తను అక్కడ లేకపోయినా నేను పనులు చక్కబెట్టుకునేలా ప్రోత్సహించారు. సాగు లాభసాటి ప్రత్యక్ష పాడిపైనే ఎక్కువగా ఆధారపడుతుంటాం. దాంతో రోజూ దానికి పచ్చగడ్డి కోసుకురావడం, వ్యవసాయపనులు మొదలయ్యాక దమ్ము చేయడం, దుక్కి దున్నడం వంటివన్నీ చేస్తుంటారు. మొదట్లో కొందరు మగ రాయుడిలా ఏర్పాటు చేస్తున్నారు అంటూ వెనక గుసగు సలాడు. తర్వాత్తర్వాత అవసరాన్ని గుర్తించి మరి కొందరు ఆడవాళ్లు నన్ను స్ఫూర్తిగా తీసుకుని నేర్చుకోవడానికి ముందుకొచ్చారు అంటారామె. అరుణ, కళావతి, అశ్విని, రమణమ్మ, రమాదేవి, పెదనాగమ్మ, మల్లీశ్వరి, రాజేశ్వరి, మనీషారెడ్డి, పూజిత, రమాదేవి.. ఇలా సుమారు ఇరవైమందికిపైగా స్త్రీలు ట్రాక్టర్లు నడిపేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ పనులు సీజన్‌లో డ్రైవర్లు దొరక్కపోవడం, పశువులకు గడ్డి తీసుకురావాల్సిన సమయంలో ఇంటి యజమాని అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను చూసి తామంతా స్వయంగా ట్రాక్టర్లు నడపడం నేర్చుకున్నామంటారు వీరంతా. మంచి ఆలోచనే కదూ! □







# ఈ ఫ్యాషన్లదే హవా

అమ్మాయిలు కోరుకునేదే కొత్తదనం. అందుకే ఆ ముచ్చట తీర్చేస్తూ అటు అమ్మాయిల్నీ ఇటు అబ్బాయిల్నీ ఆకట్టుకోవడానికి ఈ ఏడాది బోలెడన్ని ఫ్యాషన్లు రంగంలోకి దిగాయి. వాటిల్లో కొన్ని..



**పలాజో..** అమ్మాయిల మనస్సు పలాజో పైకెళ్లింది. కాస్త పాదాలపైకి ఉండే ఈ పలాజోలు అన్ని రకాల కుర్తాలకూ సరిపోయేలా వచ్చాయి.



**స్టైలిష్ కఫ్తాన్... నడెస్సు** ఫంకీగా ఉంటూనే సౌకర్యంగా ఉండాలనుకునేవారి మనసును దోచుకున్న కఫ్తాన్ ఫ్యాన్.



**మెరిసిన లంగా ఓణీ :** ఆడపిల్లల్ని ఆకుట్టుకునే లంగా ఓణీల్లో బోలెడన్ని ఫ్యాషన్లు. అయితే ఒకప్పుడు పట్టుతోనే అలరించిన లంగా ఓణీ. ఈ ఏడు మెరుపుల దోలా సిల్క్ క్లాత్‌తో మార్కెట్లోకి వచ్చింది. రంగురంగుల్లో పిఛ్‌వాయి నుంచి కలంకారి వరకూ ఎన్నెన్నో ప్రింట్ల డిజైన్లతో సరికొత్తగా కనువిందు చేస్తుంది.



**చిల్లుల జాకెట్ :** బ్లౌజుల్లో ఎన్ని రకాలొచ్చినా.. ఆడవాళ్లు అస్సలు సంతృప్తి చెందరు. అందుకే మరి ఎప్పటికప్పుడు జాకెట్లలో కొత్తకొత్త ట్రెండ్స్ పుట్టుకొస్తూనే ఉంటాయి. అలా ఈ ఏడాది అతివల కోసం చాలానే వచ్చాయి వాటిల్లో ఒకటి ఈ చిల్లుల బ్లౌజు.

# పులిహోర పౌడర్ ఇంట్లోనే ..

పూజ,వ్రతం, పెళ్లి, పేరంటం.. ఇలా ఎన్నో సందర్భాల్లో పులిహోర తప్పనిసరిగా ఉంటుంది. దీన్ని ఇష్టపడనివాళ్లు దాదాపుగా ఉండరు. చింతపండు పులుసు ఉడికించటానికి ఎక్కువ టైం పడుతుంది. పులిహోర మిక్స్ గనుక ఉందంటే క్షణాల్లో పనైపోతుంది. అది కొనకుండా మనమే చేసుకోవచ్చు.



**కావలసినవి :** యాపిల్ పండంత చింతపండు, అందులో ఎండు బెల్లం, అర కప్పు కొబ్బరి తురుము, 6 చెంచాల ఉప్పు (మీకు తగ్గట్టు కాస్త ఎక్కువ లేదా తక్కువ వేసుకోవచ్చు), 5 చెంచాల నువ్వులు, 15 ఎండుమిరప కాయలు, 4 చెంచాల చొప్పున శనగ, మినప్పప్పులు, జీలకర్ర, ధనియాలు, అరంచా, మిరియాలు, ఆవలు తాలింపు.. 5 చెంచాల పల్లీలు,నువ్వులు, 2 చెంచాల చొప్పున శనగ, మినప్పప్పులు, చెంచ ఆవాలు, చారెడు జీడిపప్పు, పావు కప్పు నూనె, ఆరేడు కరివేపాకు రెబ్బలు తీసుకోవాలి.

**తయారీ:** నువ్వులు, ఎండుమిర్చి, శనగ మినప్పప్పులను విడివిడిగా వేయించాలి. వాటిని తీసి.. ఆవాలు, మెంతులు, మిరియాలు, ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. అన్నీ చల్లారాక కొబ్బరి తురుము, పసుపు, ఇంగువ, జత చేసి గ్రైండ్ చేయాలి. చింతపండు పొడిపొడిలాడేలా దాన్ని కూడా కొంచెం వేయించి.. బెల్లం పొడి, ఉప్పు కలిపి నూరి... పప్పుల మిశ్రమంలో కలపాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. పల్లీలు, ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, జీడిపప్పు, నువ్వులు, కరివేపాకు ఒక్కొక్కటిగా వేయాలి. ఈ తాలింపు చల్లారనిచ్చి. పౌడర్‌లో కలపాలి. దీన్ని తడిలేని గాలిచొరబడని సీసాలో భద్రం చేసుకుంటే వేడి అన్నంలో కలిపి ఎంచక్కా తినొచ్చు. □

# కొత్తిమీర ప్రయోజనం-2..

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

విటమిన్ 'కె' వల్ల గాయాలైనప్పుడు రక్తస్రావాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టడానికి ఉపయోగపడుతుంది. కొత్తిమీరలోని అధిక కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ జింక్ కాపర్ వల్ల దంతాలు, ఎముకలు ఆరోగ్యంగా ఉండి ఎముకల వ్యాధులు, కీళ్ళనొప్పులు, ఆస్టియోఫోరోసిస్ వ్యాధులు రావు. కొత్తిమీరలోని అధిక ఆంటి ఆక్సిడెంట్స్ వల్ల శరీరంలో ఫ్రీరాడికల్స్‌ని తొలగించి కేన్సర్, గుండెజబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా, వృద్ధాప్య చిహ్నాల్ని తగ్గిస్తుంది. బరువు తగ్గుతారు. రక్త నాళాల్ని శుభ్రపరిచి, అడ్డంకుల్ని తొలగించి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గిస్తుంది. ఇది నిద్రలేమి, టెన్షన్, ఆందోళన అలసట, తలనొప్పి, చిరాకును తగ్గించి, ఆంటి డిప్రెసెంట్‌గా పనిచేస్తుంది. వివిధ రకాల కాలుష్యాల వల్ల శరీరంలో కలిగే వివిధ భారీ లోహాల్ని (సీసం, ఆర్సెనిక్, పాదరసం, కాడ్మియం) స్థాయిల్ని తగ్గిస్తుంది. అలాగే కీమోథెరపీ పొగ త్రాగడం వల్ల కలిగే నష్టాల్ని తగ్గిస్తుంది. విషపురుగులు కుట్టిన చోట వాటి విషాన్ని హరిస్తుంది. స్త్రీలలో బహిష్టులోని హెచ్చు తగ్గుల్ని అధిక రక్తస్రావాన్ని, బహిష్టునొప్పి, నడుంనొప్పి, పిఎమ్ఎస్, మూర్ఛల్ని మెన్స్ట్రువల్ క్రాంప్స్‌ని, హార్మోన్ల ఇంబాలెన్స్‌ని తగ్గిస్తుంది. శరీరంలోని ఎంజైమ్‌ల్ని, హార్మోన్లని, స్రావాల్ని ప్రేరేపించడం ద్వారా, బి.పి. షుగర్ సాయిల్ని తగ్గిస్తుంది.

**జాగ్రత్తలు:** కొత్తిమీరను రోజూవారీ ఆహారంలో అధికంగా తింటే కొన్ని దుష్ఫలితాలు ఏర్పడతాయి. కడుపునొప్పి, అతిసారం, ఎలర్జీ, లో బిపి. సృహతప్పడం శ్వాస తక్కువగా తీసుకోవడం, ఛాతీనొప్పి, ఎండవేడిమికి, యువి కిరణాలకి సునితత్వం కల్గుతుంది. ఆపరేషన్స్‌కి ముందు, తర్వాత, నిద్రమత్తు కల్గిస్తుంది. పురుషుల్లో ప్రోస్టేట్ గ్రంధి పనులకి, గర్భిణీ స్త్రీలలో ఎక్కువగా తినకుండా ఉంటేనే మేలు. హోమియోలో కొత్తిమీరతో తయారు చేసిన కొరియాంనరడమ్ సాటైవమ్ మదర్‌టించర్ వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. దీన్ని పిల్లలు, గర్భిణీలు నిరభంతర్యంగా వాడవచ్చు. ఆకలి లేకపోయినను, వికారం, విరేచనాలు, మొలలు, నేకిమిరోగాలు, పంటినొప్పి, కీళ్ళ నొప్పులు, హెర్నియా, మీజిల్స్, బాక్టీరియా ఫంగల్ ఇన్ఫెక్షన్స్‌కి వ్యాధి లక్షణాల్ని బట్టి 3-5 చుక్కలు రోజుకి 2-3 సార్లు చొప్పున వారానికి, నెలకొకసారి వైద్య పర్యవేక్షణలో వాడుకోవచ్చు. కొత్తిమీర ఎక్కువగా తీసుకోవాడం వల్ల కలిగే దుష్ఫలితాలకి విరుగుళ్ళుగా దాల్చినచెక్క, వేయించిన కోడిగ్రుడ్డు తేనె, లవంగాలు తీసుకుంటే సరిపోతుంది. □



# అన్నంతో మేలి ఛాయ

చర్మానికి మేలిమి ఛాయను అందించడంలో బియ్యం కడుగు బాగా పని చేస్తుందనేది తెలిసిన విషయమే. కానీ అన్నంతోనూ ఇది లభిస్తుందని తెలుసా. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ వేసి బ్యూటీ పార్లర్‌లో పొందే గ్లాస్ స్కిన్‌ని పొందవచ్చు. అదెలానో తెలుసుకుందామా..



**పచ్చిపాలతో..** రెండు టేబుల్ స్పూన్ల అన్నాన్ని తీసుకోవాలి. దానికి తగినన్ని పచ్చిపాలు లేదా పెరుగు కలిపి పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా చేసి పావుగంటాగి చల్లని నీటితో శుభ్రం చేస్తే సరి. రైస్‌లో ఉండే అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు ముఖచార్మాన్ని తేమగా చేస్తూ వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు.

**తేనెతో...** రెండు చెంచాల చొప్పున అన్నం, పులియబెట్టిన బియ్యం కడుగు, అరచెంచా చొప్పున తేనె, ఆరెంజ్ తొక్కలపొడి తీసుకుని మిశ్రమం చేసుకోవాలి. దీనినన ముకానికి పట్టించాలి. ఆరిన తర్వాత కడిగితే సరి. పులిసిన బియ్యం నీళ్ల జిడ్డుని తగ్గించి మొటిమలు, వాటి వల్ల ఏర్పడే మచ్చలను దూరం చేస్తాయి. వారానికి కనీసం రెండుసార్లు చేస్తే నిగారింపు మీ సొంతం అవుతుంది.

**కీరాతో..** రెండు చెంచాల మెత్తగా చేసిన అన్నానికి, అదే పరిమాణంలో కీరదోస గుజ్జు కలపాలి. దీన్ని ముఖం, మెడ భాగాలకు పట్టించి పావుగంటాగి కడగాలి. కీరా చర్మ రంధ్రాలను బిగుతుగా చేస్తుంది. విటమిన్- ఐసి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలను తగ్గస్తాయి. అలసిన కళ్లకు ఉపశమనం కలిగించడమే కాకుండా కంటి చుట్టూ నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అదనపు నూనెలను నివారించి చర్మాన్నిహైడ్రేట్ చేసి కాంతిమంతంగా కనిపిస్తుంది.

**క్యారెట్, అన్నం..** చెంచా చొప్పున క్యారెట్ ముక్కలు, అన్నం తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేయాలి. క్యారెట్‌లో ఉండే బీటా కెరోటిన్,విటమిన్ సి ఫెనొలిక్ ఆమ్లాలు చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. ఎండవల్ల ఏర్పడే డార్క్‌స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీరాడికల్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. □

# గణాధిపత్యం !

వినాయక చవితిని పిల్లలచేత తప్పనిసరిగా ఎందుకు చేయించుకోవాలి అనే సందేహం కొందరికి వస్తుంటుంది. అందుకో స్పష్టమైన ఉదాహరణ.. గణాధిపత్యం ఎవరికి ఇవ్వాలనే విషయంలో పరమేశ్వరుడు పెట్టిన పరీక్షలో వినాయకుడే గెలిచాడు. కుమారస్వామి, విఘ్నేశ్వరుల్లో భూమండలాన్ని ముందుగా ఎవరు చుట్టి వస్తే వారికే గణాధిపత్యమన్నది శివయ్య మాట. కుమారస్వామి వద్ద వేగంగా ప్రయాణించే నెమలి వాహనం ఉంది. కానీ గణపయ్యకు కదిలేందుకు ఇబ్బందిగా ఉండే పెద్ద బొజ్జ.. దానికి తోడు చిట్టెలుక వాహనం. ఈ క్లిష్ట పరీక్షకు కుంగి పోలేదు ఉండ్రాళ్లయ్య. ఎంతో ధైర్యంగా, స్థైర్యంగా ఉన్నాడు. ధర్మమే అన్నీ సమకూర్చి పెడుతుందని ముందడుగు వేశాడు. తనయుడిగా తన లక్ష్యం ఒక్కటే. అమ్మానాన్న లను పూజించాలి, గౌరవించాలి. ఆ కర్తవ్యనిర్వహణతో కూడిన ధర్మాన్నే ఆయన ఆచరించాడు. తల్లిదండ్రులకు ప్రదక్షిణలు చేశాడు.. భూమండలాన్ని చుట్టిన ఫలితాన్ని వెనువెంటనే పొందాడు. ప్రతి తీర్థాన్నీ, క్షేత్రాన్నీ షణ్ముఖుడి కంటే ముందు చేరాడు. గణాధిపత్యానికి అర్హత సాధించాడు. తల్లిదండ్రులను గౌరవిస్తే జీవితానికి కావలసిన అన్నీ సులభ సాధ్యాలవుతాయన్న ధర్మ సూక్ష్మాన్ని వినాయకుడు ఇక్కడ అందించాడు. అంతే కాదు గజాననుడిగా మారేందుకు ముందు అమ్మ మాటను పాటించటం ధర్మమని నిర్ణయించుకుని వాకిట్లోనే శివయ్యను ఆపాడు. నలుగుపిండితో బొమ్మను చేసే ప్రాణం పోసింది. పార్వతి స్నానానికి వెళ్తూ. ఎవరినీ లోపలికి రానివ్వోద్దని గడపలో కాపలాగా ఉంచింది. పరమేశ్వరుడొచ్చి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశాడు. అమ్మ ఇచ్చిన ఆజ్ఞను పాటించటం తన ధర్మమని శివయ్యను లోపలికి పంపలేదు. గణపయ్యకు శిరచ్ఛేదమయ్యింది. కానీ ధర్మాన్ని పాటించిన కారణంగా గజాననత్వం సిద్ధించింది. □

ఆధ్యాత్మికం

# ప్రత్యేకమైన స్థలం అవసరం

**బాగా చదువుకొమ్మని పిల్లలకు చెబుతాం కానీ.. ఇంట్లో అందుకు తగ్గ వాతావరణం ఉందా అని ఎప్పుడైనా గమనించారా? ప్రత్యేకించి వాళ్లకంటూ ఓ స్థలం లేకపోతే చదువుపై ఏకాగ్రత ఎలా పెంచుకుంటారు**



పిల్లల చదువుకొనే చోటే కదా ఎక్కడో అక్కడ కాస్త జాగా ఉంటే చాలు అనుకోవద్దు. పిల్లలు చదువుకొనే స్థలం. వంటగది పక్కన, బాత్‌రూమ్, బెడ్ రూమ్‌లకు దూరంగా ఉండేట్టు చూడండి. అలాగే మెట్ల పక్కన కూడా వద్దు. ఎందుకంటే ఆ శబ్దాలకి చదువుపై మనసు పెట్టలేరు. అలాగే స్టడీ రూమ్‌ని గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేచోట ఏర్పాటు చేసుకోవాలి. స్టడీ టేబుల్ దీర్ఘ చతురస్రాకారంలో సౌకర్యంగా ఉండేట్టు చూసుకోవాలి. అలానే గదిగోడలు ఆకుపచ్చ, నీలం, పసుపు, తెలుపురంగుల్లో ఉంటే మంచిది. ఈ రంగులు ఏకాగ్రతను పెంచుతాయి. పిల్లలను చురుగ్గా ఉంచుతాయి. ఎరుపు, నలుపు వంటి రంగులైతే.. పిల్లల జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపిస్తాయి. పిల్లల గదిలో వాళ్లకు ఇష్టమైన రోల్‌మోడల్స్, మ్యాప్స్, గడియారం వంటివి పెడితే ఇవన్నీ వారికి కొంత జ్ఞానం, సమయపాలన, క్రమశిక్షణ దిశగా నడిపిస్తాయి. టివి, మ్యూజిక్ సిస్టమ్, అద్దాలు ఏర్పాటు చేయొద్దు.ఇవి వాళ్ల దృష్టిని పక్కకు మళ్లిస్తాయి. చిన్న కుండీలో మనీప్లాంట్ వంటి మొక్కల్ని పెంచితే పిల్లలు చదివే వాతావరణం ఆహ్లాదంగానూ, ఆరోగ్యవంతంగానూ ఉంటుంది. □

06-09pg10.qxd:06-09pg10.qxd 1/1/02 5:54 AM Page 1



# ఆసియా కప్‌లో.. భారత్‌దే ఆధిపత్యం

## టైటిల్ అందించిన కెప్టెన్లు


సునీల్ గవాస్కర్


దిలీప్ వెంగసర్కర్


అజారుద్దీన్


ఎంఎస్ ధోనీ


రోహిత్ శర్మ

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ ప్రారంభమైనప్పటి నుంచి భారత జట్టుదే ఎక్కువ ఆధిపత్యం. ఇప్పటివరకు జరిగిన 16 ఎడిషన్లలో భారత్ అత్యధికంగా 8 సార్లు టైటిల్ గెలుచుకుంది. ప్రతి టైమ్ లైన్‌లో ప్రతి కెప్టెన్ తనదైన శైలితో జట్టుని గెలిపించడం భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం. అలా ఆసియా కప్‌లో ఇప్పటివరకు భారత్‌కు 5 కెప్టెన్లు టైటిల్ అందించారు. 1984లో జరిగిన తొలి ఆసియా కప్‌లో భారత్‌కు సునీల్ గావస్కర్ నాయకత్వం వహించాడు. అప్పట్లో కేవలం మూడు జట్లే భారత్, పాకిస్థాన్, శ్రీలంక పాల్గొన్నాయి. గావస్కర్ కెప్టెన్సీలో భారత్ పాకిస్థాన్‌పై 54 పరుగుల తేడాతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. మొదటి కెప్టెన్‌గా ఆసియా కప్ ట్రోఫీని లిఫ్ట్ చేసిన గర్వకారణం ఆయనకే దక్కింది. అలాగే 1988 ఆసియా కప్‌లో భారత్ రెండోసారి విజేతగా నిలిచింది.
ఈసారి దిలీప్ వెంగసర్కర్ కెప్టెన్సీ వహించారు. శ్రీలంక, పాకిస్థాన్‌వంటి జట్లతో పోటీపడుతూ జట్టుని సమర్థవంతంగా నడిపించాడు. ఇక 1990/91, 1995లో భారత్ 2 సార్లు ఆసియా కప్ గెలుచుకుంది. ఈ రెండు విజయాలకు కెప్టెన్‌గా అజారుద్దీన్ ఉన్నారు. ప్రత్యేకంగా 1995లో జరిగిన ఫైనల్లో ఆయన 90 పరుగులు నాటౌట్‌గా చేసి జట్టుని విజేతగా నిలిపారు. భారత క్రికెట్‌లో మోస్ట్ సక్సెస్ ఫుల్ కెప్టెన్లలో ధోనీ ఒకడు. 2010లో శ్రీలంకపై భారత్ విజయం సాధించి ఆసియా కప్ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తర్వాత 2016లో జరిగిన ఫైనల్లో బంగ్లాదేశ్‌పై గెలిచి మరోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈసారి మ్యాచ్ టి20 ఫార్మాట్‌లో జరిగింది. అందుకే ధోనీ ఒడిఐ, టి20 రెండు ఫార్మాట్లలో ఆసియా కప్ గెలిపించిన ఏకైక భారతకెప్టెన్‌గా చరిత్రలో నిలిచాడు. కాగా 2018లో బంగ్లాదేశ్‌పై ఉత్కంఠ భరితమైనఫైనల్లో భారత్‌గెలిచి టైటిల్ సాధించింది. ఆ సమయంలో కెప్టెన్‌గా రోహిత్ శర్మ జట్టుని ముందుండినడిపాడు. 2023లో శ్రీలంకపై ఫైనల్లో విజయం సాధించినప్పుడు మాత్రం పూర్తి అధికారిక కెప్టెన్‌గా ట్రోఫీ లిఫ్ట్ చేశారు. ఆ ఫైనల్లో భారత్ అద్భుత ప్రదర్శనతో శ్రీలంకని కేవలం 50 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ స్వల్పలక్ష్యాన్ని టీమ్ ఇండియా 6.1ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఇది ఆసియా కప్ చరిత్రలోనే ఒక రికార్డు విజయంగా నిలిచింది.



# మహిళల హాకీ ఆసియా కప్.. భారత్ చేతిలో థాయిలాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025, ప్రారంభ మ్యాచ్‌లో భారత మహిళలు థాయిలాండ్‌పై ఆధిపత్యం సంపాదించారు. చైనాలో శుక్రవారం జరిగిన ఈ తొలి మ్యాచ్‌లో భారత్ థాయిలాండ్‌ను 11-0 తేడాతో ఓడించింది. బ్యూటీ డంగ్ డంగ్, ఉదిత చెరో రెండు గోల్స్ చేశారు. పూల్ బి మ్యాచ్‌లో భారత్ తరఫున ముంతాజ్ ఖాన్ (7 నిముషం, 49 నిముషం), ఉదిత (30, 52), బ్యూటీ డంగ్ డంగ్ (45, 54) రెండేసి గోల్స్ చేయగా, సంగీతా కుమారి (10), నవనీత్ కౌర్ (16వ నిముషం), లాల్‌రెమ్సియామి (18), షర్మిలా దేవి (57)తో పాటు డిదాసో (57) స్కోర్ చేశారు. తొలి క్వార్టర్‌లో ముంతాజ్ ఖాన్ (7), సంగీతా కుమారి (10) చేసిన 2 ఫీల్డ్ గోల్స్‌తో భారత్ ఆరంభంలోనే తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. 2వ క్వార్టర్‌లో భారత్ తన దాడి తీవ్రతను మరింత పెంచుకుని మరో 3 గోల్స్‌తో తమ ప్రయోజనాన్ని విస్తరించుకుంది. అనుభవజ్ఞులైన ఫార్వర్డ్ నవనీత్ కౌర్ (16) మరియు మిడ్‌ఫీల్డర్ లాల్రెమ్సియామి (18) వరుసగా 2 ఫీల్డ్ గోల్స్ చేశారు. ఆ తర్వాత ఉదిత (30) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి మొదటి అర్ధభాగాన్ని బలంగా ముగించారు. రెండవ అర్ధభాగం కూడా ఇదే ధోరణిని అనుసరించింది. భారత్ థాయిలాండ్ సర్కిల్‌లో నిరంతరం దాడులకు పాల్పడి మూడవ క్వార్టర్‌లో 4 పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. దీని ద్వారా బ్యూటీ డంగ్ డంగ్ (45) 45వ నిమిషంలో తన మొదటి గోల్ చేసింది. మ్యాచ్ చివరి క్వార్టర్‌లో భారత్ వరుసగా 5 గోల్స్ చేసి తొలి మ్యాచ్‌లో భారీ విజయాన్ని నమోదుచేసింది. ముంతాజ్ ఖాన్ (49), ఉదిత (52), షర్మిలా దేవి (57) పెనాల్టీ కార్నర్‌ల ద్వారా గోల్స్ చేయగా, బ్యూటీ డంగ్ డంగ్ (54) మరియు రుతుజా దాదాసో పిసల్ (60) తమ జట్టు తరపున ఫీల్డ్ గోల్స్‌చేశారు. భారత్ తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 6, శనివారం జపాన్‌తో తలపడుతుంది.

# పసికూనపై పాక్ ప్రతాపం.. యుఎఇపై 31 పరుగుల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** ముక్కోణపు టీ20 సిరీస్‌లో పాకిస్థాన్ ఫైనల్‌కు చేరింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)తో షార్జా వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 31 పరుగుల తేడాతో గెలుపొందింది. దీంతో ఈ ట్రై సిరీస్‌లో పాక్‌కు ఇది మూడో విజయం. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లో 5 వికెట్లు నష్టానికి 171 పరుగులు చేసింది. ఓపెనర్లు షాహిబ్‌జాదా ఫర్హాన్ (16), నయిమ్ ఆయుబ్ (11) విఫలం కాగా, వన్‌డౌన్ బ్యాటర్ జమాన్ అద్భుత అర్ధ శతకంతో ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ 44 బంతులు ఎదుర్కొని 10 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 77 పరుగులతో ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. ఫఖర్ జమాన్‌కు తోడుగా మహ్మద్ నవాజ్ (27 బంతుల్లో 37 నాటౌట్) వేగంగా ఆడాడు. దీంతో పాక్ మెరుగైన స్కోరు సాధించగలిగింది. యుఏఈ బౌలర్లలో హైదర్ అలీ 2 వికెట్లు తీయగా, జునైద్ సిద్ధిఖీ, మహ్మద్ రోహిద్ ఖాన్, ధ్రువ్ పరాశర్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక పాక్ విధించిన 171 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో యూఏఈకి ఆదిలోనే దెబ్బ తగిలింది. కెప్టెన్, ఓపెనర్ మహ్మద్ వసీం (19)ను అబ్రార్ అహ్మద్ స్వల్ప స్కోరుకే పెవిలియన్‌కు పంపించాడు. అయితే మరో ఓపెనర్ అలిశాన్ షరాఫూ మాత్రం హాఫ్ సెంచరీతో రాణించాడు. 51 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 68 పరుగులు సాధించాడు. కానీ పాక్ బౌలర్ల విజృంభణతో మిగిలిన బ్యాటర్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టడంతో షరాఫూ అర్ధ శతకం వృధా అయింది. ఎథాన్ డిసౌజా (9), ఆసిఫ్ ఖాన్ (7), రాహుల్ చోప్రా (0), హర్షిత్ కౌశిక్ (3), జునైద్ సిద్ధిఖీ ఇలా వచ్చి అలా వెళ్లగా ధ్రువ్ పరాశర్ (18 నాటౌట్), హైదర్ అలీ (12 రనౌట్) డబుల్ డిజిట్ స్కోరు చేయగలిగారు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్ల ఆట పూర్తయ్యేసరికి యూఏఈ 7 వికెట్లు నష్టానికి 140 పరుగులు చేయగలిగింది.



## యుఎస్ ఓపెన్ సెమీఫైనల్

# మహిళల సింగిల్స్.. ఫైనల్‌కు సబలెంకా

### పెగులా సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరితమైన మూడు సెట్ల సెమీఫైనల్లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఓపెన్ ఛాంపియన్ అరినా సబలెంకా 4-6, 6-3, 6-4 తేడాతో నాల్గవ సీడ్ జెస్సికా పెగులాను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఆర్థర్ ఆషే స్టేడియంలో శుక్రవారం జరిగిన టోర్నీలో సబలెంకాకు ఇది వరుసగా ఐదవ యుఎస్ ఓపెన్ సెమీఫైనల్. ఇది సబలెంకాకు ఏడవ గ్రాండ్ స్లామ్ ఫైనల్ అవుతుంది. పెగులా ప్రారంభంలోనే పూర్తి ప్రయోజనాన్ని పొందింది. ప్రారంభ సెట్‌ను ఆడి సబలెంకాను సమతుల్యత నుండి దూరంగా ఉంచింది. ఆమె తనను తాను మూడు అనవసర తప్పిదాలకు మాత్రమే పరిమితం చేసుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మరియు రోలాండ్ గారోస్ ఫైనల్స్, అలాగే వింబుల్డన్ సెమీస్ రెండింటిలోనూ విఫలమైన 27 ఏళ్ల సబలెంకా, రెండవ సెట్‌లో మళ్ళీ మొదటి స్థానంలో నిలిచింది, ఈసారి ప్రారంభంలో 3-0 ఆధిక్యం కోసం పటిష్టం చేసింది, మూడో సెట్‌ను 30-40తో ప్రారంభించడంలో సహాయపడుతూ, పెగులా ఫోర్‌హ్యాండ్‌ను బేస్‌లైన్ దాటి పంపింది. ముఖ్యంగా తొమ్మిది నిమిషాల పాటు కొనసాగిన ఆరో గేమ్‌లో అమెరికన్ సబలెంకా సర్వీస్‌పై ఒత్తిడి తెస్తూనే ఉంటుంది. కానీ 30 ఏళ్ల పెనుగులా ఏడు బ్రేక్ అవకాశాలలో రెండింటిని మాత్రమే గోల్‌గా మార్చగలిగింది. మ్యాచ్ కోసం 5-4, 40-30తో సర్వ్ చేస్తూ, సబలెంకా నెట్‌లోకి కొట్టి పెగులా మరో మ్యాచ్ పాయింట్‌ను సేవ్ చేయగలిగింది. కానీ మూడవదాన్ని సేవ్ చేయలేకపోయింది, రెండు గంటల ఐదు నిమిషాల్లో పడిపోయింది.

# యుఎస్ ఓపెన్‌లో యుకీ భాంబ్రీ జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** ఓటమితో యుకీ భాంబ్రీ జోడీ యుఎస్ ఓపెన్-2025 టోర్నీ కలల పరుగు ముగిసింది. యుఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో భారత్‌కు చెందిన యుకీ భాంబ్రీ-న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్ జోడీ బ్రిటిష్ ద్వయం జో సాలిస్‌బరీ-నీల్ స్కుప్స్కి చేతిలో ఓడిపోయారు. బ్రిటిష్ ద్వయంతో జరిగిన ఉత్కంఠభరితమైన సెమీఫైనల్లో 7-6(72), 6-7(58), 4-6 తేడాతో భాంబ్రీ-వీనస్ జంట ఓడిపోయారు. లూయిస్ ఆర్మ్‌స్ట్రాంగ్ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఈ పోటీ, కనీసం మొదటి సెట్ టైబ్రేక్ ప్రారంభమయ్యే వరకు హోరాహోరీగా సాగింది. ఆ తర్వాత, భాంబ్రి-వీనస్ 7-6(2)తో మొదటి ఫ్రేమ్‌ను కైవసం చేసుకోవడానికి కేవలం 2 పాయింట్లు మాత్రమే వదులుకున్నారు. రెండవ సెట్‌లో, భాంబ్రి-వీనస్ మొదటి గేమ్‌లో తమ ప్రత్యర్థుల సర్వీస్‌ను బ్రేక్ చేయడం ద్వారా నియంత్రణ సాధించారు. భాంబ్రి-వీనస్ కూడా సర్వీస్‌ను వదులుకునే వరకు, ఆటలో ఎదురుదెబ్బ తప్పదని అనిపించింది. ఆ తర్వాత మరికొన్ని గట్టి, ఉత్కంఠభరితమైన ఆటలు జరిగాయి, ఫలితంగా మరో టైబ్రేక్ వచ్చింది. ఈసారి, టైబ్రేక్ మరియు సెట్ 7-6 (5)తో బ్రిటిష్ వారికి దక్కింది. మూడవ సెట్‌లో, సాలిస్‌బరీ-స్కుప్స్కి అకస్మాత్తుగా ఆధిపత్యం చెలాయించారు. ముఖ్యంగా నెట్ వద్ద. 5-3తో ఆధిక్యంలో, బ్రిటిష్ 3 మ్యాచ్ పాయింట్లను సంపాదించారు. వాటిలో మూడింటినీ వారు వృధా చేశారు. కానీ సాలిస్‌బరీ-స్కుప్స్కి 6-4తో నిర్ణయాత్మక సెట్‌ను గెలుచుకున్నారు.

# రూ.855కోట్లకు ఛార్టర్డ్ స్పీడ్ ఐపిఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఛార్టర్డ్ స్పీడ్ సంస్థ రూ.855 కోట్ల ఐపిఒకోసం సెబీవద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఈక్విటీద్వారా 655 కోట్లు, ఆఫర్‌ఫర్‌సేల్ ద్వారా 200 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించింది.ప్రమోటర్లు పంకజ్ గాంధీ, అల్కా పంకజ్ గాంధీలకు ఉన్న వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్‌ద్వారా విక్రయిస్తారు. ఈ నిధుల్లో రూ.97 కోట్లు విద్యుత్ బస్సుల్లో పెట్టుబడులుపెడుతుంది. మరో 396.4 కోట్లు రుణాలచెల్లింపులకు వినియోగిస్తుంది. ఇతర మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని తెలిపింది. కంపెనీ ప్రిఐపిఒ ప్లేస్‌మెంట్‌కింద రూ.131కోట్లకు నిధులు సమీకరించాలనినిర్ణయించింది. అహ్మదాబాద్‌కేంద్రంగా ఉన్న ఛార్టర్డ్ స్పీడ్ 2007నుంచి అమలులో ఉంది. 2018లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా కన్వర్ట్ అయింది.
భారత్‌లోని ప్యాసింజర్ రవాణా సంస్థల్లో ఒక లీడింగ్ సంస్థగా కొనసాగుతోంది. ఈ యేడాది జూన్‌నాటికి కంపెనీ రెండువేల బస్సులను 500 నగరాల్లో నడిపింది. 3.5 లక్షలమంది ప్రయాణీకులను ప్రతినిత్యం తమ బస్సుల్లో చేరవేస్తున్నట్లు తెలిపింది. గుజరాత్, ఒడిశా,మధ్యప్రదేశ్; రాజస్థాన్,అ స్సాం రాష్ట్రాల్లో అంతర్‌రాష్ట్ర సర్వీసులు కూడా నడుపుతోంది. ఆపరేషన్స్‌తో రాబడులు 666.7 కోట్లు ఉండగా 2023లో 332 కోట్లు వచ్చాయి. తొలిత్రైమాసికంలో నికరలాభం 70 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. మొత్తం




945 విద్యుత్ బస్సులు అనుబంధ సంస్థలద్వారా నడుపుతోంది. ఇష్యూకు మోతీలాల్ ఓస్వల్ ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారులుగాను, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్లు బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్లుగా ఉన్నారు.

# సెన్సెక్స్,నిఫ్టీలకు ఎఫ్ఎంసిజి, ఐటి రంగాల షాక్!

**ముంబయి, సెప్టెంబరు 6:** ఎఫ్ఎంసిజి, ఐటి రంగాల్లో ట్రేడర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపించడంతో మార్కెట్లు లాభనష్టాల్లో ఊగిసలాడాయి. జిఎస్‌టి 2.0 వచ్చినా లాభాలు ఒక్కరోజుకే పరిమితం అయ్యాయి. నిఫ్టీ 24,621.60 పాయింట్లవద్దనే నిలిచిపోయింది. ఇక బిఎస్‌సి సెన్సెక్స్ 7.25 పాయింట్లు క్షీణించి 80,710.76 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివస్తే నిఫ్టీ 50 సూచీ కేవలం 6.70 పాయింట్లు మాత్రమే లాభపడింది. ఐటిసి 2.01శాతం, టిసిఎస్ 1.53శాతం, ఇన్ఫోసిస్ 1.29శాతం చొప్పున అమ్మకాలు సాగడంతో క్షీణించాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.10శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్‌సూచీ 0.09శాతం పెరిగాయి. మార్కెట్లపరంగా 2134 కంపెనీల షేర్లు పెరిగితే 1957 కంపెనీలషేర్లు క్షీణించాయి. 181 షేర్లు స్థిరంగా కొనసాగాయి. భారత్‌పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.46శాతం క్షీణించి 6.461శాతానికి చేరింది. విదేశీ కరెన్సీ మార్కెట్‌పరంగా రూపాయి మారకం



విలువలు క్షీణించాయి. 88.25 వద్ద కొనసాగి చివరకు 88.12 వద్ద ముగిసింది.ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు అక్టోబరు 3వ తేదీనాటికి 0.33శాతం పెరిగి 106,770వద్ద ముగిసాయి. అమెరికా బాండ్లుకూడా 0.48శాతం క్షీణించి 4.156 కూపన్‌రేట్‌తో నడిచాయి. ఇక ప్రపంచ మార్కెట్లపరంగా యూరోపియన్ మార్కెట్లు శుక్రవారం భారీగానే ముగిసాయి. అమెరికా జాబ్ రిపోర్టుపై ఇన్వెస్టర్లు ఎదురుచూసారు. అలాగే రానునన ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లకోతలపైనా ఆసక్తిచూపించారు. జపాన్ నిక్కీ సేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. అమెరికా ట్యారిఫ్‌లే ఇందుకు కారణం. ఇక స్టాక్స్‌పరంగా ఓలా ఎలక్ట్రిక్ 7.25శాతం, ప్రోస్టార్మ్ ఇన్ఫోసిస్టమ్స్ 9.79శాతం, ట్రాన్స్‌వరల్డ్ షిప్పింగ్‌లైన్స్ 8.15శాతం చొప్పున పెరిగాయి. అలాగే పిఎన్‌సి ఇన్‌ఫ్రాటెక్ 2.35శాతం, ఇండోటెక్ ట్రాన్స్‌షార్మర్స్ 2.35శాతం, పెరిగితే జైడస్ లైఫ్‌సైన్సెస్ 0.21శాతం క్షీణించాయి.

# స్పైస్‌జెట్‌కు రూ.238 కోట్ల నష్టం

**ముంబయి, సెప్టెంబరు 5:** ప్రైవేటురంగంలోని స్పైస్‌జెట్ జూన్‌త్రైమాసికంలో రూ.238 కోట్ల నష్టం చవిచూసింది. ఇదే కాలంలో గత ఏడాది 150 కోట్ల లాభాలను చవిచూసిన సంస్థ ఈ సారిమాత్రం నష్టాలు నమోదుచేసింది. ట్రావెల్ డిమాండ్ మందగించడం, కొన్ని రూట్లలో మరింతగా సర్వీసులు నిలిపివేయడంకూడా ఇందుకు కారణం అయింది. దీనికితోడు ఆపరేషన్ సింధూర్‌తో రూట్లు అన్ని నిలిచిపోయాయి. దీనితో ఆపరేషన్‌కూడా సంస్థ నష్టాలకు కొంత కారణం అయింది. అలాగే పాక్‌గగనతలం మూసివేయడం కూడా ఒక కారణంగా చెపుతున్నారు. కొన్ని విమాన సర్వీసులు సర్వీసుకు గ్రౌండ్ అవడం,




కొన్నింటికి లీజు వివాదాలు, ఆర్థిక ఒత్తిళ్లు కూడా పనితీరుపై ప్రభావంచూపించాయి. ఆపరేషన్స్ ద్వారా రాబడులు 35శాతంతగ్గాయి. 1695 కోట్ల నుంచి 1106 కోట్లకు పడిపోయాయి. ఇబిఐడిటిఎ కూడా 402 కోట్లనుంచి 18 కోట్లకు పడిపోయింది. సంస్థ ఛైర్మన్ అజయ్‌సింగ్ మాట్లాడుతూ అనుకోని తీవ్రస్థాయి సవాళ్లు రావడంతో సంస్థకు కొంతమేర రికవరీ కష్టం అయిందని, రానున్న కాలంలో అన్నింటినీ అధిగమిస్తామని వెల్లడించారు. జూన్‌త్రైమాసికంలో సంస్థ సంపద మొత్తం 446 కోట్లుపెరిగింది. గత ఏడాది 2398 కోట్ల లోటునుంచి ఈసారి కొంతమేర సంపదను పెంచుకోగలిగింది.

## జీఎస్టీ హేతుబద్ధీకరణతో

వాణిజ్యం

# ప్రభుత్వ రాబడుల లోటు తక్కువే!

### ఎస్‌బిఐ రీసెర్చి నివేదిక వెల్లడి


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** దేశంలో వస్తు, సేవల పన్ను (జిఎస్టీ) విధానంలో చేపట్టిన సంస్కరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే భారం చాలా స్వల్పమేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తన తాజా పరిశోధన నివేదికలో వెల్లడించింది. జిఎస్టీ మండలి తీసుకున్న రేట్ల హేతుబద్ధీకరణ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి ఏటా కేవలం రూ. 3,700 కోట్ల మేరకు ఆదాయం తగ్గుతుందని అంచనా వేసింది. ఈ మొత్తం చాలా తక్కువ కావడంతో ద్రవ్య లోటుపై ఎలాంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది. 56వ జిఎస్టీ మండలి సమావేశంలో జిఎస్టీ శ్లాబులు ఇకపై రెండే ఉంటాయని చెప్పిన సంగతి తెలిసిందే. వాటిని ఈనెల 22వ తేదీనుంచే అమలుకు తెస్తామని కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇప్పటివరకు ఉన్న 5%, 12%,18%, 28%అనే నాలుగు అంచెల పన్ను విధానాన్ని రద్దు చేశారు. దీని స్థానంలో 5%, 18% అనే రెండు శ్లాబులతో పాటు కొన్ని ఎంపిక చేసిన వస్తు, సేవలపై 40%డీమెరిట్ రేటును ప్రవేశపెట్టారు. ఈ మార్పుల వల్ల ప్రభుత్వానికి ఏటా రూ. 48,000 కోట్ల నష్టం వస్తుందని ప్రభుత్వం అంచనా వేయగా, ఎస్బీఐ అంచనా దీనికి పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఈ సంస్కరణల వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా, సామాన్యులకు ఇది ఎంతో ఊరటనిచ్చే అంశమని తెలిపింది. దాదాపు 295 నిత్యావసర వస్తువులపై పన్ను రేటును 12%నుంచి 5% లేదా సున్నా శాతానికి తగ్గించడంతో రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా




తగ్గుతుందని అంచనా వేసింది. దీనివల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ద్రవ్యోల్బణం 25 నుంచి 30 బేసిస్ పాయింట్ల వరకు తగ్గే అవకాశం ఉందని తెలిపింది. 2026-27 నాటికి ద్రవ్యోల్బణం మొత్తం మీద 65 నుంచి 75 బేసిస్ పాయింట్ల మేర తగ్గుముఖం పడుతుందని వివరించింది. ఈ సంస్కరణల ఫలితంగా జీఎస్టీ సగటు భారిత రేటు కూడా గణనీయంగా తగ్గనుంది. 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు 14.4%గా ఉన్న ఈ రేటు, తాజా మార్పులతో 9.5 శాతానికి దిగి వస్తుందని ఎస్బీఐ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా, వ్యయాలు తగ్గడం వల్ల బ్యాంకింగ్ రంగానికి కూడా ఈ సంస్కరణలు సానుకూల ఫలితాలనిస్తాయని అభిప్రాయపడింది.

# భారత్‌లో తొలి టెస్లాకారు కొనుగోలుచేసిన మహారాష్ట్ర మంత్రి

**ముంబయి, సెప్టెంబరు 5:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఆ తర్వాత ఢిల్లీలో రెండో షోరూంను కూడా లాంఛ్ చేసింది. భారత విపణిలోకి అడుగుపెట్టిన తర్వాత టెస్లా తాజాగా తన తొలి కారును కస్టమర్‌కు డెలివరీ చేసింది. తెలుపు రంగు టెస్లా 'వై మోడల్' కారును మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ కొనుగోలు చేశారు. ముంబై బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ నుంచి తొలి కారును ఇవాళ మంత్రికి సంస్థ ప్రతినిధులు డెలివరీ చేశారు. కారు తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా దేశంలోనే తొలి టెస్లా కారును కొనుగోలు చేయడం పట్ల మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. విద్యుత్ వాహనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే తాను ఈ కారును కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్‌రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్‌వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్‌రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని




పరిశీలిస్తే ఆర్‌డబ్ల్యుడి వెర్షన్ ఆన్‌రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్‌రేంజ్ వెర్షన్ ఆన్‌రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జిఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. మరోవైపు ఎన్నో అంచనాలతో భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టిన ఈ సంస్థకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. ఎందుకంటే టెస్లా ప్రపంచ వ్యాప్తంగా కేవలం నాలుగు గంటల్లోనే ఈ సంఖ్య కార్లను విక్రయిస్తుంది. దీంతో భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీకి చెందిన కీలక వ్యక్తులను ఊటంకిస్తూ ఆంగ్లమీడియా వెల్లడించింది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత్ ఈవీ మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోందన్నది మార్కెట్ టాక్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.


10లో

## ఓపెన్ పాలసీల ద్వారా పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి, ఆదాయం : ఎంపీ శ్రీభరత్

వైజాగ్ అంటేనే టూరిజం : అజయ్ జైన్

-ఇక నుంచి ప్రతి నెలా ఒక ఈవెంట్ : జిల్లా కలెక్టర్

# ఉపాధ్యాయుల నియామక ఉత్తర్వులు త్వరలో జారీ

హెూం మంత్రి అనిత



అనకాపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కొత్త టీచర్స్ నియామక ఉత్తర్వులు త్వరలో జారీ చేయనున్నట్లు హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత ముందుగా గురుపూజోత్సవం సందర్భంగా గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులే విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. బాలలను మంచి విద్యార్థిగా మార్చేదే విద్యే అని, విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న బ్యాగులు, దుస్తులపై మార్గదర్శకులైన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలు ముద్రించాలని మంత్రి కోరారు. పిల్లలకు చదువులు భారంగా ఉండకూడదని, వినోదంగా, సంతోషంగా చదవాలని అభిప్రాయపడ్డారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యాశాఖను ప్రక్షాళన చేశారని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య సుహృద్భావ వాతావరణం కల్పించుటకు ప్రతీ పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహించడం జరిగిందన్నారు. చిన్న పిల్లలు దురలవాట్లకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగించడం వలన కొంతమంది చదువుల్లో 10వ పేజీలో

## ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే

# సత్వర న్యాయం




మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలతో వివాదాలకు పరిష్కారం
విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం -ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

10లో

## అంబేద్కర్ విగ్రహానికి షెడ్ నిర్మాణ కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


10లో

## న్యాయవృత్తి అత్యంత సవాళ్లతో కూడినది

డి.ఎస్.ఎన్.ఎల్.యూ.వైస్-చాన్స్లర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశ్



10లో

## చోడవరం సబ్ జైల్ నుండి ఇద్దరు ఖైదీల పరారు 10లో

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..

పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలి -విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే -జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి


10లో

## అవంతి కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం


10లో

## కాఫీ రైతుల సహకారంతో కాఫీ బెర్రీ బోరర్ నిర్మూలించవచ్చు

కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలి : డ్వామా ప్రాజెక్ట్ అధికారి డా.విద్యాసాగర్


10లో

## మిలాద్-ఉన్-నబి-శుభాకాంక్షలు తెలిపిన సీతంరాజు సుధాకర్


10లో

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు


10లో

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



విశాఖపట్నం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక నేతలు ,అధికారుల నుంచి ఘన స్వాగతం కలిగారు. హెూటల్ రాడిసన్ బ్లూ లో జరిగే ఏసీఐఏఎం ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనేందుకు శుక్రవారం ఉదయం 9-08 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఋషికొండ హెలిపాడ్ చేరుకున్నారు. ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత, పార్లమెంట్ సభ్యులు ఎమ్. శ్రీ భరత్, సీఎం రమేష్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, 10వ పేజీలో

## ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే..

విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్ధవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్ధవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్ధంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ విశాఖపట్నంలో జ్యుడీషి యల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకమని ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభంలాంటిదన్నారు. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోందన్నారు. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి.” అని అన్నారు.

### విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టం ఏర్పాటుకు సిద్ధం

విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ అప్డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### -ఏపిలో ఈ ప్రక్రియ చాలా అవసరం

ప్రస్తుతం ఏపీలో 650 మంది జడ్జిలు ఉన్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు మరో 800 మంది న్యాయమూర్తులు అవసరముందని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీరజ్ సింగ్ ఠాగూర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మీడియేషన్ ప్రక్రియ చాలా అవసరం. మీడియేషన్ నిపుణులను తయారు చేసేందుకు 40 గంటల ట్రైనింగ్ అవసరం అవుతుందన్నారు. మీడియేషన్ చేసే వారికి చాలా నైపుణ్యం ఉండాలి. దానిని కొలిచేందుకు ఓ ప్రత్యేకమైన సర్టిఫికేషన్ ఉండాలి. ఆర్బిట్రేషన్ రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు వస్తున్నారు. హానెస్ట్, డిస్హానెస్ట్ ఆర్బిట్రేటర్లు కూడా ఉన్నారు. దీనికో ప్రత్యేకమైన యంత్రాంగం ఉండాలని భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయుల నియామక ఉత్తర్వులు త్వరలో జారీ

9వ పేజీ తరువాయి ..

రాణించలేక పోతున్నారన్నారు. మాదకద్రవ్యాలు నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు అర్థమయ్యేలా భోదనలో మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయుల కృషితో 2024, 25 సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ఉత్తీర్ణత శాతం 5వ స్థానానికి తెచ్చామన్నారు. ఈ సంవ త్సరం 10వ తరగతి పరీక్ష తప్పిన విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలు కట్టించి, తద్వారా 80 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా 39 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డులు అందించారు. అవార్డులు అందుకున్న వారిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు 6మంది, స్కూల్ అసిస్టెంట్స్ 20 మంది, బెస్ట్ టీచర్ 13మంది ఉన్నారు. అనంతరం హోం మంత్రిని అధికారులు, ఉపాధ్యా యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు, ఇతర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో..

విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

“ఉపాధ్యాయులు సమాజానికి నిశ్శబ్ద రూపశిల్పులు” అని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవి కుమార్ తమ ద్వారకా నగర్ క్యాంపస్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకు లను సత్కరిస్తూ అన్నారు. ఆయన బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ “గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః” అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని గొప్ప పండితుడు, తత్వవేత్త భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటామని, ఆయన అన్నారు. ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, మనల్ని మనం ఉత్తమంగా రూపు దిద్దుకోవడానికి ప్రేరేపిస్తారని, సహాయ ద్వారా మనల్ని ప్రోత్సహిస్తారని మరియు మన విజయాలను ఆనందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పోటీ మార్కెట్కు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఉపాధ్యాయులు తాజా సాంకేతిక పరిజ్ఞానాలను అనుగుణంగా తమను తాము అప్డేట్ చేసుకుంటున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. మన భవిష్యత్తును రూపొందించడంలో మన వృద్ధిని పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేసిన కృషికి వారిని గౌరవించడానికి ఈ ప్రత్యేక రోజు ఒక అవకాశం అని ఆయన అన్నారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, అధ్యాపకుల ప్రతిభలో గొప్ప అనుభవజ్ఞులని విద్యార్థులకు బోధించేటప్పుడు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న ప్రత్యేక సాంకేతికతలపై వారు ఎల్లప్పుడూ దృష్టి పెడతారని ఆయన వివరించారు. ఆ తర్వాత అధ్యాపకులను శాలువాలు మరియు పూలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. "ప్రతి విజయగాథ వెనుక, ఒక ఉపాధ్యాయుని అంకితభావం ఉంది “అని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సీనియర్ ఫ్యాకల్టీ ఎం శ్రీనివాసరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం విద్య యొక్క ప్రాముఖ్యతను అది మన జీవితాలపై చూపే సానుకూల ప్రభావాన్ని గుర్తు చేస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. తరువాత అధ్యాపకులు తమ అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిబ్బంది, విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబి-శుభాకాంక్షలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మహ్మద్ ప్రవక్త జన్మించిన రోజును మిలాద్-ఉన్-నబీగా ముస్లిం సోదర, సోదరీమణులు ఎంతో పవిత్రంగా ఈ పండుగ జరుపుకుంటారని దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రోజున అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ ఈమిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానాన్ని పారద్రోలి అశేష ప్రజానీకంలో విశ్వాసం నింపిన మహమ్మద్ ప్రవక్త 1500 సంవత్సరాల జన్మదినాన్ని గుర్తుగా ముస్లిం సోదరులు తో విశాఖ నగరంలో దక్షిణ నియోజకవర్గం లో నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొనడం జరిగింది, ముస్లిం సోదరులు 39 వ వార్డులోని సెంట్ అలోసిస్ స్కూల్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీతంరాజు సుధాకర్ తెలిపారు. సమస్త మానవాళికి మార్గదర్శకులు, సమాజాన్ని శాంతి వైపు నడిపించి ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించారు అన్నారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వన్ టౌన్ వద్ద జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం పెద్దలు సాంప్రదాయం ప్రకారం సన్మానించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ముస్లిం కుటుంబ సభ్యులకు చిన వాల్తేరు మసీదు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందు భోజనాన్ని కాసేపు వడ్డించారు. కార్యక్రమంలో పెద్దలు నజీర్, షరీఫ్,, ముస్తఫా, సత్తార్,భారర్ బాబా, రఫీ, తోఫిక్ తో పాటు హీరా, ప్రణీత్, హనీఫ్, ఇల్లా రాజు, మాజీ కార్పొరేటర్ ఉమా, శ్రీధర్, అవినాష్,పలువురు పెద్దలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..

విశాఖపట్నం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి వారిని సక్రమ మార్గంలో నడిపించవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగుల, వయో వృద్ధుల గ్రామ వార్డు సచివాలయాల శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటి అంబేడ్కర్ అసెంబ్లీ హాల్ లో విశాఖ జిల్లా గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్ విప్, ఎంఎల్సి వేపాడ చిరంజీవి రావు, పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరెంధిర ప్రసాద్ తదితరులు సర్వేపల్లి రాదాక్రిష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, మన చారిత్రిక, ఇతిహాసాలలో గురుకులాల వ్యవస్థ ఉందని, గురువుల వ్యవస్థ అతి ప్రాచీనమైనదని మంత్రి పేర్కొన్నారు. మానవవనరులు తయారు చేయడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అన్నారు. కార్పొరేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నూరు శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు పిల్లలకు మార్గదర్శిగా, స్నేహితుడిగా ఉండాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర అంశాలలో కూడా ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. విద్యారంగం నుండి వచ్చి దేశానికి విశిష్ట సేవ చేసిన వ్యక్తి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. పూలే, అబ్దుల్ కలాం వంటి తదితరులు విద్యారంగం నుండి ఉన్నత స్థానానికి ఎదిగారని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యమైన పోషక విలువలు కలిగిన బియ్యంతో పిల్లలకు భోజనం, నాణ్యమైన విద్యా కిట్లు, యూనిఫారం ప్రభుత్వం అందిస్తున్నాదన్నారు. ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శక కోసం కౌన్సిలింగ్ వ్యవస్థ నారా చంద్రబాబు నాయుడు తీసుకొని వచ్చి, రాజకీయ జోక్యం లేకుండా చేశార న్నారు. మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని, డిఎస్ సి ద్వారా పెద్దఎత్తున నియామకం జరిగిందని, ఎక్కువమందికి ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఎంఎల్సి చిరంజీవి మాట్లాడుతూ పిల్లలను బాధ్య తాయుతమైన పౌరులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మానవ వనరులు ఎక్కువగా ఉన్న దేశాలు అభివృద్ధి చెందుతాయని ,మనకున్న మానవ వనరులను సద్వినియోగం చేయాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని, వాటిని ముందుకు తీసుకు వెళ్ళే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. ఉపాధ్యాయుడే మన వ్యవస్థకి అల్టిమేట్ అన్నారు. విద్యా శాఖామంత్రి ఉపాధ్యాయులకు మంచి గౌరవం ఇస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఏటా అడ్మిషన్లు పెంచటానికి కృషి చేయాలని, విద్యార్థుల అభ్యున్నతి ఉపాధ్యాయులు పాటుపడాలని అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్ట పరచటానికి మంత్రి లేకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాటశాలల కంటే ప్రభుత్వమే ప్రతి విద్యార్థి మీద ఎక్కువ ఖర్చు చేస్తున్నదని అన్నారు. జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ అవార్డు పొందిన టీచర్లను ఆదర్శంగా తీసుకొని మిగిలిన టీచర్లకు బోధన చేయాలని, ఆఖరు బెంచిలో ఉన్న విద్యార్థులు కూడా అర్థం చేసుకునే విధంగా శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాటశాలలో కంటే ప్రభుత్వ పాటశాలలో మంచి ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని మంచి బోధన చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ ప్రేమ్ కుమార్, ఎపిసి చంద్ర శేఖర్, డిప్యూటి డిఇఓ సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు, వైస్ ఛాన్సలర్, సెంచూరియన్ యూనివర్సిటీ, ఫార్మర్ వైస్ ఛాన్సలర్, ఆంధ్రా యూనివర్సిటీ, పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యత వివరించారు. ప్రతి ఉపాధ్యాడు నిత్యవిద్యార్థి గా నేర్చుకుంటూ విద్యార్దులకు ఒక గురువు గా ఒక మెంటర్ గా ఉండాలని. ఇంజనీరింగ్ విద్యార్థులతో మాట్లాడుతూ సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకే దక్కుతుందని చెప్పారు. విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ పి.వి.రమణమూర్తి ఫార్మర్ ప్రిన్సిపాల్ ఇన్ ఫార్మసీ, ఆంధ్రా యూనివర్సిటీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అత్యంత ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒకరు అని విద్యార్థులకు హితువు పలికారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్ మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు , డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ( గురుపూజోత్సవం) సందర్భముగా జ్యోతిని ప్రజ్వలన చేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు జీవితాన్ని మలిచేది గురువులే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని తెలియచేస్తూ డాక్టర్ సర్వేపల్లి ని ఆదర్శవంతంగా ప్రతి అధ్యాపకులు,విద్యార్థులు తీసుకోవాలని ఆకాక్షించారు. కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ , ఫార్మసీ ప్రిన్సిపాల్ పూర్ణ నాగశ్రీ , డిప్లొమా ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి జగదీశ్వరరావు వివిధ విభాగాధిపతులు, ఆధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల సహకారంతో ..

పాడేరు/అరుకువేలి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కాఫీ రైతుల సహకారంతో కాఫీ బెర్రీ బోరర్ నిర్మూలించవచ్చు, కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని డ్వామా ప్రాజెక్ట్ అధికారి డా. విద్యాసాగర్ అన్నారు. డ్వామా ప్రాజెక్టు అధికారి శుక్రవారం అరకువ్యాలీ మండలం పాకనకుడ్డి గ్రామంలో కాఫీ బెర్రీ బోరర్ సోకి నష్టపోయిన కాఫీ రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ చినలబుడు గ్రామ పంచాయతీ పకనకుడి- 29 ఎకరాలు, మలివలస-29 ఎకరాలు, మలసింగారం 07 ఎకరాలు, చినలబుడు 05 ఎకరాలు, తురాయికీయిడ - 02 ఎకరాలకు సోకినట్లు గుర్తించడం జరిగిందన్నారు. కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, కాఫీ బెర్రీ బోరర్ సోకిన ప్రాంతం నుండి ఎంత వరకు ఇన్ఫెక్షన్ ఏరియా గుర్తించి జోన్ ల వారిగా రెడ్, ఎల్లో, బ్లూ ఫ్లాగ్స్ ఏర్పాటు చేసి జోన్ల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాఫీ ఫీల్డ్ ఫంక్షనరీ సూచనల మేరకు కాఫీ బోర్డు కెజి కాఫీకి రూ.50 నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని, అలాగే పూడ్చిపెట్టే ఖర్చు, ఇతర ప్రయోజనాల కోసం ఎకరానికి రూ.5,000చెల్లించడం జరుగుతుందన్నారు. కాఫీ తోటకి పట్టిన పురుగుని నాశనం చేయాలన్నారు. లేకపోతే కాఫీ ఉత్పత్తి తగ్గుతుందన్నారు. కాఫీ పంటలో వచ్చిన పంటను తీసి వేడినీటిలో ఉడకబెట్టి దానిని మట్టిలో పూడ్చాలన్నారు. లేకపోతే ఆ పురుగు విస్తరించి మరింత నష్టాన్ని కలిగిస్తుందన్నారు. నష్టపోయిన రైతులు ఎవరూ కలత చెందవద్దని నష్టపరివారం ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాఫీ బోర్డు సహాయసంచాలకులు బొంజుబాబు, జిల్లా వ్యవసాయాధి కారి ఎస్ బి ఎస్ నందా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మెస్సర్స్ అల్ట్రా వాష్టెక్స్ కంపెనీలో కొత్త స్టీమ్ బాయిలర్ను ప్రారంభించిన డి.ఆర్.ఎం




విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

గాజువాకలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని మెస్సర్స్ అల్ట్రా వాష్టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్లోని కొత్త స్టీమ్ బాయిలర్ను వాల్తేర్ డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వేస్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అధికారికంగా ప్రారంభించారు. అనంతరం మెస్సర్స్ అల్ట్రా వాష్టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనిలో వాషింగ్ ఫెసిలిటీలో బెడ్ షీట్ క్యాలెండరింగ్, ఫోల్డింగ్ మెషిన్, వాషర్ ఎక్స్ట్రాక్టర్స్ వంటి అధునాతన యంత్రాలను చూశారు. ప్రతి షిఫ్ట్కు 7.5 టన్నుల లాండ్రీని ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉన్న ఈ అద్భుతమైన, భారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు అల్ట్రా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి.ఎం.డి ఎల్. జి. త్రినాధ రావు, డైరెక్టర్ ఎల్.సాయి వందనను డి.ఆర్.ఎం. ప్రశంసించారు. గత 14 సంవత్సరాలుగా, మెస్సర్స్ అల్ట్రా వాష్టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ లాండ్రీ, డ్రై క్లీనింగ్ పరిశ్రమలో పనిచేస్తోంది, విశాఖపట్నం ప్రాంతంలోని భారతీయ రైల్వేలతో సహా వివిధ రంగాలకు సేవలు అందిస్తోంది. ఈ పరిశ్రమలో ఒక విలక్షణమైన బ్రాండ్, ట్రేడ్మార్క్గా మారడానికి కంపెనీ సంవత్సరాలుగా అద్భుతమైన ఖ్యాతిని అభివృద్ధి చేసుకుందని ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు.

## చోడవరం సబ్ జైల్ నుండి ఇద్దరు ఖైదీల పరారు





చోడవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

చోడవరం సబ్ జైల్ నుండి శుక్రవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇద్దరు రిమాండ్ ఖైదీలు సినీ పక్కీలో తప్పించుకు పారిపోయారు. బెజవాడ రాము, నక్క రవికుమార్ అనే ముద్దాయిలు సబ్ జైల్లోని జైల్ వార్డెన్ తలపై సుత్తితో దాడి చేసి జైలు నుండి పారిపోవారు. ఈ ముద్దాయిల్లో బెజవాడ రాము అనే వ్యక్తి చోరీ కేసులో నిందితుడు.నక్కా రవికుమార్ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తుండగా పెన్షన్ సొమ్మును మాయం చేసిన కేసులో జైల్ నిందితులు. అప్రమత్తమైన పోలీసులు గాలింపు ప్రారంభించారు. గాయపడ్డ జైలు వార్డెన్ను ఆసుపత్రికితరలించారు.

## ఓపెన్ పాలసీల ద్వారా పర్యాటక రంగంలో..

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



పర్యాటక రంగంలో ఓపెన్ పాలసీల ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని, అధిక రెవెన్యూ వస్తుందని విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు. దానికి తగ్గట్లు ప్రభుత్వం, అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉందని అన్నారు. జిల్లా పర్యాటక శాఖ, వివిధ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఎంజీఎం మైదానంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ తో పాటు భాగస్వామ్యమైన ఎంపీ మాట్లాడారు. కార్యక్రమ నిర్వహణకు ముందు అధికారులు కాస్త టెన్షన్ పడ్డారని, వైజాగులో ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతం అవుతుందని వారికి ధైర్యం చెప్పానని గుర్తు చేశారు. అయితే ప్రజల నుంచి ఇంత స్పందన వస్తుందని ఊహించలేదని అన్నారు. ఇది అందరికీ స్ఫూర్తినిచ్చే విజయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇలాగే కొనసాగిస్తూ డిమాండ్కు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచన చేశారు. మౌలిక వసతులు మరిన్ని కల్పించాలన్నారు. ప్రజలు దీనిపై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని భవిష్యత్తులో మరింత బాగా నిర్వహిస్తామని చెప్పారు.

### వైజాగ్ అంటేనే టూరిజం..

అనంతరం స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ మాట్లాడుతూ వైజాగ్ అంటేనే టూరిజం అని, అందుకే ఈ నగరానికి ముఖ్యమంత్రి అంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి పర్యాటకుల అభిరుచికి అనుగుణంగా కొత్తకొత్త హోటల్స్, రిసార్టు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో విశాఖ కేంద్రంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్యాలండర్ కూడా రూపొందించామని రాష్ట్రంలో 9 మెగా ఈవెంట్లు, జిల్లాల్లో 15 చొప్పున ఈవెంట్లు నిర్వహిస్తామని అజయ్ జైన్ చెప్పారు. విశాఖలో త్వరలోనే పార్టనర్స్ సమ్మిట్, 2026లో వైజాగ్ ఉత్సవాలు జరుగుతాయని, అరకు ఉత్సవాలు కూడా ఉంటాయని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో ఫెస్టివల్ నిర్వహించామని, ప్రజలు బాగా సహకరించారని అన్నారు.

### వైజాగ్లో ప్రతి నెలా ఒక ఈవెంట్

ఇక నుంచి వైజాగ్ లో ప్రతి నెలా ఒక ఈవెంట్ నిర్వహిస్తామని, వచ్చే జనవరిలో వైజాగ్, భీమిలి ఉత్సవాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరిలో ఐ.ఎఫ్.ఆర్. ఉంటుందని చెప్పారు. సిటీ పరేడ్ కూడా నిర్వహిస్తామన్నారు. పర్యాటక రంగంలో వైజాగ్ కు పరిచయం అవసరం లేదని, వైజాగ్ పేరు చెప్పగానే టూరిజం గుర్తు వస్తుందని అన్నారు. ఈ మధ్యనే పాప్ అన్ హాఫ్ (డబుల్ డెక్కర్) బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరిన్ని కార్యక్రమాలు, చర్యల ద్వారా పర్యాటకానికి వైజాగ్ ను డెస్టినేషన్గా చేస్తామని పేర్కొన్నారు. చాలా కాలం తర్వాత ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాం... ఏమైనా పొరపాట్లు ఉంటే పెద్దమనసుతో క్షమించాలని, ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని ప్రజలను కోరారు. అనంతరం స్టార్ చెఫ్ పోటీల్లో విజేతులుగా నిలిచిన హోటల్స్ చెఫ్ లకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తదుపరి అతిథులంతా ఫుడ్ స్టాళ్లను సందర్శించి వంటకాలను రుచి చూశారు. కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారులు జె. మాధవి, జగదీష్, ఏపీ టూరిజం అధికారులు, ఫోరమ్ ప్రతినిధులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవృత్తి అత్యంత సవాళ్లతో కూడినది..

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

దామోదరన్ సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ,8వ, 9వ, 10వ, 11వ మరియు 12వ బ్యాచ్ల సంయుక్త పట్టప్రదానోత్సవాన్ని శుక్రవారం బీచ్ రోడ్లోని హోటల్ నోవోటెల్లో నిర్వహించింది. కార్యక్రమం అకడమిక్ ప్రొసెషన్తో ప్రారంభమై, అనంతరం ప్రార్థన నిర్వహించబడింది. డి.ఎస్.ఎన్. ఎల్.యూ. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) డి.సూర్యప్రకాశ్ స్వాగత ప్రసంగం చేసి, విశ్వవిద్యాలయ నివేదికను సమర్పించారు. ఆయన అతిథులు, పట్టభద్రులు, అధ్యాపకులు, ఆహ్వానితులకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ “చదువు, పోరాడు, సమీకరించు” అనే నినాదాన్ని ఉటంకిస్తూ, విద్యార్థులు సాధికారత, సామాజిక న్యాయం, బాధ్యత భావాలను తమ వృత్తి జీవితంలో కొనసాగించాలని సూచించారు.ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.ఎస్.ఎన్.ఎల్.యూ. చాన్సలర్ న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్ హాజరై పట్టప్రదానోత్సవ ఉపన్యాసం చేశారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి, డి.ఎస్.ఎన్.ఎల్.యూ మాజీ చాన్సలర్ జె.కె. మహేశ్వరి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి, డి.ఎస్.ఎన్.ఎల్.యూ విజిటర్ పి. నరసింహ గౌరవ అతిథిగా ఈ వేడుకకు హాజరయ్యారు. న్యాయమూర్తి పి. నరసింహ పట్టభద్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, వారు కొత్త దశలోకి ప్రవేశిస్తున్న తరుణంలో మార్గదర్శకమైన సందేశాన్ని అందించారు.ఆయన మాట్లాడుతూ,భారతదేశం ఆర్థిక శక్తి, న్యాయపాలన పట్ల నిబద్ధతతో ప్రపంచవ్యాప్తంగా తన స్థానం బలంగా నిర్మించుకుంటున్న ఈ కాలంలో పట్టభద్రులు సమాజానికి విశిష్టమైన సేవ చేయగలరని అన్నారు. వారు వ్యక్తిత్వం, నైతికతతో కూడిన జీవితం నిర్మించుకుంటూ,దేశ అభివృద్ధిలో భాగస్వాముల వ్వాలని సూచించారు. చివరగా, భవిష్యత్తులో నిరంతర విజయాలను సాధించాలని ఆశీర్వదించారు. విశిష్ట అతిథి న్యాయమూర్తి జె.కె. మహేశ్వరి, డి.ఎస్.ఎన్.ఎల్.యూ మాజీ చాన్సలర్గా తన అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఈ సందర్భం తనకు ఎంతో వ్యక్తిగతంగా అనిపిస్తోందని తెలిపారు. పట్టభద్రులు తమ ప్రయాణంలో సహకరించిన అధ్యాపకులు, మిత్రులు, సిబ్బంది, తల్లిదండ్రులను స్మరించుకోవాలని సూచిం చారు. న్యాయం కేవలం వృత్తి మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చగల శక్తి అని గుర్తుచేశారు. న్యాయవృత్తిలో కష్టపడి, నిజాయితీగా పని చేయడం ఎల్లప్పుడూ సౌకర్యం లేదా ప్రత్యేక హక్కులను మించిపోతుందని ఆయన చెప్పారు. ముఖ్య అతిథి న్యాయమూర్తి సూర్యకాంత్ పట్టప్రదానోత్సవ ఉపన్యాసాన్ని అందించారు. ఈ సభ గురువుల దినోత్సవం సందర్భంగా జరుగుతుండటాన్ని విశేష యాదృచ్ఛికంగా పేర్కొంటూ, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, న్యాయవృత్తి అత్యంత సవాళ్లతో కూడినదని, దీనికి మేధస్సుతో పాటు ఆత్మబలమూ అవసరమని వివరించారు. తల్లిదండ్రులు, గురువులు, మిత్రుల సహకారాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. నిజాయితీ, స్వీయ అవగాహన, మార్పును స్వీకరించడం సక్సెస్ను స్వంత ప్రమాణాల ప్రకారం నిర్వచించుకోవడం ముఖ్యమని ఆయన చెప్పారు. తన అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులు ఎల్లప్పుడూ ఆసక్తిగా ఉండాలని, సంబంధాలను నిర్మించుకోవాలని, సమాజంలో మార్పుకు దోహదపడాలని ప్రోత్సహించారు. ముఖ్యంగా మహిళా విద్యార్థుల పట్టభద్రతను గర్వంగా ప్రస్తావిస్తూ, వారి విజయాలను అభినందించారు. బీఏ, ఎల్ఎల్బి, ఎల్ఎల్ఎం, పిహెచ్డి, ఎల్ఎల్డి పట్టభద్రులకు డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. విద్యా ప్రతిభను గుర్తిస్తూ, వివిధ విభాగాల్లో అగ్రగాములైన విద్యార్థులకు బంగారు పతకాలు, వెండి పతకాలు ప్రదానం చేశారు. డి. ఎస్.ఎన్.ఎల్.యూ. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) డి.సూర్యప్రకాశ్ అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ వేడుకను విజ్ఞానం, ప్రతిభను ప్రతిబింబించే స్మరణీయ సందర్భంగా నిలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంను కలిసిన రైల్వే డిఆర్ఎమ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియాను కలిశారు. ఆంధ్రప్రదేశ్లో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులు కొత్త రైల్వే జోన్ గురించి రైల్వే అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## అంబేద్కర్ విగ్రహానికి షెడ్ నిర్మాణ కోసం శంకుస్థాపన

**రెండు లక్షల రూపాయల సొంత నిధులతో షెడ్ నిర్మాణ పనులకు శ్రీకారం**

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసిన ఎమ్మెల్యే -ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపించి, ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా స్థానిక 29వ వార్డు పెంట వీధి స్కీమ్ బిల్డింగ్ ఏరియాలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి షెడ్ వేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పెంట వీధి ఏరియాలో శంకుస్థాపన పనులకి చేరుకోగా స్థానికులు పూల మాలలు వేసి ఎమ్మెల్యే వంశీ కి స్వాగతం పలికారు.ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి 29వ వార్డు పెంటవీధి స్కీమ్ బిల్డింగ్ ఏరియాలో 2 లక్షల రూపాయల సొంత నిధులతో డా”బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి షెడ్ నిర్మాణానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన చేసారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యంగా నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి షెడ్ నిర్మాణం చేపట్టడం నాకు లభించిన అదృష్టం అని 29వ వార్డు ప్రజలకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటానని ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమతి బుద్ధల అనురాధ, జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్, 29వ కూటమి వార్డు ఇంచార్జి గొలగాని రవిశ్వరరావు, తెలుగుదేశం అధ్యక్షులు ఉరికిటి గణేష్, జనసేన వార్డు అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్, బిజెపి అధ్యక్షులు దేవాడ శేఖర్, పెంట వీధి హౌసరబుల్ ప్రెసిడెంట్ బుజ్జి,ఇశ్రాయేల్,ప్రెసిడెంట్ పైడిరాజు, సెక్రటరీ శివప్రసాద్,చలపతి మహిళలు పెంట లక్ష్మి,వర లక్ష్మీ,ఎర్నమ్మ, పూజిత కూటమి నాయకులు చిన్ని, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

9వ పేజీ తరువాయి ..

కె.లలిత కుమారి వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం హోటల్ రాడిసన్ బ్లూ లో జరిగే కాన్ఫరెన్స్ లో పాల్గొనేందుకు ఋషికొండ హెలిపాడ్ నుండి 9-28 గంటలకు ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

## సమాజానికి దిశా నిర్ధేశకుడు గురువు!



మాధవధార, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని, "దిశా నిర్దేశకులు గురువు" లేననని, ఆధునిక విద్యతో పాటుగా మానవతా విలువలను విద్యార్థులకు బోధిస్తున్న "విలువల నిలయం బాలభాను విద్యాలయం" అని, ముఖ్య అతిథి ఎసిఎన్ ఇన్ఫోటెక్ చైర్మన్ డా.కమల్ బయిద్ పేర్కొన్నారు. విశిష్ఠ అతిథిగా పాల్గొన్న జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ మాస్టర్ ఇకె 1977 సం.లో 'బాలభాను విద్యాలయాన్ని స్థాపించారన్నారు.చిన్నారులను కేవలం విద్యావంతుల గానే గాకుండా వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అతిథులకు మాస్టర్ ఇకె గ్రంధాలను సత్యదేవ్ బహుకరించారు. స్కూలు కరె స్పాండంట్ బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ 'మాస్టర్ ఇకె శత జయంతి' ఉత్సవాలలో బాలభాను ఉపాధ్యా యులను సత్కరించడం ముదావహమన్నారు."మాస్టర్ ఇకె శత జయంతి మహోత్సవాలలో" భాగంగా యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సీహెచ్.వంశీకృష్ణ వర్మ, మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె.మాధవి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 'టీచర్స్ డే' సంబరాలను మురళీనగర్‌లోని 'బాలభాను విద్యాలయంకు చెందిన 30, నగరంలోని 13మంది మొత్తం 43 మంది ఉపాధ్యాయు లకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయసత్కార సభకు మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె.మాధవి స్వాగతం పలకగా, వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా101 గవర్నర్ కె.ద్వారకానాథ్ అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు నందూరి రామకృష్ణ, యు.శుభ, ఆర్ఆర్ఆర్ మహేష్, బాలభాను ట్రస్టీ వి.పార్వతి, ప్రిన్సిపాల్ ఎ.శుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ మనో రమణి పాల్గొనగా జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి హెచ్. శ్రీనివాసరాజు వందన సమర్పణ గావించారు.

## పవిత్రాలు సమర్పణ

సింహాచలం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న పవిత్ర ఉత్సవాల్లో భాగంగా పవిత్రాలు సమర్పణ వేడుక సాంప్రదాయంగా జరిగింది. ఆదివాసంలో ఉన్న పవిత్రాలను వైదిక పెద్దలు శిరస్సున ధరించి వేదమంత్రాలు, నాదస్వర మేళాతాళాల నడుమ బేడ ప్రదక్షణ పూర్వకంగా మూలవిరాట్ సన్నిధిలోకి వెళ్లి వరహానరసింహుడికి సమర్పించి అక్కడ నుండి ఆజ్ఞ తీసుకున్నారు. మొదట ఉత్సవ మూర్తులు గోవిందరాజు స్వామి, శ్రీదేవి, భూదేవి, చక్రనారాయణలకు, ఆల్వారులకు పవిత్రాలను సమర్పించారు. అనంతరం ఆలయంలో కప్పస్తంభం, బేడా మండపంలోని ఏకశిలా స్తంభాలు, ధ్వజస్తంభం, ఆలయ శిఖరం, భోగ మండపం శిఖరం, రాజగోపురం, ఉత్తర దక్షిణ రాజ గోపురాలకు పవిత్రాలను అర్చకులు సమర్పించారు. స్థానాచార్యులు డాక్టర్ టి. పి.రాజగోపాల్,ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, సీతారామచార్యులు నేతృత్వంలో అర్చకులు పంచరాత్ర ఆగమ శాస్త్రాన్ని అనుసరించి పవిత్రోత్సవాలను నాలుగువ రోజు వేడుకను ముగించారు.

## విశాఖలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు




విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

:జగత్ ప్రవక్త ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి 15వ శతాబ్ది జయంతి వేడుకైన ఈద్ ఏ మిలాద్-ఉన్-నబిని ముస్లిం సోదరులు విశాఖలో ఘనంగా జరుపుకున్నారు. సీరత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో వివిధ మసీదులకు చెందిన ముస్లింలు నగరంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. స్ప్రింగ్ రోడ్ లోని రిజర్వులైన్ మసీదు వద్ద ప్రారంభమైన శాంతి ర్యాలీ డాల్ఫిన్ జంక్షన్, మహిళా కళాశాల జంక్షన్, సెవెన్ హిల్స్ జంక్షన్, జగదాంబ జంక్షన్ మీదుగా వన్ టౌన్ కోటవీధి లోని హజ్రత్ ఇషాక్ మదిని ఔలియా రహితుల్లాలై వారి దర్గా వరకు సాగింది. ర్యాలీలో ఇస్లామిక్ జెండాలు చేతబట్టిన చిన్నారులు, తెల్లటి గుర్రాలు, ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు ప్రవక్త సూక్తులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు మునీర్ ఖాన్ బాబా ప్రధాన కార్యదర్శి జిలానీ, కోశాధికారి అసిఫ్, కార్పొరేటర్ బర్కత్ అలీ, కాంగ్రెస్ నేత హైదర్ అలీ సింకా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇసాక్ వ్యవస్థాపకులు షబ్బీర్, రఫీ తదితరులు మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు జగత్ ప్రవక్త మహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం వారు 1450 సంవత్సరాల క్రితమే పరిష్కారం చూపించారని ఆయన బోధనలు ప్రపంచ ప్రజలందరికీ ఆదర్శప్రాయమన్నారు. ర్యాలీ అనంతరం ఇషాక్ మదిని ఔలియా రహమతుల్లా అలై వారి దర్గా వద్ద ముస్లిం మత గురువులు ఫాతిహా నిర్వహించారు. ర్యాలీకు హాజరైన ముస్లింలకు నిర్వాహకులు తబరుక్ పంపిణీ చేశారు. ర్యాలీ సందర్భంగా నగర పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## సింహాద్రినాధుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

సింహాచలం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ దంపతులు, జస్టిస్ ఆర్. రఘునందన్ రావు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, ప్రోటోకాల్ అధికారి త్రిమూర్తులు, అర్చక స్వాములతో కలసి నాదస్వర, వేదమంత్రాలతోస్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనం అనంతరం, స్వామివారి దర్శనం చేయించారు అనంతరం వేదాశీర్వచనం చేశారు. న్యాయమూర్తులకు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలు అందజేశారు.

## పద్మనాభం మండలంలో బస్సులు ఆపకపోవడంపై ధర్నా చేసిన విద్యార్థులు, ప్రజలు



పద్మనాభం,సెప్టెంబరు 5,ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల వద్ద సింహాచలం, విజయనగరం బస్సులు ఆపలేదని నర్సాపురం జంక్షన్ వద్ద విద్యార్థులు, ప్రజలు శుక్రవారం విజయనగరం రోడ్డుపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు సుమారు రెండు గంటల పాటు ధర్నా చేయడంతో ఇరువైపుల కిలోమీటరు పొడవున ట్రాఫిక్ నిలిచిపోయింది.దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అయితే గత రెండు వారాల నుండి విజయనగరం, సింహాచలం పల్లెవెలుగు, మెట్రోబస్సులు చిన్నాపురం, తునివలస,నర్సాపురం, అర్జునపాలెం, మద్ది గ్రామాల వద్ద ఆపలేదని వారు డ్రైవర్లు, కండక్టర్లపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో బస్సులు ఆపుతున్నారని, దీంతో రాత్రి సమయాలలో గ్రామాలకు చేరుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆయా గ్రామాల వద్ద చెయ్యి ఎత్తగానే బస్సులను ఆపేవారని, మహిళలకు ఫ్రీ బస్సు అనేటప్పటి నుండి ఈ బస్సులను ఆపలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో డ్రైవర్లు స్పందించి ఈరోజు నుండి బస్సులను ఆపుతున్నట్లు చెప్పడంతో ధర్నా విరమించారు.


## 98వ వార్డులో వినాయకుని అన్నసమారాధన

సింహాచలం, సెప్టెంబరు 5,ప్రభాతవార్త



జీవీఎంసీ 98వ వార్డులో నరసింహ యూత్ ఫ్రెండ్స్, గణేష్ యూత్ ఫ్రెండ్స్, గణపతి యూత్ ఫ్రెండ్స్, గణేష్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలు, సందర్భంగా ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జీవీఎంసీ 98వ వార్డు కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం, కోపరేటివ్ అధ్యక్షులు కర్రీ అప్పలస్వామి పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నరసింహ యూత్ ఫ్రెండ్స్, గణేష్ యూత్ ఫ్రెండ్స్, గణపతి యూత్ ఫ్రెండ్స్, గణేష్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానంలో కార్పొరేటర్ పీవీ నరసింహం భక్తులకు అన్నప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో,ఫ్రెండ్స్ , 98 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాస్, రాజాన సత్యారావు,తెలుగు యువత అధ్యక్షులు గుసిడి అవినాష్, 232 బూత్ ఇంచార్జ్ మజ్జి చంద్ర శ్రీనివాసరావు, రౌతు రాంబాబు, బుర్లి కనకారావు, మజ్జి కోటేశ్వరరావు, దాసరి పైడిరాజు, గిడ్డి వెంకట రమణ, సాపోటయిన వంశీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో యూరియా కోసం ఎరువుల షాపువద్ద రైతుల పడిగాపులు



పద్మనాభం, సెప్టెంబరు 5,ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో ఉన్న ప్రైవేటు ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు గాస్తున్నారు. మండలంలో ఇటీవల వరినాట్లు పుర్తయ్యాయి. అయితే ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురవడంతో రైతులు ఇదివరకే వరి నాట్లు పూర్తి చేసి ఉన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలలో వరినాట్లు సమృద్ధిగా వేసారు. దీంతో యూరియా అందరికి అవసరం రావడంతో ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా చాలడంలేదు.దీంతో రైతులు ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం పడిగాపులు గాస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఆశలేదా మేరకు రైతులకిచ్చిన రెండు బస్తాల యూరియా చాలడంలేదని రైతులు వాపోతున్నారు.అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# డామిట్.. కథ అడ్డం తిరిగింది?

### కోటి లింగాల నిర్మిత మహా గణపతి నిమజ్జనంపై నీలి నీడలు...? -ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లింగాలు భూమిలోనికా....సముద్రంలోనికా......? -శ్రీ సుందర వస్త్ర మహా గణపతి చీరలపై ఉత్కంఠ....!



గాజువాక,సెప్టెంబర్5,ప్రభాతవార్త

తాను ఒకటి తలస్తే....దైవం ఒకటి తలచినట్లు గాజువాక లంకా మైదానంలో, పశ్చిమ నియోజకవర్గం కొత్త నక్కవాని పాలెంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో ఏర్పాటు చేసిన కోటిలింగాల నిర్మిత మహా గణపతి మండపాల నిర్వాహకుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలకలా అయ్యింది. భక్తి ముసుగులో భక్తులు విశ్వాశాన్ని సొమ్ము చేసుకొని కోట్లు మింగేద్దాం అని రంగంలోకి దిగిన నిర్వాహకులకు తాము రాసుకున్న కథ అడ్డం తిరిగింది. అనుమతులు లేవని అధికారులు అడ్డుపడడంతో అనుకున్న సమయం కన్నా ముందే నిమిజ్జనం చేయవలసిన పరిస్థితి దాపురించింది. కిందటఏడాది కోటిన్నరకు పైగా మింగేసిన బెల్లం వినాయక పెద్దలు ఈసారి 2కోట్లకు ప్లాన్ గీసినట్టు తెలుసుకున్న గణనాధుడు ముందుగానే మేల్కొన్నట్లున్నాడు. నిర్వాహకుల పూజలు పుణస్కారాలు కన్నా... ప్రజల ఆయురారోగ్యాలే మిన్న అనుకున్నాడేమో గణ నాధుడు 9రోజులకే క్లోజ్ చేసి నిర్వాహకులకు ఝలక్ ఇచ్చాడు. కొలువైన నాటినుంచి నిర్వాహకులకు గొంతులో పడ్డ యాలక్కాయలా ప్రతి నిముషం నిర్వాహకులకు ఏదో రూపంలో చేసిన తప్పులను గణపతయ్య కళ్ళముందు ఉంచిన వాటిని పట్టించుకోకుండా...నిర్వాహకులు ధనార్జనే ప్రధాన ద్యేయంగా అధికారులకు నాలుగు పారేస్తే, ప్రజాప్రతినిధులు లను ప్రసన్నం చేసుకుంటే ఏ వినాయకుడిని ప్రతిష్టించిన,ఎలా నిమజ్జనం చేసిన అడిగే నాధుడు ఉండడు,దింతో ఏదొక పేరుతో అడుగడుగున అందిన కాడికి బిందెలతో,పెట్టెలతో దోచేయ్యాలన్న నిర్వాహకుల కలలకు గణ నాధుడు బ్రేక్ చేసాడు. తాను పెంచిన పామే...తనను కాటేసినట్లు తాను ప్రతిష్టించిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కోటిలింగాల నిర్మిత మహా గణపతి తన మెడకె చుట్టుకున్నాడు. దింతో నిర్వాహకుల పరిస్థితి ముందు నుయ్యి....వెనుక గొయ్యి లా ఉంది. ఎన్ని ఆటంకాలు ఉన్న,ఎంతమంది అడ్డుకున్న దైవనుగ్రహం ఉంటే విజయం తథ్యం....అది జగమెరిగిన సత్యం. మరి దైవమే తిరగబడితే దాన్ని పర్యావసం ఎలా ఉంటాదో చెర్రీ గ్యాంగ్ ని...లంభోదర దండుని అడిగితే కళ్ళ ముందర ఉంచుతారు.

### నిమజ్జనంతో బయట పడనున్న అసలు కథ......

గాజువాక లంకా మైదానంలో లక్ష చీరలతో ఏర్పాటు చేసిన శ్రీ వస్త్ర సుందర మహా గణపతి నిమజ్జనం పై భక్తులకు ఆసక్తి నెలకొంది. తోలుత ఉచితంగా చీరలు పంపిణీ చేస్తారని, ఇప్పుడు ప్రతీ చీరకు వెల కడతారని ప్రచారం సాగుతుంది. ఉచితంగా కాకుండా పైసలు రూపంలో చీరలు భక్తులకు అందిస్తే మంత్రం అధికారులు నిర్వాహకులకు చురకలు పెట్టడం ఖాయంగా కనబడుతుంది. ఎట్టొచ్చి పర్యావరణానికి విఘాతం కల్గించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో నిర్మిత మైన కోటిలింగాల మహా గణపతిని ఎలా నిమజ్జనం చేస్తారో...? అన్న సస్పెన్స్ కొనసాగుతుంది. భూమిలో పెట్టకూడదు, సముద్రంలో నిమజ్జనం చేయకూడదు,పోనీ భక్తులకు పంచేద్దాం అంటే అవి పరి పూర్ణమైన లింగాలు కాదు లింగాల అచ్చులు. ఎలా చూసిన హిందూ సంఘాల ప్రతినిధుల, పర్యావరణ పరిరక్షణ ప్రేమికుల, నోటీసులు అందుకున్న అధికారుల అగ్రహానికి నిర్వాహకులు గురికాక తప్పదు అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### చట్టం ఏమి చెబుతుందంటే......

పర్యావరణ కాలుష్యం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్, 1986ప్రకారం పర్యావరణానికి హానికరంగా వ్యవహరించే వ్యక్తులు, సంస్థలపై 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయి. ఇక నీటి ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్ చట్టం, 1974,గాలి ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ యాక్ట్ 1981 గాలిని కాలుష్యం చేస్తే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నేరుగా కేసులు నమోదు చేసే అధికారాన్ని కలిగి ఉంది. భారత రాజ్యాంగం 48-ఎ, 51-ఎ (జి) ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం, అటవీ సంపదను కాపాడటం ప్రభుత్వం, పౌరుల రాజ్యాంగబద్ధ కర్తవ్యమని స్పష్టంగా పేర్కొనబడింది. సుప్రీంకోర్టు కూడా అనేక తీర్పుల్లో పర్యావరణ పరిరక్షణను ప్రాధాన్యతగా పేర్కొంది. ఎంసి. మెహత వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1987-ఒలేమ్ గ్యాస్ లీక్ కేస్) హాని కలిగిస్తే, నష్టపరిహారం చెల్లించాలి" అనే అబ్సల్యూట్ లయబిలిటీ. సుభాష్ కుమార్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (1991) కేసులో "శుద్ధమైన నీరు, గాలి అనేవి ఆర్టికల్ 21 కింద ప్రతి పౌరుని మౌలిక హక్కులు" అని తీర్పు చెప్పింది. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016, జీవ వైవిధ్య చట్టం, 2002 అమల్లో ఉండగా, వాటి ఉల్లంఘనపై శిక్షలు విధించే అధికారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్స్ కి ఉంది. నిపుణులు అభిప్రాయం ప్రకారం "పర్యావరణ పరిరక్షణ అంటే కేవలం ప్రభుత్వపు బాధ్యత కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమే. చెట్లు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, జలవనరులను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణం అందించవచ్చు" అని సూచిస్తున్నారు. మరి సుప్రీం కోర్ట్ గైడ్ లైన్స్‌ను గౌరవిస్తారా..?లేదా..?అధికారులు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటారా..?లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీరామమూర్తి బాధ్యతలు స్వీకారం



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్(సూపర్ బజార్) మేనేజింగ్ డైరెక్టర్‌గా పి.శ్రీరామమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతవరకు ఆయన పార్వతీపురంలో జిల్లా సహకార శాఖ అధికారిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు రెండు నెలల క్రితమే ఆయనకు బదిలీ ఉత్తర్వులు జారీ అయినప్పటికీ సాంకేతిక పరమైన కారణాలతో సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడంలో జాప్యం జరిగింది. ఇక్కడ ఎండిగా పనిచేసిన శ్రీనివాసరాజును ప్రభుత్వం బదిలీ చేయడంతో ఇన్చార్జిగా జిల్లా సహకార శాఖ అధికారి టి. ప్రవీణ వ్యవహరించారు. సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన శ్రీరామమూర్తి మాట్లాడుతూ సూపర్ బజార్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సంస్థను లాభాల బాటలో నడిపించడంతోపాటు వినియోగదారులకు నాణ్యమైన సరుకులు సరసమైనా ధరలకు అందిస్తామన్నారు. ఉన్నతాధికారులు, ఉద్యోగుల సహకారంతో సూపర్ బజార్ కు పూర్వవైభవం తీసుకొస్తామని ముఖ్యంగా జాయింట్ కలెక్టర్, సంస్థ చైర్మన్ మయూర్ అశోక్ సహకారంతో సూపర్ బజార్ ను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తామని పి. శ్రీరామమూర్తి తెలిపారు.

## ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం సహజం


### పదవీవిరమణ చేసిన ఎస్ఐకు ఘనంగా వీడ్కోలు



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం సహజమని, అది వృత్తిలో భాగమని ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి అన్నారు. పోలీసు శాఖకు సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన టూటౌన్ ఎస్ఐ దాసరి రాము, ఆయన సతీమణి జమున ను ఏసీపీ ఘనంగా సన్మానించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఓ హెూటల్‌లో పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మణమూర్తి పదవి విరమణ పొందిన దాసరి రాము పోలీస్ శాఖకు అందించిన సేవలను కొనియాడి శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలు, బహుమతులతో ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. 1987వ సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవలందిస్తూ ఎస్ఐ స్థాయికి చేరిన దాసరి రామును ఏసీపీ అభినందించారు. పదవి విరమణ పొందిన తర్వాత కూడా శాఖ పరమైన సహాయ, సహకారాలు పొందవచ్చన్నారు. సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవి విరమణ చేసిన దాసరి రాము ఆరోగ్యంతో జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సతీష్, మన్మధరావు, ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో ఆరుతడి పద్ధతులలో వరిసాగుపై రైతులకి అవగాహన



పద్మనాభం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

మండలంలో అయినాడ, కోరాడ, మద్దిగ్రామం, గందవరం, మజ్జిపేట గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకి శుక్రవారం వరిసాగులో ఆరుతడి పద్ద తులపై అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే ఈ ఆరుతడి పద్దతులు వల్ల కలిగే ప్రయోజ నాలను అధికారులు రైతులకు వివరించారు. అలాగే పంటపొలాలలో ఫీల్డ్ వాటర్ ట్యూబ్ ను ఏర్పాటు చేసి, దానివల్ల నీరు ఆదా అవడమే కాకుండా పిలకలు శాతం ఎక్కువగా వచ్చి అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.

## ఒలేసి ప్రసాద్ రావుకు 'డా.అంబేద్కర్ సేవా రత్న' అవార్డు



గాజువాక,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త

ప్రముఖ జర్నలిస్ట్ ఒలేసి ప్రసాద్ రావు కు డాక్టర్ అంబేద్కర్ సేవారత్న అవార్డు దక్కింది. సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ అవార్డు ను ప్రధానం చేసారు. గాజువాక శ్రీనగర్ ప్రాంతంలో కుటుంబంతో గత కొన్ని సంత్సరాలుగా నివాసం ఉంటు గత 30ఏళ్లుగా పాత్రికేయునిగా అనేక ప్రముఖ పత్రికల్లో పని చేస్తూ ప్రస్తుతం సూర్య ఉత్తరాంధ్ర బ్యూరో గా విధులు నిర్వహిస్తున్న ఒలేసి ప్రసాదరావుకు పత్రికరంగానికిచేస్తున్నసేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుంచినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా "బీజేవి న్యూస్ టీవీ"ను ఆవిష్కరించారు. ఈ అవార్డు ఒలేసి ప్రసాదరావుకు దక్కడంతో పలువురు పాత్రికేయులు,పాత్రికేయ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, కుటుంబ సభ్యులు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేసారు. వివిధ రంగాల అతిరథ మహారథులు, ప్రతిష్టాత్మక అతిథులు హాజరైన ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు రాము, వేణుగోపాల్, చైల్డ్ రైట్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో ఈద్ మిలాద్-ఉన్-నబీ

గాజువాక, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగను గాజువాక ప్రాంతంలోని ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ముఖ్యంగా మహమ్మద్ ప్రవక్త 1500వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం గాజువాక సున్ని జామా మసీదు నుండి శాంతి యాత్ర నిర్వహించారు. అజిమాబాద్ వీధుల్లో తిరుగుతూ కనితి రోడ్డు, గాజువాక మెయిన్ రోడ్ నుండి బీసీ రోడ్ చేరుకొని బీసీ రోడ్ల గల బాబా సయ్యద్ మదీనా దర్గా వద్ద ఫాతిహా ఆరాధన చేసిన అనంతరం బీసీ రోడ్లో ఈద్గా మైదానంలో జెండా ఎగరవేసారు. ఈ శాంతి యాత్ర సుమారు ఐదు కిలోమీటర్ల మేర సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా మహమ్మద్ ప్రవక్త భోదనలు మానవాళికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఆయనమార్గంలో మనమంతా నడవాలని అన్నారు. ఏపీ లోని,గాజువాక లోని ముస్లిం సోదరులకు, సోదరి మణులకు ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అజిమబాద్ సునీ జామా మసీద్ నిర్మాణానికి,షాదీ ఖానా నిర్మాణానికి కృషి చేస్తానని పల్లాతెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 66 వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, ముస్లిం ప్రతినిధులు, సంఘాలు, కమిటీసభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూజ మహోత్సవం

గాజువాక,సెప్టెంబర్ 05,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గాంధీ బొమ్మ కమ్యూనిటీ సెంటర్లో శుక్రవారం గురు పూజ మహోత్సవం సందర్భంగా కణితి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో కణితి హై స్కూల్ లెక్కల ఉపాధ్యాయులు బి.నాగ మోహన్ రావు ను ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి,పుష్ప గుచ్చానిచ్చి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ గురువులు అందరికి వందనాలు అని,గురు పూజ శుభాకాంక్షలు తెలిపారు. లెక్కలు మాస్టారు భీమవరపు. నాగ మోహన్ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి 87వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్, కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ కలాం ప్రోమో ఆవిష్కరించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు

### నెలరోజుల పాటు స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో కలాం జయంతి ఉత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఈ నెల 15 నుండి అక్టోబర్ 15 వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తున్న "జయహెూ కలాం ఆప్ కో సలాం" మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల ప్రోమోను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రుషికొండ హెలిప్యాడ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం యువతకు,విద్యార్థి సమాజానికి సమాజానికి స్ఫూర్తి నింపిన మహెూన్నత వ్యక్తి అని ఆయన ఆలోచనలను విద్యార్థి సమాజానికి చేరువ చేస్తున్న స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ను అభినందించారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ కలలు కనండి ఆ కలలను సాకారం చేసుకోండి అంటూ విద్యార్థి సమాజంలో నూతన ఉత్తేజాన్ని అందించిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని, తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ కే దక్కుతుందని, ఈ నెలరోజులు పాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో అబ్దుల్ కలాం ఆలోచనలు అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పది ప్రభుత్వ విద్యా సంస్థలలో అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం

### సింహాచలంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శుల పర్యటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని ఇద్దరు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు దర్శించుకున్నారు భారత ప్రభుత్వం, న్యాయ, న్యాయ మంత్రిత్వ శాఖ, న్యాయ వ్యవహారాల విభాగం కార్యదర్శి డాక్టర్ అంజు రతి రాణా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీమతి దీప్తి గౌర్ ముఖర్జీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఇద్దరు ప్రముఖులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పి.ఆర్.ఓ.నాయుడు స్వాగతం పలికారు ముందుగా వారికి ఆలయ ప్రాశస్త్యం గురించి వివరించి, సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానికి ముందు అతిథులు ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్రమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు అనంతరం, స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు దర్శనా నంతరం ఆలయ అధికారులు డాక్టర్ అంజు రతి రాణా, దీప్తి గౌర్ ముఖర్జీలను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం వారికి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## సింహాచలం దేవస్థానం, వేద పండితులు రిటైర్డ్ వడల ఆంజనేయ శర్మ మృతి


విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానం, వేద పండితులు రిటైర్డ్ వడల ఆంజనేయ శర్మ (83) అకాల మరణం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గురువు గురువారం రాత్రి ప్రహ్లాదపురం లోగల, ఆయన నివాసంలో మరణించారు. శుక్రవారం మధ్యాహ్నం సింహాచలంలో గల స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు గురువు స్వస్థలం కోనసీమ జిల్లాలోని ఏనుగు మహల్ గ్రామం విద్యాభ్యాసం, తదుపరి జ్యోతిష్యం, ఉప్పులూరి గణపతి శాస్త్రి, పలువురు పేరుందిన వేద పండితులు పరిరక్షణలో వేద విద్యను అభ్యసించి సింహాచల దేవస్థానంలో కృష్ణ యజుర్వేదం, పండితులుగా ఉద్యోగాన్ని పొందారు. గురువు మృతి పట్ల దేవస్థానం ఉద్యోగులు పలువురు ప్రముఖులు, భౌతిక కాయాన్ని సందర్శించి అంతిమ నివాళులు అర్పించారు.

## ఏపీ నగరాలు వెల్ఫేర్ అండ్ డవ్ లప్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మజ్జి సోమేష్

గాజువాక,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త



ఏపీ నగరాలు వెల్ఫేర్ అండ్ డవ్ లప్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రముఖ గుత్తే దారుడు,టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి సోమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారిసేసింది. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం నగరాల వీధిలో నివాసం ఉంటున్న మజ్జి సోమేష్ జీవీఎంసీ 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, నిస్వార్థపరుడైనా మజ్జిసోమేష్ నియామకంపట్ల వార్డ్ తెదేపా శ్రేణులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికపట్ల అభిమానులు, కూటమి నేతలు, స్నేహితులు, బంధువులు మజ్జి సోమేష్‌కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేసారు. తనకు ఈ పదవి వచ్చే విదంగా కృషి చేసిన ప్రతీఒక్కరికి ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/5/2025 10:47 PM Page 1






## మహా నాటకం..

- ప్రజలకు చుక్కలు చూపిస్తున్న ఆర్అండ్‌బి అధికారులు
- ప్రహసనంగా మారిన ఇనుప గడ్డర్‌ల ఏర్పాటు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న 20 గ్రామాల ప్రజలు

**అనకాపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కు కేరాఫ్ అడ్రస్ ఆర్అండ్‌బి శాఖ. ఈశాఖ పని తీరును ప్రజలు మెచ్చుకున్నది ఏనాడూ లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో దిగువ స్థాయి అధికారుల లెక్కలేని తనమో లేక రాజకీయ నాయకుల వత్తిడిలో తెలియదు కానీ ఈ శాఖ చేపట్టిన చర్యలు వలన 20 గ్రామాల ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనకా పల్లి టూ అచ్యుతాపురం రోడ్ విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఎపుడో బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జిలు కుంగిపోయి కూలడానికి సిద్దంగా ఉన్నాయి. వీటిపై వందలాది హెవీ వెహికల్స్ రేయింబవళ్ళు తిరుగుతున్నాయి. వీటిని నిరోధించాల్సిన ఆర్అండ్‌బిశాఖ అధికారులు ఈరోడ్‌లో భారీ వాహనాలు నిషేధం అని బోర్డు పెట్టి చేతులు దులుపుకుంది. ఐదు రోజుల క్రితం భారీ వాహనాలు ఈ రోడ్ లో వెళ్లకుండా బైపాస్ జంక్షన్ వద్ద గడ్డర్ ఏర్పాటు కు సిద్ధం అయ్యారు. మధ్యాహ్న సమయంలో పనులు చేపట్టారు. నాలుగు వైపులా సుమారు ఆరు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు అవస్థలు పడ్డారు. రోడ్ కు అడ్డంగా పనులు చేపడుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రించడానికి కనీసం ట్రాఫిక్ పోలీసులకు సమాచారం కూడా ఇవ్వలేదు. ఈ కారణంగా గంటలకొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. బస్సుల్లో, ఆటోలో మహిళలు, చిన్న పిల్లలు, వృద్దులు ఉన్నారు. వివిధ కంపెనీలకు వెళ్లే ఉద్యోగులు సైతం ఈ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు.



విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సీఐ వెంకటరమణ సిబ్బంది తో వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేసారు. మహా నాటకం....ఏర్పాటు చేసిన ఇనుము గడ్డర్లను మరుసటి రోజు తీసివేశారు. ఎందుకు ఏర్పాటు చేసారో, ఎందుకు తొలగించారో తెలీదు. లారీ ఢీ కొనడం వలన గడ్డర్ దెబ్బతిందని అధికారులు చెప్పి మళ్లీ మరుసటి రోజు ఏర్పాటు చేసారు. మళ్లీ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు. శుక్రవారం తెల్లవారుజామున ఒక హెవీ వెయిట్ లారీ గడ్డర్ ను ఢీ కొంది. పక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. ఆ సమయంలో ట్రాఫిక్ లేకపోవడం వలన ప్రమాదం తప్పింది. మళ్లీ గడ్డర్ ఏర్పాటు... ట్రాఫిక్ ఇబ్బందులు. విచిత్రం ఏమిటంటే ఏ లారీ గడ్డర్ ను ఢీ కొట్టిందో సదరు వాహనాన్ని ఎటువంటి కేసు నమోదు చేయకుండా విడిచిపెట్టేసారు. ఈ ఎపిసోడ్ లో కొన్ని ట్విస్ట్ లు ఉన్నాయి. సహజంగా భారీ వాహనాలు ఈ రోడ్ లో రాకుండా ఒక కానిస్టేబుల్ ఉండేవారు. వారం రోజులు గా సదరు కానిస్టేబుల్ కనిపించలేదు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్దనే ఈ గడ్డర్ ను ఎందుకు ఏర్పాటు చేసారు ? గడ్డర్ ను ఢీ కొన్న రెండు వాహనాలపై కేసులు ఎందుకు నమోదు చేయలేదు ? కేసులు ఎలాను నమోదు చేయడంలేదు కనుక ఏ రాత్రి వేళల్లో గడ్డర్ ను లారీలు ఢీ కొట్టే అవకాశం ఉంది కనుక అధికారులు తగు జాగ్రత్తలు ఎందుకు తీసుకోవడం లేదు ? మా లారీల జోలికి వస్తే మర్యాదగా ఉండదని వార్నింగ్ ఇచ్చిన అధికార పార్టీ నాయకుడు ఎవరు ? ఏ రకంగా చూసినా ఈ గడ్డర్ ఎపిసోడ్ ఎక్కువ రోజులు కొనసాగే అవకాశాలు లేవు. ఈ రోడ్ మీదుగా అయితే సమయం, ఖర్చు కలిసివస్తుంది కనుక ఇద్దరు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నట్లు భోగట్టా. డీఈ వివరణ....రెండు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఈ గడ్డర్ ను ఢీ కొట్టిన వాహనాలపై ఎటువంటి కేసులు ఎందుకు నమోదు చేయలేదని ఆర్ అండ్ బి డీఈ నరసింహం ను వివరణ కోరగా ఇంకొకసారి జరిగితే చర్యలు చేపడతామన్నారు. రాజకీయ నాయకులకు చెందిన వాహనాలు కనుక విడిచిపెట్టారా అని ప్రశ్నించగా అటువంటిది ఏమీలేదని చెప్పారు.

## డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు

**చోడవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు శుక్రవారం కళాశాలలో గురువులందరికీ ఘనంగా శాలువలు, పండ్లు,ఫలహారాలు, పూలతో ఘనంగా అన్ని డిపార్ట్మెంట్ల వారీగా గురువులకు పూజ చేసి ఆశీర్వాదాలు పొందారు. ముందుగా ప్రధానాచార్యులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ని సన్మానించారు. గురుపూజోత్సవ ప్రాముఖ్యతను గురించి కళాశాల విద్యార్థులు గాయత్రి , వెంకటలక్ష్మి, భార్గవి వివరిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ప్రతి గురువును సత్కరించుకోవడం విద్యార్థులుగా, ఒక బాధ్యతగా భావించాలని తెలియజేశారు. కార్యక్రమ అనంతరం వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ఇతర అధ్యాపక్నులదరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మానం అందుకున్న అధ్యాపకులు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్నభారతి ,బి పిచ్చమ్మ, డి.మాల్యాద్రి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి , డాక్టర్ రాధాకృష్ణ,డాక్టర్ మల్లిబాబు, వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ , డాక్టర్ సూర్యవతి, సిహెచ్ సుధీర్,డాక్టర్ జ్యోతి , డాక్టర్ సంధ్య శ్రీ,, డాక్టర్ కృష్ణారావు, వెంకటేష్, డాక్టర్ వాసు రాజు, సరస్వతి,రామలక్ష్మి,కోమల,కామర్స్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్ గణేష్ అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్ మిలాన్ నబి పండగ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పలు ముస్లిం గ్రామాల్లో ఈద్ మిలాన్ నబి పండుగ ను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి జాతీయ రహదారిని అనుకుని ఉన్న జెండా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వీరు గ్రామాల్లో తిరిగి ముస్లిం సోదరు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో పాటు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పెద్ద బోదిగలం సర్పంచ్ మున్నిషా బేగం ,పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకుడు అజీం, పలు గ్రామాలకు చెందిన ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## మాకవరపాలానికి ఇద్దరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**మాకవరపాలెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**



మాకవరపాలెం మండలం శెట్టిపాలెం యూపీస్కూల్ చెందిన చిటికెల దేవి, మాకవరపాలెం హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు రవి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ చేతుల మీద అవార్డులు స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గారి అప్పారావు నాయుడు పాల్గొన్న కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జిల్లా అవార్డు అందుకున్న దేవి, శెట్టిపాలెం యు.పి.స్కూల్లో పనిచేస్తూ స్థానిక సర్పంచ్ అల్లు రామునాయుడు సహకారంతో కొత్త బడిన ప్రభుత్వ పాఠశాలను విద్యార్థి హాజరు గణనీయంగా పెంచడంలో టీచర్ దేవి ప్రముఖ పాత్ర పోషించారు. కూతురిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉపాధ్యాయులకే ఆదర్శంగా నిలిచిన దేవి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడం సర్వసాధారణం. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవ జ్ఞాన ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయి అంటూ ప్రచారం చేస్తుంటారు. అయినప్పటికీ ప్రభుత్వ పాఠశాల చెందిన ఉపాధ్యాయుల పిల్లల మాత్రం ప్రైవేటు పాఠశాలలను చదవడం విశేషం. దీనికి భిన్నంగా ఉపాధ్యాయురాలు దేవి, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం తన ఉపాధ్యాయ వృత్తిపై విశ్వాసంతో మన పిల్లలను తన బడిలోనే చేర్పించడం పట్ల సర్పంచ్ రామునాయుడు సహా పలువురు ఉపాధ్యాయురాల దేవిని ఆశిస్తున్నారు. అదేవిధంగా మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న దలియా రవి జిల్లా అవార్డు అందుకున్నారు. మా కూర పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యాభ్యాసం చేసి ఏ పాఠశాలకు ఫిజికల్ డైరెక్టర్ గా కాకుండా ఇది నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కనబడడంలో రవి కీలక పాత్ర వహించారు. జిల్లా అవార్డు అందుకున్న రవిని పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు ప్రశంసించారు.

## మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ సత్కారం

**గొలుగొండ ఆగస్టు 5, ప్రభాతవార్త**





జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ పురస్కారాలను హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 2025 సంవత్సరానికి సంబంధించి అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగుంపేట హైస్కూల్ ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుడు తమ్మిల మాణిక్యం, చోద్యం హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు టి వి రమణ ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా డీఈవో అప్పారావు నాయుడు, ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అవసరాల గల పిల్లలు కు బోధన అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థులను తీర్చిదిద్దిన విధానంపై గుర్తింపు తీసుకొచ్చారన్నారు. చోద్యం వ్యాయామ ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడు టీవీ రమణ విద్యార్థులను క్రమశిక్షణ వివిధ ఆటలు పోటీల్లో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దారన్నారు. ఎంఈఓ 1, ఓ సత్యనారాయణ, ఎంఈఓ 2,జి. కృష్ణ ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, అధికారులు ప్రశంసిస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిసొల్ల సోమేష్

**చోడవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

చీడికాడ మండలం తురువోలు జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న సిరిసోళ్ళ సోమేశ్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుకు ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా, శుక్రవారం గురుపూజోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణ ఘనంగా సన్మానించి ప్రశం సాపత్రాన్ని అందజేశారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కూడా అభినందించారు ఈ సందర్భంగా తురువోలు మండల ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు సోమేష్ 1991 93 సంవత్సరంలో చోడవరంలో బీఎస్సీ పూర్తి చేశారు మిత్రులు అందరూ ఆనందం వ్యక్తంచేశారు.



## రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గునుపూడి కాగిత బంగారమ్మపేట నక్కపల్లి సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలను ఎంపీడీవో దెందు కూరు సీతారామరాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రాల వద్ద నిల్వ ఉన్న యూరియా ఎరువులకు సంబంధించిన నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు రైతులతో యూరియా వాడకానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అవసరమైన మేరకు రైతులకు ఎరువులను నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలని, వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఎరువులు పంపిణీకి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు పై వీఆర్వో, మహిళా పోలీసులు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలసి చర్చించారు. ఎక్కడ అవకతవకలు జరిగిన క్షమించేది లేదని హెచ్చరించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదినం

**కసింకోట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట నూరు మసీదులో మహమ్మద్ ప్రవక్త 1500వ వేడుకలు శుక్రవారం ఘనంగా ముస్లిం సోదరులు నిర్వహించారు. బయ్యవరం దర్గా నుండి ఊరేగింపుగా కసింకోట నూరు మసీదుకు చేరుకున్నారు. అక్కడ మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ప్రార్థనలు జరిపి, అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి దివ్య జ్యోతిని కొనియాడారు. సమాజానికి నైతిక విలువలు బోధించారని ఆయన బోధనలో ప్రతి ఒక్కరు ఆచరించాలని నూరు మసీదు అధ్యక్షుడు ఎస్కే బాబర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ప్రసంగించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ఎస్సై లక్ష్మణరావు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖలీమ్ ఆజాద్ , మోలానా నసీం అక్తర్,నూర్ మసీద్ కార్యదర్శి ఎస్.ఎం.ఏం. ఆలీ, ఎం. ఎ.రబ్బానీ,నూర్ నభి ,ముస్తఫా ఆలం,ఫజిల్ రహ్మాన్, ఐ.ఎం.షరీఫ్,సయ్యద్ సలీం అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 2025 సంవత్సరానికి సంబంధించి అనకాపల్లి జిల్లా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవారు లు జిల్లాలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులకు డీఈవో అప్పారావు నాయుడు, ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ల చేతుల మీదుగా అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. నక్కపల్లి మండలానికి సంబంధించి అవార్డులు అందుకున్న వారిలో డి.ఎల్.పురం1 పాఠశాలలో పనిచేస్తున్న కాళింగ సతీష్, దేవవరం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న డిఆర్కె శాస్త్రి, నక్కపల్లి బాలిక ఉన్నత పాఠశాలలో పని చేస్తూ సోషల్ ఉపాధ్యాయురాలు అని శెట్టి సత్యవతి, చిన్నదొడ్డుగల్లు ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేస్తున్న కే రాజేష్‌లు అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఎంఈఓ నరేష్‌తో పాటు అదనపు ఎంఈఓ దొర, పలువురు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## ఘనంగా గురుపూజ దినోత్సవ వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గొడిచర్ల ఉన్నత పాఠశాల నందు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు సత్య కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ముగ్గురు ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి అవార్డులను అందజేశారు. అవార్డు గ్రహీతలు ఎన్. ఆదినారాయణ (సోషల్), షేక్ యాస్మిన్ (స్పెషల్ ఎడ్యుకేషన్), ఏ నాగార్జున (ఆర్ట్ ఎడ్యుకేషన్)కి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థుల సమక్షంలో సత్కరించారు.

## చిన దొడ్డి గళ్ళు హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని చిన దొడ్డి గళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో సర్వేపల్లి రాధా కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంలో ఉపాధ్యాయు లది గురుతర బాధ్యతని విద్యార్థులకు గురుపూజోత్సవ విశిష్టత ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు వై. వెంకటరమణ, ఎం. సాంబశివరావు ఎన్. సాంబశివరావు, ఎం.ప్రసాద్ తదితరులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అవంతి కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**మాకవరపాలెం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు బోధించడం ద్వారా తన విజ్ఞానం వృద్ధి చెందుతుందని భావించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాజీ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఎమ్. శ్రీనివాసరావు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వన చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సి.మోహన్ రావును ముఖ్య అతిథులతో కలిసి ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి అంటే ప్రస్తుత పోకడలపై అవగాహన పెంచుకొని, మెలకువలతో విద్యా బోధన చేయాలన్నారు. అదే విధంగా అధ్యాపకులు నేర్పించే విషయాలను క్రమశిక్షణతో నేర్చుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జె.శ్రీకుమార్( జేఎన్టీయూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్) మాట్లాడుతూ అధ్యాపకులు విష పరిజ్ఞానాన్ని వాస్తవ సంఘటనలతో బోధిస్తే విద్యార్థులకు సులభతరంగా అవగాహన చేసుకునే అవకాశం ఉందన్నారు. అధ్యాపకులు నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో 4సంవత్సరాలు ఇంజనీరింగ్ విద్యలో కష్టపడి చదివితే, 40 సంవత్సరాల జీవితం సుఖమయం అవుతుందన్న విషయం ప్రతి విద్యార్థి గ్రహించాలన్నారు. కార్యక్రమంలో అవంతి ప్రిన్సిపల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ గురువులు విద్యార్థులకు క్రమశిక్షణ, గుణగణాలు పెంపొందించేందుకు, విలువలతో కూడిన విద్య అందించాలని అభిప్రాయపడ్డారు. బాధ్యతతో జీవించడానికి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికి నైపుణ్యంతో కూడిన విద్య ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలోఎస్.శ్రీనివాసరావు(గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ అనకాపల్లి), సిహెచ్ రాజు (మెకానికల్ ఇంజనీర్ నర్సీపట్నం పాలిటెక్నిక్) బ్రహ్మకుమారిస్ కుమారి విద్య, అవంతి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావులకు చైర్మన్ చేతుల మీదుగా ఘనంగా సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థి, విద్యార్థులు అవంతి పరిపాలనాధికారి దానియేల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి 89 రకాలతో ప్రసాదం..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోనే కోమటిపేట జమ్మి చెట్టు వద్ద వినాయక నవరాత్రులు భాగంగా శుక్రవారం స్వామివారికి 89 రకాల తో కూడిన ప్రసాదంగా నైవేద్యంగా పెట్టారు. బాల గణపతి యూత్ కోమటి పేట సభ్యుల ఆధ్వర్యంలో శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రావణ భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని వినాయకుని ప్రసాదం స్వీకరించాలని కోరారు.

## విద్యార్థుల ఉన్నతికి గురువులే ఆధారం

**కసింకోట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



కసింకోట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కసింకోట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని తొమ్మిది మంది ఉత్తమంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ఒక అంగ న్వాడీ టీచర్ని సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి డి వి కె గుప్తా, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర రావు మాస్టారు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత కి, దేశాభివృద్ధికి తరగతిలోనే పునాది పడుతుందని వారు అభ్యున్నతికి ఎల్లవేళలా కష్టించి పనిచేసే వారు గురువులేనని విద్యార్థుల్లోని సృజనాత్మకత ను వెలికి తీసి వారిని దేశాభివృద్ధికి ప్రయోజకులుగా తయారు చేసేవారు ఉపాధ్యాయలేనని ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లపాలెం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ , సురేష్ కుమార్, కే సూర్యనారాయణ, వై.శ్రీనివాసరావు , మల్ల కోటేశ్వరరావు, వి.రమేష్ మాస్టారు, డి.పి.ఎం.జెడ్.పి హెచ్ స్కూల్ డ్రిల్ మాస్టర్ కమలా, డి.ఎస్ మల్లేశ్వర రావు, కె.వెంకటేశ్వర రావు, అంగన్వాడీ టీచర్ రమాదేవి నిసన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను, వాసవి క్లబ్ సేవలను సన్మాన గ్రహీతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జ్వరనపడ్డ గ్రామాలు... గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహణ...

**ఎలమంచిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**





మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గొల్లపాలెం, మంత్రిపాలెం, పెద్దపల్లి గ్రామాలలో శుక్రవారం ఒక రోజే ప్రజలు జ్వరం తో అనారోగ్యం పాలయ్యారు. చినగొల్లల పాలెం లో గత మూడు రోజుల నుంచి గ్రామంలోని జ్వరం పీడిత రోగులు అధికంగా పెరిగారని కనీసం వైద్య సిబ్బంది చూసి చూడనట్టు వ్యవహరిస్తారంటూ గ్రామ ప్రజలు వాపోతున్నారు. దీనిపై శుక్రవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా శని ఆదివారాల్లో ఆయా గ్రామాల్లో హెల్త్ క్యాంపు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తక్షణం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మున్సిపాలిటీ పరిధిలో గల ఆయా గ్రామాలలో పర్యటించి పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## భారీ అన్న సమారాధన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలం లోని దేవవరం గ్రామం తో పాటు ఉద్దండ పురం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవ కమిటీ భారీగా ఏర్పాట్లు చేసింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, తోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సుధా డెవలపర్స్ డైరెక్టర్ ఇందుకూరు రవిరాజు, సుధా రాజు,దండు బలరామ రాజు, అంగరాజు రాము, గొర్ల నరసింహమూర్తి, చంటిరాజు దగ్గరుండి ప్రసాదం పంపిణీ చేశారు.

Main tab page 62_Main tab page 62.qxd 9/5/2025 11:11 PM Page 1






# ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే శక్తి గురువులదే - కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్5, ప్రభాతవార్త**

ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే శక్తి గురువులేనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఉపాధ్యాయులకు ఉద్బోధించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక కాఫీ హౌస్ లో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థినులు వందేమాతరం, భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిల్లా రెవెన్యూ అధికారి పి. పద్మలత, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజ అభివృద్ధికి మూల పురుషుడని, సమాజ బాగుకు ఒక ఆయుధమని తెలిపారు. ఉపాధ్యాయుడు అందరికీ ఆదర్శంగా ఉన్నందున వారికి ఎప్పటికీ గౌరవం ఉంటుందన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యనందించాలన్నారు. విద్యార్థుల అభిరుచి, వారి ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు అప్ గ్రేడ్ కావాలని, భోధన ప్రత్యేకంగా ఉండాలని సూచించారు. టీచింగ్ మెథడాలజీలో మార్పు రావాలని, విశ్లేషనాత్మకంగా భోధన ఉండాలని, పిల్లలలో కాన్ఫిడెన్స్ మెరుగు పరచి భయం పోగొట్టాలని సూచించారు. అంగన్వాడీ వర్కర్ కూడా ఉపాధ్యాయులేనని కలెక్టర్ అన్నారు. అంగన్వాడీ వర్కర్ నైపుణ్యాన్ని పరిశీలించి కావలసిన చర్యలు






చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా బేస్టె ఏర్పాట్లు జరగలేదన్నారు. పిల్లలలో లోపాలను, వెనుకబాటుతనాన్ని గుర్తించి వారు విద్యలో ఎదిగేలా నైపుణ్యతతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులుకు కలెక్టర్ సూచించారు. రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అందరూ కలిసి కృషి చేద్దాం అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవ రోజు గురుపూజోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి పి. పద్మలత మాట్లాడుతూ ఈరోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవ పురస్కరించుకొని గురుపూజోత్సవం కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి మార్గంలో ముందుకు సాగాలని, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యనందించి నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. ట్రైబల్ డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి మంచి విద్యను అందిస్తున్నాయన్నారు.ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే శక్తి గురువులకు మాత్రమే ఉందన్నారు. విద్యతో పాటు విలువలు నేర్పేది, చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందే గురువులేనన్నారు. అతిథులు ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రం, దుస్సాలువాతో జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పలు నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాది కార్యాలయ సహాయ సంచాలకులు బాలకృష్ణ, మాజీ ఎంపిపి బుర్ర విజయ రాణి, ఉప విద్యాశాఖది కారులు, మండల విద్యా శాఖాధికారులు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బెర్రి బోరార్ పురుగు నివారణకు ప్రభుత్వం చర్యలు

**- కాఫీ తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

**అరకులోయ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



కాఫీ తోటలను నాశనం చేస్తున్న బెర్రి బోరార్ పురుగు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలం లోని చినలబుడు పంచాయతీ పకనకుడి గ్రామం లోని కాఫీ తోటలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జె సి అభిషేక్ గౌడ్ , సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ద్వామా ప్రాజెక్ట్ అధికారి, డాక్టర్ విద్యా సాగర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నంద, కాఫీ బోర్డు ఎస్ ఎల్ ఓ రమేష్ తదితరులు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బెర్రి బోరార్ పురుగు తీవ్రత, నివారణకు తీసుకుంటున్న చర్యలు పై మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ కాఫీ పంటను నాశనం చేస్తున్న బెర్రి బోరార్ పురుగు



నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బెర్రి బోరార్ తీవ్రత, నివారణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చెప్పారు. అరకులోయ మండలం లో 6, చింతపల్లి మండలం లో 1 గ్రామం లో బెర్రి బోరార్ పురుగు ను గుర్తించి నివారణకు చర్యలు మొదలుపెట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 35 వేల ఎకరాల్లో సర్వే జరిపామన్నారు. ఇన్ఫెక్షన్ ఏరియా గుర్తించి జోన్లు వారీగా రెడ్, ఎల్లో, బ్లూ జెండాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. బెర్రి బోరార్ పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి బెర్రి బోరార్ పురుగు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. బెర్రి బోరార్ పురుగు సోకిన కాఫీ తోటల వద్దకు బయట వ్యక్తులు వెళ్లకుండా గ్రామాల వద్ద పోలీస్, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసామన్నారు. తోటల వద్దకు వెళ్లేవారు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించినట్లు చెప్పారు. కాగా కాఫీ పంట నష్టపోయిన రైతులకు సీఎం ఆదేశాల మేరకు నష్టపరిహారం చెల్లించినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాఫీ ఏడీలక్ష్మి బొంజు బాబు, హెచ్.ఓ లక్ష్మీ, ఎంపీడీవో లవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**- ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర**

**అరకులోయ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



బెర్రి బోరార్ పురుగు కారణంగా కాఫీ పంటను నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. శుక్రవారం మండలంలోని పకనకుడి గ్రామాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు లోకేలు మహాదేవ్, శెట్టి బాబురావు, పార్టీ నాయకులు నాగరాజు, వెంకట్ తదితరులతో కలిసి సందర్శించి, బెర్రి బోరార్ పురుగు పట్టిన కాఫీ పండ్లను పరిశీలించారు. సందర్భంగా చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ కాపీ పంటకు బెర్రి బోరార్ పురుగు పట్టడం విచారకరమన్నారు. కాఫీ పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెర్రి బోరార్ పురుగు తీవ్రత, నివారణ చర్యలు పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

**పాడేరు,సెప్టెంబర్5, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. భక్తులకు ముఖ్య గమనిక: గ్రహణం కారణంగా ఆదివారం మధ్యహ్నం ఒంటిగంట నుండి అమ్మవారి ఆలయం మూసివేయడం జరుగుతుందనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మవారి దర్శనం యధావిధిగా సోమవారం ఉదయం నుండి భక్తులకు దర్శనం జరుగుతుందని ఆరోజు జరగాల్సినటువంటి అన్న సమారాధన కార్యక్రమం గ్రహణం కారణంగా నిలుపుదల చేస్తున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లకే రత్నాబాయి, సల్లా రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్,కొణతాల సతీష్ ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## గౌరీదేవి పేట మహా అన్నదాన కార్యక్రమం

**ఎటపాక, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండల పరిధిలోని గౌరి దేవి పేట గ్రామం లో అమరవరపు రాము ఆద్వర్యం లో జరుగుతున్న శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని బాలినేని అశోక్ పావని అలాగే నందికొండ మధు శ్రావణి దంపతులు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం లో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహాయం చేసిన దాతలకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా.. ముంచంగిపుట్టు మండలం డ్నిబుగూడ, రాములు,దారపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల నుండి ఆర్. పుండరి,పి. లింగన్న ఎస్ . అనంతరావు మాష్టారులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.ఈ మేరకు శుక్రవారం నాడు జిల్లా కేంద్రం పాడేరు లోజరిగిన





గురుపూజోత్సవం సభలో జిల్లా కలెక్టర్ .దినేష్ కుమార్ చేతులు మీదుగా సత్కారం జరిగింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ ను కనబరిచినందుకు గాను ఈ గౌరవం దక్కింది. జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజి గారు వీరిని అభినందించారు.మండల విద్యాశాఖాధికారి కృష్ణమూర్తి,రెండవ విద్యాధికారి త్రినాధ్ సహచర ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్బంగా సత్కార గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం సంతోషం తో పాటు మరింత బాధ్యత పెంచిందన్నారు.

## నేడు అరకులోయలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి పర్యటన

**పాడేరు,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



నేడు రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియుజిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి అరకు వ్యాలీ పర్యటించనున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి.మంత్రి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయం వద్ద స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ, అనంతరం కాఫీ బెర్రీ బోరర్ నష్టాన్ని పరిశీలించనున్నారని పేర్కొన్నారు.

## వంజంగి మేఘాల కొండ పర్యాటక అభివృద్ధికి రు.35లక్షలు విడుదల

**పాడేరు,సెప్టెంబర్5, ప్రభాతవార్త**



ప్రముఖ పర్యాటక కేంద్రంగా వంజంగి మేఘాల కొండను ఇటీవల అటవీ శాఖ పర్యాటక ప్రాంతంగా గుర్తించి పర్యాటకులకు మౌలిక వసతుల కల్పనకై అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారి డాక్టర్ పివి





చలపతిరావు అభివృద్ధి పనులు చేపట్టేందుకుగాను రూ/ 35 లక్షల రూపాయలు విడుదల చేసారు. ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి సిబిఈటి (కమ్యూనిటీ ఆధారిక పర్యావరణ పర్యాటకం )మరియు విఎస్ఎస్ (వన సంరక్షణ సమితులను) భాగస్వామ్యము చేస్తూ వజంగి పర్యాటకంగా అభివృద్ధి చేస్తుంది. పర్యాటక సీజన్ ప్రారంభం కానున్న సందర్భంగా విడుదలైన తక్షణ నిధులతో పర్యాటకులకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ముందుగా మంచినీటి సదుపాయాల కల్పన, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, చెక్పోస్ట్ గేటు నిర్మాణం, సైన్ బోర్డులు, కూర్చునేందుకు సిమెంట్ బెంచులు ఏర్పాటు,ప్లాస్టిక్ రహిత పర్యావరణ అభివృద్ధికై సిమెంట్ డస్ట్ బిన్లు కల్పిస్తామని స్థానిక పాడేరు ఫారెస్ట్ రేంజ్ అధికారిని ఏ. ప్రేమ తెలిపారు.

## ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుంది

**- వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు**

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని వ్యవసాయం ప్రారంభ సమయానికి విత్తనాలు, ఎరువులు రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముంచంగిపుట్టు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు విమర్శించారు. అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆదేశాలు మేరకు ముంచంగిపుట్టు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైసిపి శ్రేణులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాంగి పద్మారావు మాట్లాడుతూ రైతులకు సరైన సమయానికి రైతులకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, సెప్టెంబర్ 9వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న నిరసన ర్యాలీ కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీర జగబంధు మరియు మండల ముఖ్య నాయకులు సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

**- దారెల సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పాడేరు డివిజన్ టిడిపి నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రంలో జిల్లా పరిషత్తు నిధులు 10లక్షలతో డ్రైనేజీ పనులకు జడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వంతో ప్రతి గ్రామాలలో అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు గ్రామాల్లో పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. దారెల పంచాయతీ గ్రామాలలో కూటమి ప్రభుత్వం సహకారంతో జిల్లా పరిషత్ నిధులతో డ్రైనేజీని నిర్మాణం చేపట్టడం వల్ల గ్రామంలో మురికి నీరు బయటికి పోయి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని గ్రామ అభివృద్ధికి సహకరించిన జడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు ఆయన ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు జల్లిపల్లి . మూర్తి, జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు.జగబంధు టీడీపీ నాయకులు చవిటియా గోపాలం,వైస్ సర్పంచ్ మధు, వార్డు మెంబెర్స్ లోలిత్, ఆనంద్,వైసీపీ మండల అధ్యక్షుడు పి.పద్మారావు, టీడీపీ నాయకులు సమారెడ్డి ఆనంద్ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చింతపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా గుర్తుగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని చింతపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ విద్యా శాఖలు సుదీర్ఘ కాలంగా విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయుడు సాగిన వీరన్న పడాల్‌ను పిఆర్‌టియు చింతపల్లి నాయకులు దుస్సాలువ కప్పి, సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ గడచిన 32 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘమైన సేవలు అందించడం ఆనందదాయకంగా ఉందన్నారు. తను చేసిన సేవలను పి ఆర్ టి యు గుర్తించి తనకు సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి వృత్తిలో వృత్తిని ధర్మంగా ఆచరిస్తూ కొనసాగితే గుర్తింపు దానంతట అదే వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వృత్తినే దైవంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యు వి గిరి, రాష్ట్ర కౌన్సిలర్ కోర్రు మత్స్య లింగం, జిల్లా మహిళా కార్యదర్శి రో బ్బ వెంకటరమణ, ఏపీ సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు కూడా సత్తిబాబు, కదుల్ల గిరిజారాణి, ఉపాధ్యాయులు తగ్గి త్రిమూర్తులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం స్ఫూర్తిదాయకం: జడ్పీ చైర్ పర్సన్ సుభద్రమ్మ

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం స్ఫూర్తిదాయకమని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. శుక్రవారం ముంచంగిపుట్టి మండలం దారాల పంచాయతీ కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దేశానికి సర్వేపల్లి రాధాకృష్ణ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుడిగా అత్యుత్తమ పౌరులను తయారు చేయడంలో ఆయన పోషించిన పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. రాష్ట్రపతిగా, భారత్ పాక్ యుద్ధ సమయంలో కూడా ఆయన ప్రదర్శించిన తీరు చూపిన చొరవ ప్రశంసనీయమని ఆమె పేర్కొన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆమె అన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులంతా తమ వృత్తి బాధ్యతలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు.

## దారెల పంచాయతీ అభివృద్ధికి రూ. 35 లక్షలు..

**- ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర..**

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ కేంద్రంలో రూ.10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన తన తొలి ప్రాధాన్యమని ఆమె పేర్కొన్నారు. తన పరిధిలో ప్రతి గ్రామంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, తాగునీరు సదుపాయం కల్పించాలన్నదే తన ఉద్దేశం అని తెలిపారు. దీనిలో భాగంగానే దారెల పంచాయతీకి పదిలక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దారెల పంచాయతీలో వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.35 లక్షలు కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ పంచాయతీ పరిధిలో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు రూ. 35 లక్షలు నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారెల సర్పంచ్, టిడిపి డివిజన్ నాయకులు పాండురంగస్వామి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారెడ్డి, జే.సి.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు.జగబంధు, సీనియర్ నాయకులు జల్లిపల్లి నరసింహమూర్తి ,మాజీ సర్పంచ్ ధనుర్జయ్, జోలపుట్ ఎంపీటీసీ బి.కమల, మాజీ ఎంపీటీసీ వి.జలంధర్, పనసపుట్ వైసిపి నాయకులు జె.తిరుపతి రావు ,మాజీ అగ్రికల్చర్ డైరెక్టర్ ఎస్.గంగరావు ,సోషల్ మీడియా కన్వీనర్ పాంగి. పులిరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, జి.హనుమంత్, జి. సన్యాసి రావు, వి.లోవరాజు, జి.అర్జున్, వి.గోవింద్, పి.మన్మదరావు, సిహెచ్.దామోదరం, కె.లక్ష్మణరావు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంవిఎస్ ప్రకాష్ మాస్టారు

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంవిఎస్ ప్రకాష్ మాస్టారు ఎంపికయ్యారు.మండల కేంద్రం ముంచంగిపుట్టు బాలికల ఆశ్రమోన్నత పాఠశాల 2 కు ఈయన ప్రధానోపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు.పిల్లల కేస్టడీ, స్టూడెంట్స్ స్పెసిఫిక్ ఏక్షన్ ఫ్లాన్ తయారీలో ఈయన పనితీరును అభినందిస్తూ ఉత్తమ టీచర్ గా గుర్తించారు.ఈ మేరకు శుక్రవారం నాడు పాడేరు లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ .ధినేష్ కుమార్ చేతులు మీదుగా ప్రసంశ పత్రం అందజేశారు.సాలువతో సత్కరించారు.ప్రకాష్ మాస్టారు నియామకం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా లింగన్న మాష్టారు!

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం రాములు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు.పల్లుల లింగన్న మాష్టారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.ఈ మేరకు శుక్రవారం నాడు జిల్లా కేంద్రం పాడేరు లోజరిగిన గురుపూజోత్సవం సభలో జిల్లా కలెక్టర్.దినేష్ కుమార్ చేతులు మీదుగా సత్కారం జరిగింది.డుంబ్రిగుడ, చింతపల్లి ల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ ను కనబరిచినందుకు గాను లింగన్న మాష్టారు ఈ గౌరవం దక్కింది. .జ్ఞాపికను అందజేసారు.మాజీ శాసన సభ్యురాల గిడ్డి ఈశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజి అభినందించారు.మండల విద్యాశాఖాధికారి. కృష్ణమూర్తి, రెండవ విద్యాధికారి త్రినాధ్ సహచర ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సత్కార గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యత ను పెంచిందన్నారు.

## మా ప్రభుత్వ ధ్యేయం అంటూ రైతులకు అన్యాయం చేస్తారా?

**జీ.కే వీధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలో ప్రతి రైతుకి విత్తనాలు యూరియా అందేలా చూడాలని వైసిపి నాయకులు కోరారు.ప్రస్తుతం మండలం మొత్తానికి సుమారు 250 యూరియా బస్తాలు దిగుమతి చేశారని ఒక్క జీ.కే వీధి పంచాయతీలోనే మొత్తం 56 గ్రామాలు ఉన్నాయని 90 యూరియా బస్తాలు ఎన్ని పంచాయతీలకు సరిపెడతారని ఈ లెక్కన చూస్తే ఊరికి ఒక్క బస్తా కూడా రాని పరిస్థితి అని అన్నారు. మరియు అన్నదాత సుఖీభవ పేరున మొదటి విడత కింద ..7,000 ఇవ్వవలసి ఉండగా చాలామంది రైతులకు 2000 రూపాయలు మాత్రమే పడ్డాయని మిగతా 5000 ఎవరి ఖాతాలో పడ్డాయని ప్రశ్నించారు.ఇలా అన్నింట్లో అరాకొరగా ఇస్తే అసలైన రైతులకు లబ్ధి చేకూరకుండా కూటమి నాయకులే పంచుకుంటారని అన్నారు."రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవంగా ఏ రైతుకు న్యాయం చేయలేదని కూటమిపాలనకు ఇది చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పంచాయతీకి సరిపడా విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూసుకున్నామని ప్రస్తుతం మండలం మొత్తం లో మూడు స్టాక్ పాయింట్లు పెట్టడం సరైనది కాదని ఇప్పటికైనా రైతులందరికీ చిక్కుళ్ళు విత్తనాలు అందించకపోతే రైతుల పక్షాన ఆందోళన ఉద్యమ కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్,మండల కార్యవర్గ సభ్యులు కొత్తూరు గంగరాజు,జీ.కే విధి ఉపసర్పంచ్ కొర్ర రాంబాబు, సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణరావు,లొంజా గణపతి పాల్గొన్నారు.

## ముంపు సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే శిరీషదేవి

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**



ముంపు మండలాల్లోని గోదావరి వరద బాదితుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్తానని, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల. శిరీషదేవి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే శిరీషదేవి వి.ఆర్.పురం మండలం గోదావరి వరద ముంపు గ్రామాల్లోని రామవరం, చింతరేవుపల్లి, ప్రత్తిపాక, గుండుగూడెం, వి.ఆర్.పురం, వడ్డిగూడెం గ్రామాను మర పడవలు, ట్రాక్టర్ల సహాయంతో సందర్శించి, ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె వరద బాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వరద బాదితులు తాము గత 15 రోజులుగా వరదలతో జల దిగ్బంధనంలో ఉండి నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. రామవరం వరద బాదితులు గ్రామంలోని 104 ఇళ్ళకు నోటిఫికేషన్ పడలేదని, వెంటనే నోటికేషన్ వేయించాలని కోరారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. గ్రామంలోని వరద బాధిత కుటుంబాల వారికి ఎమ్మెల్యే శిరీషదేవి చేతుల మీదుగా నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. వి.ఆర్.పురం మండల పర్యటన ముగించుకొని,ఆమె కూనవరం మండల పర్యటనకు వెళ్ళిపో యారు. పర్యటనలో ఎమ్మెల్యే వెంట స్థానిక తహసీల్దార్ సరస్వతి, తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ నాయకులు మఠం. విజయ్ భాస్కర్, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ.వెంక టేశ్వరరెడ్డి, కో.ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు గొంది.చంద్రయ్య, టిడిపి మండల నాయకులు ఆచంట.శ్రీనివాస్ రావు, బురకా.కన్నారావు, ముత్యాల.రామారావు, బొర్రా.నరేష్, బొర్రా.నరసింహా రావు, రేవు.బాలయ్య, బీరకా.సూర్యప్రకాష్ రావు తదితర నాయకులు,పార్టీ కార్యాకర్తలు పాల్గొన్నారు.

## మండల సమస్యలు ఎంఎల్ఏ దృష్టికి

**ఎటపాక, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి ముంపు మండలాల గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా శుక్రవారం గ్రామాలలో వి.ఆర్ పురం లో పర్యటించి గోదావరి వరద బాధితులను పరామర్శించి ఓదార్చి వారికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయం అందేలా చూస్తాను అని భరోసా ఇచ్చారు. ఈ పర్యటన లో ఏటపాక మండల టిడిపి సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు పాటి చలపతి తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ వడ్డిగూడెం గ్రామంలో ఎంఎల్ఏ ను మర్యాద పూర్వకంగా కలిసి ఏటపాక మండల సమస్యలను వివరించారు. ఆమెను కలిసిన వారి లో సీనియర్ నాయకులు పుట్టి రమేష్ బాచినేని శ్రీకాంత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శోభాయమానంగా గణనాధుల నిమజ్జనోత్సవ శోభాయాత్ర

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు అదేవిధంగా జంగం సరిగా గ్రామాల్లో కొలువుదీరిన ఘననాధుల అణువు ఉత్సవాన్ని మండల కేంద్రంలో పురప్రజలు అంగరంగ వైభవంగా శొభాయమానంగా గణనాధుని అణుకు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పలువురు మహిళలు చిన్నారులు దింసా కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరిని అలరించారు. తొమ్మిదవ రోజు గణనాథ నిమజ్జన వేడుకలు అంబరాన్నంటాయి. దింసా నృత్యాలు ఒరియా సంబంధిత డిజె సౌండ్ సిస్టంతో పాటు భారీ బాణసంచా వెలుగుల్లో ప్రధాన కూడళ్ళలో శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అల్లూరి యూత్ సభ్యులతోపాటు స్థానిక ఎస్సై జే. రామకృష్ణ ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## 18 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం యం. ఇ. ఓ లు కారం సత్యనారాయణదొర, తూము సూరయ్యరెడ్డిల అధ్యక్షతన యు.టి.ఎఫ్ మండల నాయకత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. 18 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి యం. ఇ. ఓలు, ఉపాధ్యాయులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా యం. ఇ. ఓ సత్యనారాయణ దొర మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ బడుల సంరక్షణకు, విద్యార్థులు, విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదన్నారు. మండలంలో ఉపాధ్యాయులు అందరూ కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. వారిలో ఉత్తమ సేవలు కనపరిచిన 18 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పూలమాలలు వేసి దుస్సాలువా కప్పి జ్ఞాపిక, యోగ్యత పత్రాలతో అందించి ముఖ్య అతిథులు సన్మానించారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు, యం.ఇ. ఓ లు ఘనంగా సన్మానించారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకు పార్లమెంట్ బిజెపి కన్వీనర్ బొమిడి భారతి ఉపాధ్యాయుల ప్రత్యేక అభిమానంతో వారి యొక్క ఆర్థిక సహాయంతో సన్మాన గ్రహీతలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి గోగు వెంకటలక్ష్మి, గిరిజన రాష్ట్ర సంఘం అధ్యక్షులు లోత రామారావు, బడదనాపల్లి ఎంపీటీసీ లోవలక్ష్మి, యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు జి శ్రీను, జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి, మహిళా సహాధ్యక్షురాలు కోడూరు లోవరాజు, కానెం శ్రీను, జిల్లా పత్రికా కార్యదర్శి తీగల బొజ్జయ్య, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ దాసరి ఫైమిమల్లి, పత్రికా కార్యదర్శి టీ.వి.ఎల్ ఎన్ మూర్తి, మండల కుటుంబ సంక్షేమ కార్యదర్శి బూడి శ్రీనుబాబు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతులు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



104 ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి శుక్రవారం చింతూరు, రంపచోడవరం డివిజన్ సంఘం అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్, సభ్యులు అల్లి మనోహర్, ఉద్యోగులు వినతిపత్రాన్ని ఇచ్చారు. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం నుండి తగ్గించిన జీతాలు బకాయిలతో సహా ఇప్పించాలని, వేతనాలు పెంపు, గత యాజమాన్యం నుండి బకాయిలను ఇప్పించాలని, స్టాబ్ సిస్టమ్ అమలు 104లో పనిచేస్తున్న డి. ఇ. ఓ లకు ప్రభుత్వ జీవో స్కోర్పింగ్ జీతాలు ఇప్పించాలన్నారు. వాహనాలకు సరిపడా సిబ్బందిని తక్షణం నియమించాలని, ఖళర్ ఉద్యోగులను ఏర్పాటు చేయాలన్నారు. కండిషన్ లేని 104 వాహనాలను తక్షణం మార్పు చేసి ఎప్పటికప్పుడు రేపేర్లు చేస్తూ ఫిట్నెస్ లు వెంటనే చేయించాలని, రూ.10 లక్షల భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు మంజూరు, తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, 104 సర్వీసను ప్రభుత్వమే నిర్వహించాలని, డ్రైవర్ మరియు డి. ఇ. ఒ లకు ప్రభుత్వ శాఖల నియామకాలలో వెయిటేజ్ ఇచ్చి ప్రాధాన్యత కల్పించాలంటూ సమస్యలతో కూడిన 14 డిమాండ్లుతో వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, యూనియన్ అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్, సభ్యులు అల్లి మనోహర్, రెండు డివిజన్ ల డి. ఇ. ఓలు, పైలట్ లు 90 మంది పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాటానికి సిద్ధం కండి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



సమస్యలపై సిపిఎం పార్టీ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం సభ్యులు జర్తా రాజు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ,శాఖ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ గ్రామాలలో రహదారులు, తాగునీరు, విద్యుత్తు, వైద్యం, పింఛన్లు, పెరిగిన విద్యుత్ ఛార్జీలు, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు వంటి సమస్యలపై గ్రామస్తులను సమీకరించి ఆందోళనలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, పార్టీ మండల నాయకులు పాండవులు సత్యనారాయణ, టి శ్రీను, కె జగన్నాథం, రామరాజు పాల్గొన్నారు.

## మాడగడలో ఘనంగా ముగిసిన బలిపోరాబ్ పండగ

**అరకు రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**





స్నేహ భావాన్ని పెంపొందిస్తూ, ప్రతి ఒక్కరూ బాగుండాలి, వర్షాలు కురవాలి, పంటలు బాగా పండాలి అన్న ఉద్దేశంతో మండలంలోని మాడాగడ గ్రామంలో గత 12 రోజులుగా జరుగుతున్న బలిపోరాబ్ పండగ శుక్రవారంతో ఘనంగా ముగి సింది. మాడగడ గ్రామంలో ప్రతి మూడు సంవత్సరలకి ఒకసారి జరిగే ఈ పండగను గ్రామ స్తులు సాంప్రదాయ బద్ధంగా, ఆనందంగా ఉత్సా హంగా జరుపుకున్నారు. మొదటి రోజు నుండి, చివరి రోజు వరకు మాడగడ గ్రామంలో భక్తిశ్రద్ధల తో బలి పోరాబ్ పండుగ జరిగింది. బలిపోరాబ్ పండగలో పరిసర ప్రాంతాల ప్రజలు కూడాపాల్గొన్నారు. మాడగడ గ్రామంలో బలి ఇల్లు అనే ఇంట్లో పందిరి వేయడం తో మొదలైన పండగ ప్రత్యేక పూజలు తో 12 రోజులు పాటు సాగి, 13 వ రోజు శుక్రవారంతో అత్యంత ఘనంగా ముగిసింది.

## ఆశ్రమోన్నత పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులకు సన్మానం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్. యం. రమేష్ బాబు అధ్యక్షతన క్లస్టర్ పరిధిలో నలుగురు ఉపాధ్యాయులను సన్మా నించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా పి.గంగన్న దొర, యం. వెంకటలక్ష్మి, దుర్గాప్రసంత్, సత్యనారా యణలను సన్మానించారు. ఈసందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో సముచిత స్థానముందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ రాజబాబు, ఉపాద్యాయులు కోటేశ్వర రావు, విజయబాబు, వరప్రసాద్, కృష్ణ, ధర్మరాజు, సతీష్, శివ, రమేష్ పాల్గొన్నారు

## 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి: కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

**పాడేరు,సెప్టెంబర్5, ప్రభాతవార్త**



ప్రజలకు కూడు, గుడూ,విద్య,వైద్యం అందించాలనే ఆలోచనలో ఏ ప్రభుత్వం అయినా ఉంటుందని అయితే కూటమి ప్రభుత్వం దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విమర్శించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పాటు పెద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలని కలగాలనే లక్ష్యంతో 2019లో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు చారిత్రాత్మకంగా మంచి ఆలోచనతో మంచి నిర్ణయంతో మాజీ సిఎం జగన్ తీసుకు వచ్చారని భాగ్యలక్ష్మి అన్నారు. అయితే ఈ 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలైన మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోని, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పెనుకొండ, పార్వతీపురం తదితర మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్ర క్యాబినెట్‌లో అమిదించడంపై దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. 10 మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేదంటే వైసిపి పెద్ద ఉద్యమం.. పోరాటం చేపడుతుందని భాగ్యలక్ష్మి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మహాత్మా ప్రెస్‌క్లబ్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎస్సై జి.అప్పలరాజు

**ఎటపాక, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మహాత్మా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వివిఎస్.టి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అగ్నిపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవా రం ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి.అప్పల రాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా ప్రెస్ క్లబ్ కు చెందిన 11 మంది మండల రిపోర్టర్లతో కూడిన బ్రోచర్ ను ఎస్సై జి.అప్పలరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై అప్పల రాజు మాట్లాడుతూ వార్తల సేకరణలో మీడియా ప్రతినిధులు ముందుండి కవరేజ్ అందిస్తున్నారని, జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. 11మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల రిపోర్టర్లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెర్రీ బోరర్ సోకిన కాఫీ గింజల తొలగింపు

**చింతపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



కాఫీ తోటల్లో సోకిన బెర్రీ బోరర్ కీటకాన్ని గుర్తించి దానిని తోట నుండి పూర్తిగా కాఫీ పంటను తొలగిస్తున్నట్లు ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త మరియు అధిపతి చెట్టి బిందు తెలిపారు. శుక్రవారం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కే గోపాల్ మరియు డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ మధుమతి ఆదేశాల మేరకు కాఫీ తోటల్లో బెర్రీ బోరర్ సోకిన మొత్తం పంట నుండి ఈ కాఫీ పంటను ఆర్ వి నగర్ కాఫీ పరిశోధనా స్థానం జూనియర్ లైన్ ఆఫీసర్ నాగేశ్వరరావు సూచనల మేరకు తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెలలు అరకు మండలం చినలవుడు ప్రాంతంలో కొన్ని గ్రామాలలో కాఫీ పంటపై బెర్రీ బోరర్ (కాయ తోలుచు పురుగు) సోకినట్లు గుర్తించారని అన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాఫీ తోటల్లో ఉన్నటువంటి మొత్తం పంటను తొలగించడం జరిగిందన్నారు. కోసిన పంటను వేడినీటిలో మరిగించి అనంతరం 50 సెంటీమీటర్ల లోతు గొయ్యిని త్రవ్వి దానిలో కాఫీ పంటను పూడ్చి పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే ఎల్ ఓ నాగేశ్వరరావు పరిశోధనా స్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుడు ఊరేగింపు.. నిమజ్జనం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామ ఏడూళ్ళమ్మ తల్లి ఆలయం వద్ద వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా భక్తులు నుండి పూజలను వరసిద్ధి వినాయకుడుని నిమజ్జన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. దాకోడు దాగార్లమ్మ తల్లి కోలాట భజన బృందం కోలాటంను ప్రదర్శించారు. మెయిన్ రోడ్డు మీదుగా రామాలయం సెంటర్, బ్యాంకు సెంటర్, మూడు రోడ్ల జంక్షన్ మీదుగా వాల్మీకి నగర్, రైస్ మిల్లు ఏరియా, చైతన్యనగర్ ప్రాంతాలంతా ఊరేగింపు సాగింది. భక్తులు వినాయకుడుకి పూజలను చేసి హారతులను ఇచ్చారు.వినాయక ఉత్సవ కమిటీ వారు భక్తులకు పులిహోర ప్రసాదాన్ని అందించారు. జై గణేష్ అనే నామస్మరణతో ఊరేగింపు సాగింది. మడేరు వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అడపా నూకరాజు, సుంకు నాగప్రసాద్, సుంకర ప్రకాశం, అడపా వెంకటరమణ, కురుముళ్ళ చిట్టిబాబు, అడపా మల్లేశ్వరరావు, అడపా కామేశ్వరరావు, కొత్త విజయ్ కుమార్, అడపా సాయి, రాజా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే భవిష్యత్తును నిర్దేశించుకోవాలి

**చింతపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి దశ నుండి భవిష్యత్తుకు అనుగుణంగా బాటలు వేసుకుని భవిష్యత్తు పునాది నిర్మించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. విజయ భారతి అన్నారు. శుక్రవారం చింతపల్లి డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాల చరిత్ర రూపొందించిన సిడిని ప్రిన్సిపాల్ విజయభారతి, గేయ రచయిత కృష్ణయ్యలు కలిసి ఆవిష్కరించారు. కళాశాలలో ఉత్తమ అధ్యాపకులను ఈ సందర్భంగా సన్మానించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లైబ్రేరియన్ జగత్ రాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలను దృష్టికి తీసుకువెళ్తా: ఎమ్మెల్యే శిరీషాదేవి

**కూనవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఎవరు అధైర్య పడవద్దు.. అంతా ధైర్యంగా ఉండండి.. అంటూ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పోలవరం నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో పనులు వేగవంతం చేయడం జరుగుతుందని, నిర్వాసితులకు ఏలూరు జిల్లాలోని తాడ్వాయి గ్రామంలో ఇంటి స్థలాల కేటాయింపులు, ఇండ్లు నిర్మాణం లాంటి పనులు వేగవంతం చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. శుక్రవారం గోదావరి వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూనవరం, వీఆర్పురం మండలాలలోని వరద బాధితులను ఆమె పరామర్శించారు.

## రచయత చింతకిందిను సత్కరించిన చోడవరం వాకర్స్ క్లబ్ సభ్యులు

**చోడవరం,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



చోడవరం ప్రాంత వాసి డాక్టర్ చింతకింది శ్రీనివాసరావు కు శుక్రవారం చోడవరం వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ వారు ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు . మీడియా ప్రపంచం లో వివిధ హోదాల్లో పనిచేస్తు ఎన్నో కథలు వ్యాసాలు నాటకాలు రచించి వివిధ ప్రాంతాలు వ్యక్తుల జీవన సరళి అద్దం పట్టే విధముగా కథలు నవలు వ్రాసి ఎందరో హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించు కోవడంతో పాటు ఇటీవల కాలములో సాహిత్య వేత్తగా పేరు గాంచారు. ఎన్నో గౌరవ పురస్కారంలు పొందారు. ఈయన నవల ఆధారముగా వ్రాసిన కథలు సీని దర్శకలు క్రిష్ దృష్టిలో పడడంతో పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావడం అలాగే ప్రైమ్ వీడియోలో విడుదల అయిన అరేబియా కడలి టివి సిరీస్ అద్భుతముగా అద్భుతంగా విజయం సాధించింది. అనుష్క కథానాయక ఘాటి సినిమాను కూడా రూపొందించారు.ఇది పూర్తిగా మన ఉమ్మడి విశాఖ జిల్లా అల్లూరు సీతారామారాజు జిల్లా పరిసర ప్రాంతాలైనటువంటి పాడేరు, జి. మాడుగుల. పెదబయలు, డుంబ్రిగుడ, అరకు అనంతగిరి ఏరియాలో గంజాయి పంట సాగు రవాణా రైతుల జీవితాలుకు సంబంధించిన ఘట్టాలు ఈ చిత్రములో చింతకింది శ్రీనివాసరావు వాస్తవ కదనాలు రూపొందించారు. ప్రపంచ వ్యాప్తముగా శుక్రవారం ఈ సినిమా విడుదల పురస్కరించుకొని చోడవరం వాకర్స్ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు. ఈ చిత్రం విజయవంతం అవ్వాలని సభ్యులందరు ఆశాఈ కార్యక్రమంలోక్లబ్ జనరల్ సెక్రటరీ జాజుల జగ్గారావు,కోశాధికారి రాయవరపు కన్నమునాయుడు, చినబాబు,కాశీరాజు, ప్రేమ చంద్రశేఖర్, మనోహర్,వసంత పైడారావు,ఎం.వి స్వామి,జి. నాగేశ్వరరావు,డి శ్రీను, సూరిబాబు,కె రామకృష్ణ భూపతి రాజు శ్రీనివాసరాజు, అత్తిలిశ్రీను, నాగఅప్పారావు, కాశీరాజు, ఓరుగంటి రాంబాబు, దేవరపల్లి నవకుమార్, పి ఎస్ కె గుప్తా తదితరులు పాల్గొన్నారు .

## రాష్టస్థాయి యోగ పోటీలకు చోడవరం విద్యార్థులు

**చోడవరం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఈనెల 6 7 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమలలో జరగనున్న రాష్ట్ర యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం విద్యార్థులు పాల్గొంటున్నట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ శుక్రవారం తెలిపారు. చింతాడ హర్ష, ఒమ్మి శ్యాంప్రసాద్ యాదవ్, ఒమ్మి వర్షిని యాదవ్ లు రాష్టస్థాయి యోగ పోటీల్లో పాల్గొంటారని వారంతా విజయం సాధించి అనకాపల్లి జిల్లాకు చోడవరం నికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని యోగ గురువు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దారమఠం... గొలుగొండ పరిసరాల్లో డ్రోన్ సర్వే

**గొలుగొండ ఆగస్టు 5, ప్రభాతవార్త**



మత్తు పదార్థాల అక్రమ రవాణా అసాంఘిక శక్తుల ప్రవర్తన నియమాలపై పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దారమటం గొలుగొండ పరిసరాల్లో డ్రోన్ కెమెరాతో పరివేక్షించినట్లు రూరల్ సీఐ రావితమ్మ తెలిపారు. జిల్లా ఎస్పీ, నర్సీపట్నం డి. ఎస్. పి శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ రెండు ప్రదేశాల్లో కృష్ణాదేవిపేట, గొలుగొండ ఎస్ఐలు తారకేశ్వరరావు, రామారావు సిబ్బందితో కలిసి ఈ రెడు ప్రదేశాల్లో సర్వే చేపట్టామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాల అక్రమ నిల్వలు, రవాణా తో పాటు పరిసర ప్రాంతాల్లో జరిగే ఆ సాంఘిక కార్యక్రమాలు ఇందుకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించేందుకే కామెంట్ చేపట్టామన్నారు. ప్రజలంతా పోలీస్ శాఖ సహకరించి అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు సొంతబడితే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుని దర్శించుకున్న పప్పల చలపతిరావు..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో వినాయక నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వస్తువు కమిటీ సభ్యులు కిల్లాడ అప్పారావు నేతృత్వంలోని చలపతిరావుకు సాధన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు దాంట్లో వెంకటస్వామి, దాడి రమేష్, కర్రెడ్ల మల్లికార్జునరావు, రమణ బాబు, సుబ్బయ్య నాయుడు, బోద్ధపు అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైత్రి గ్రంథాలయంలో గురుపూజోత్సవం

**గొలుగొండ ఆగస్టు 5, ప్రభాతవార్త**



జాతీయ గురుపూజోత్సవం సందర్భంగా ఏ ఎల్ పురం మైత్రి గ్రంథాలయంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని సమాజంలో ప్రతి ఒక్కరికి గుర్తింపుని తీసుకొచ్చేది గురువే అన్నారు. గురువు చెప్పిన పాఠాలు, సమాజంలో వ్యక్తి ఎదుగుదలకు విజయ మూలకారణం అన్నారు. అటువంటి గురువులను ప్రతి ఒక్కరు గౌరవించి వారి మండల పొందాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ మధ్యనే డీఎస్సీలో విజయాలు అందుకున్న నూతన ఉపాధ్యాయులను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజలు అల్లూరి సీతారామరాజు పోరాటపటమిన్ కలిగి ఉండాలని.. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులను గ్రంథాలయ కమిటీ సభ్యులతో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు తారకేశ్వరరావు, రామారావు గ్రంథాలయ కమిటీ దరిశెట్టి,టి వి రమణ తోపాటు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## కూలి పనికి వెళ్లి కానరాని లోకాలకు

**జీకే వీధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ ఏ.కోడిసింగి గ్రామానికి చెందిన సన్యాసిరావు విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. కటిక పేదరికంలో జీవిస్తూ ఉండలేక కూలి పని కోస మనీ గతవారం కృష్ణాజిల్లా మైలవరం వెళ్లి అక్కడ ఇటుకల బట్టి పనిలో చేరాడు. శుక్రవారం నాడు పనిలో ఉండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు ఘటనా స్థలానికి వెళ్లి జి.కోడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో భార్య నలుగురు పిల్లలు దిక్కులేని వారయ్యారు.

## వైభవంగా వినాయక నిమజ్జన ఊరేగింపు

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**





మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద అల్లూరి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ వినాయక ప్రతిమ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర హాజరయ్యారు.వినాయకుడిని జడ్పీచైర్ పర్సన్ దంపతులు సుభద్ర మూర్తిలు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.ఊరేగింపులో జడ్పీచైర్ పర్సన్ సుభద్ర మహిళలు అందరితో కలిసి థింసా నృత్యం చేశారు. అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేపట్టారు.

## ఉత్తమ ఉపాద్యాయుడు పురస్కారాన్ని అందుకొన్న శేఖర్ బాబు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా కొమరాపురం ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న మఠం శేఖర్ బాబును జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిలు శాలువాలను కప్పి ప్రశంశాపత్రాన్నిఇచ్చి పూలమాలతో సత్కరించారు.

## 9న నిర్వహించే ధర్నాపై రాజాం, చీపురుపల్లి నాయకులతో సమావేశమైన బొత్స



గరివిడి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఎరువులు కొరత నేపథ్యంలో రైతులు పడుతున్న అవస్థలపై ఈ నెల 9న వైకాపా చేపట్టే ధర్నాకు సంబంధించి స్థానిక బొత్స సత్యనారాయణ కార్యాలయంలో శుక్రవారం రాజాం, చీపురుపల్లి నియోజకవర్గ నాయకులతో శాసనమండలి విపక్షనేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశమయ్యారు. ధర్నా, ర్యాలీకి తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎరువుల కొరత సమస్యను నాయకులు ఎమ్మెల్సీ బొత్స దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే వికలాంగుల పింఛన్లు తొలగింపు పై కూడా నేతలు ఆయన దృష్టి కి తీసుకు వెళ్లారు. కొత్త పింఛన్లు పంపిణీ, రేషన్ కార్డులు పంపిణీ అంశంలో సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం పైనా సత్యనారాయణ దృష్టికి సర్పంచ్‌లు తీసుకు వెళ్లగా ఆయన సమస్యలు విన్నారు. నాయకులతో ఆయన సమాలోచనలు చేశారు.ధర్నా, ర్యాలీపై పలు సూచనలు చేశారు.సమావేశంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైకాపా నాయకులు కె వి సూర్యనారాయణ రాజు, మీసాల విశ్వేశ్వర రావు,వాకాడ శ్రీను,కొనిసి కృష్ణం నాయుడు,ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, కోట్ల విశ్వేశ్వర రావు, ఎస్‌వి రమణరాజు, పొట్నూరు సన్యాసి నాయుడు, పి.కుమార్, బమ్మిడి కార్తీక్, యడ్ల అప్పారావు, ముల్లు రాంబాబు, వలిరెడ్డి లక్ష్మణ సాగి భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గరివిడి, సెప్టెంబర్,5 ప్రభాతవార్త



గరివిడి ఉన్నత పాఠశాల(శ్రీరాంనగర్)లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు వక్తలు వివరించారు. సర్వేపల్లికి ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, గురు శిష్యుల మధ్య ఉన్న సంబంధాన్ని చక్కని కథ రూపంలో ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులందరికి సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎ.సత్య శ్రీనివాస్‌కి ఉపాధ్యాయులు దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీను మాస్టారు సేవలను వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు నిర్వహించిన వివిధ ఆటలు, వినోద కార్యక్రమాలలో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని ఆనందాన్ని పొందారు. వివిధ పోటీల్లో విజేతలగా నిలిచిన టీచర్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామునాయుడు, బంగార్రాజు, బాలమురళీకృష్ణ, మానప్రగడ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

మెరకముడిదాం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలో సోమలింగాపురం శేష సాయినాధుని ఆలయం దగ్గర శుక్రవారం వైఎస్సార్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు వైయస్సార్ కార్యకర్తల సమక్షంలో కేక్‌ని కట్ చేసి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శిరువూరు వెంకటరమణ రాజుకు తినిపించి చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలు కేకును పంచుకొని చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, యువ నాయకులు బూర్లే నరేష్ కుమార్ కేఎస్ఆర్ కె.ప్రసాద్, హరిబాబు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ చీఫ్ కోచ్ శ్రీరాములుకు ఘన సన్మానం

శృంగవరపుకోట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఎస్.కోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, కోచ్‌లు తల్లిదండ్రులు కలిసి బాడ్మింటన్ చీఫ్ కోచ్ చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములును ఘనంగా సన్మానించారు. చీప్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఏక్రీడల్లో రాణించాలన్నా ముందుగా పిల్లల తల్లిదండ్రుల నుంచి ప్రోత్సాహం ఉండాలని నేను సాలూరు మామిడిపల్లి, మెంటాడ, ధర్మవరం ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించే సమయంలో అనేక వందల మందికి క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడాకారులను తయారు చేశానని వారిలో కొంతమంది పోలీస్, రైల్వే, బ్యాడ్మింటన్ కోచ్‌లుగా వ్యాయామ ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కోచ్‌లు మహమ్మద్ ఖలీలుల్లా, విజయనగరం డీఎస్సీ కోచ్ గుండ్రోతు శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ప్రతీ ఒక్కరికీ గురువే మార్గ దర్శకుడు

శృంగవరపుకోట,సెప్టెంబర్5,ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరికీ గురువే మార్గ దర్శకుడని ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం.నారాయణ మూర్తి తెలిపారు.శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ 138వ జయంతి సందర్భంగా ఎస్.కోటలోని బాపూజీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మూర్తి పాల్గొని ముందుగా ఏర్పాటు చేసిన సర్వేపల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపాధ్యాయునిగా ఆయన సేవలు భారత రాష్ట్రపతిగా దేశానికి అందించిన సేవలు గురించి ప్రిన్సిపాల్ మూర్తి వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఎం.ఈశ్వర్,వెంకటరావు లను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సేవా సంఘం కార్యదర్శి వసంత శ్రీనివాసరావు,సంఘం ఉపాధ్యక్షుడు స్వామి నాయుడు, విన్నకోట భాస్కరరావు,మోహన చిన్నికృష్ణ, జి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## గురువును మించిన దైవం లేదు..

పార్వతీపురం, సెప్టెంబర్5, ప్రభాతవార్త



విద్యాబుద్ధులు నేర్పడంలో గురువును మించిన దైవం లేదని, అటువంటి గురువులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం పార్వతీపురం లయన్స్ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఐటీడీఏ పిఓ తదితరులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభ వేదికలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అది ఒక్క ఉపాధ్యాయు వల్లే సాధ్యమని అన్నారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ తను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను అంటే నాకు గురువులు నేర్పిన విద్య బోధనలే కారణమని అన్నారు. పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రజాప్రతినిధులు సాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ, గిరిజన సంక్షేమ శాఖ విద్యాశాఖ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

బొబ్బిలి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



పట్టణ పరిధిలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎంపిక ప్రమాణ స్వీకార ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా నీలపు తెలుగుదేశం పార్టీ నాయకులు కింతలి బంగారునాయుడు చేత బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె రంగారావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయనకు నియామక పత్రాలు ఎండోమెంట్ శాఖ అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మీ నాయుడు. మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కింతలికి బంగారాజు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

కొమరాడ,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలో దుగ్గి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పివిజి రాజును జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. గురుపూజోత్సవం సందర్భం గా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా పివిజి రాజుకు మెమొంటో ధృవపత్రం అందజేసి సన్మానం చేశారు. ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా వినాయక లడ్డు వేలంపాట..

చీపురుపల్లి సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని లాభేరు రోడ్డులో శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి సురేష్ సారథ్యం లో ఏర్పాటు చేసిన కొత్త గవిడ వీధి శ్రీ సిద్ది వినాయక సేవా కమిటీ విగ్రహానికి సంబంధించి శుక్రవారం నాడు లడ్డు వేలంపాట ఘనంగా నిర్వహించారు. తాపేశ్వరం లడ్డు వేలంపాటలో చీపురుపల్లి కి చెందిన ప్రముఖులు పాల్గొని వేలం పాట పాడారు. వేలంపాట 5వేల 116 రూపాయలకు దక్కించుకున్న చీపురుపల్లి వ్యాపార వేత్త సూరి బంగారయ్య ఉమా శంకర్ దక్కించుకున్నారు. 51 కిలోల తాపేశ్వరం రోడ్డు మేళ తాళాలతో వారి ఇంటి వద్దకు భారీ ఊరేగింపుతో కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరసిద్ది వినాయక కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిన్న శ్రీను జన్మదిన వేడుకలు..

చీపురుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను శుక్రవారంనాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చీపురుపల్లిలో వెలసిన శ్రీ కనకమ లక్ష్మి ఆలయంలో మధ్య శ్రీనివాసరావు పేరుతో ముందుగా పూజలు జరిపించి అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంతో పాటు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులకు రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల వరహాల నాయుడు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ. సీనియర్ నాయకులు యస్.వి. రమణా రాజు, ధన్నాన జనార్ధన, పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథరావు, మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, చందక గురునాయుడు, బాణాన శ్రీను, బాణాన రమణ, ఇప్పిలి గోవింద, రేవల్ల సత్తిబాబు, గెరిడి రామదాసు, యస్.వి.జి.శ్రీను, కోరుకొండ దాలయ్య, ముళ్ళు పైడిరాజు, ప్రభాత్ కుమార్, మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబెర్స్, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గురువును గౌరవించాలి పూజించాలి

రామభద్రపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ జీవితవిలువులు నేర్పే ఉపాధ్యాయులను సమాజ ఎప్పుడు గౌరవిం చాలని నాయుడు వలస పాఠశాల ఇంగ్లీష్ బోధన పాఠశాల సహాయకులు జెసి రాజు అన్నారు. ఉపాధ్యాయులు వేణు, జెసి రాజు, కృష్ణం నాయుడు, జగదీశ్వరి, రాజమ్మ, వెంకట రమణలను పట్టు కండువాలు, దుస్సాలువాలతో సత్కరించారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను విద్యార్యులకు వివరించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయులు సర్వేపల్లి : అవంతీస్ ఉపాధ్యాయ వేడుకల్లో డాక్టర్ వకుళ

గరివిడి సెప్టెంబర్,5 ప్రభాతవార్త




ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి భారత దేశ ప్రథమ పౌరునిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయులని విజయనగరం జెఎన్‌టియు ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ వి.ఎస్.వకుళ అన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ పలు అంశాలపై ఉపన్యశించారు. కళాశాల అధ్యాపకులకి జ్ఞాపికలతో సత్కరించి గౌరవాన్ని అందించారు. కళాశాల పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి జన్మదిన వేడుకలు

కొత్తవలస, సెప్టెంబర్,5 ప్రభాతవార్త



మండలంలో శుక్రవారం రాష్ట్ర కొప్పెల వెలెమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కెల నాయుడు బాబు, వైఎస్సార్ పార్టీ నాయకులు కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు కొత్తవలసలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ పార్టీ కార్యకర్తలు కేక్ కటింగ్ చేశారు. చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు కేకును పంచుకొని చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పిటిసి నెక్కల శ్రీదేవి, ఎంపిపి గోపమ్మ, గోరపల్లి శివ, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పోలయవలస గ్రామంలో శాఖా గ్రంథాలయం ఏర్పాటు చేసిన యువత

గుర్ల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు అయితే చదువుకునే యువకులంతా ప్రయోజకులు గా తయారవుతారని తెట్టంగి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సంఘం నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పోలయవలస గ్రామంలో యూత్ఆధ్వర్యంలో నడుస్తున్న హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ఏర్పాటు చేసిన శాఖ గ్రంథాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభంచారు. ఈర్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సభ్యులు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏ.పి.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నెల్లిమర్ల,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) ఆధ్వర్యంలో నెల్లిమర్లలో బైరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపం ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుతగా ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఏ.సదాశివరావు, జిల్లా అధ్యక్షుడు డి. ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎన్.వి.పైడిరాజు తదితరులు కళ్యాణ మండపం ఆవరణలోని ఏపీటీఎఫ్ మాజీ నాయకులు, ఉపాధ్యాయ ఉద్యమ నేత స్వర్గీయ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, మరో నేత స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎన్.వి.పైడిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అయిన ఉపాధ్యాయులు మాతా రామకృష్ణ, కడలి రమేష్ కుమార్‌లను, అలాగే ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తున్న సతీస్వరరావు, పద్మలతలను ఘనంగా సత్కరించారు. సదాశివరావు, ఈశ్వరరావు మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు దిక్సూచి లాంటి వారిని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనదని అన్నారు. సంఘం నాయకుడు రాచర్ల చిన్నికృష్ణ,ఉపాధ్యాయ శ్రేయోభిలాషి, నాటక రంగ విశ్లేషకుడు భాషా తోపాటు పైడి రాజు, ఏపిటిఎఫ్ మండల నాయకులు ఉండు శ్రీనివాసరావు, కే బాలకృష్ణ,బొమ్మన ఈశ్వరరావు,పైడితల్లి పాల్గొన్నారు.

## గుర్లలో ఘనంగా జిల్లా పరిషత్‌చైర్మన్ జన్మదిన వేడుకలు

గుర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



జననాయకుడు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గుర్ల పార్టీ కార్యాలయంలో మండల వైసీపీ నేతలు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు నిర్వహణ, వర్తమాన రాజకీయాల్లో జిల్లా జడ్పీ చైర్మన్, జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) ఒక లెజెండ్ అని వైస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేసిన ఘనత ఉందన్నారు. పార్టీ అధినేతలకు వెన్ను దున్నుగా నిలుస్తూ ప్రజలకు అవసరమైనప్పుడు ఆపద్బాంధవుడు గుర్తింపు పొందారన్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి సీర అప్పలనాయుడు, జమ్ము సోమ నాయుడు తోట తిరుపతిరావు కెంగువ మధుసూదనరావు, వరద ఈశ్వరరావు బెల్లాన బంగారు నాయుడు బోళ్ళ మణి తదితరులు పాల్గొన్నారు.

## కొట్యాడలో ఘనంగా గురు పూజోత్సవం

లక్కవరపుకోట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోమాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించే గురు పూజోత్సవం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది కొట్యాడ జడ్పీ హైస్కూల్లో ఎచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో ముందుగా సర్వేపల్లి రాదాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విద్యార్థిని వున్నత వ్యక్తిగా మార్చగల శక్తి ఉపాధ్యునికి మాత్రమే ఉందని ఉపాద్యాయుడు బాధ్యతగా తమ కారవ్యాన్ని నిర్వహిస్తే ఈ సమాజంలో ఎందరో విద్యా వేత్తలను మేధావులను తయారు చేయవచ్చని ఎచ్ఎం అప్పలనాయుడు అభిప్రాయ పడ్డారు.

## నేడు మున్సిపల్ కొళాయి వాటర్ బంద్ : కమిషనర్

సాలూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డుల్లో కొళాయి వాటర్ సప్లై ఉండదని కమిషనర్ టిటి రత్నకు మార్ ప్రజలకు స్థానిక విలేకరుల ద్వారా సందేశం పంపించారు. శుక్రవారం ఆయన తెలియజేసిన వివరాల ప్రకారం పురపాలక సంఘంలో హెడ్ లైన్ బ్రేక్ డౌన్ అవ్వడం కారణంగా కొలాయి మంచినీటి సరఫరా ఉండదని తెలిపారు. అలాగే మరమ్మతులు అయిన తర్వాత నీటి సరఫరా ప్రతిరోజు యధాతతంగా జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించి మాకు సహకరించాలని కమీషనర్ కోరారు.

## ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ



కురుపాం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఈద్ మిలాద్ ఉన్ నబీ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు మండల కేంద్రంలో గల శివన్నపేట జామీయ మసీదు వద్ద శుక్రవారం మత గురువు దిల్ మహమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, జీవన శైలి గురించి వివరించారు. ఆయన జన్మదినం నాడే పండగను జరుపుకోవడానికి గల ఆవశ్యకత గూర్చి వివరించారు. అనంతరం శివన్నపేట మసీదు నుంచి కురుపాంలో గల రావాడ జంక్షన్ వరకు ముస్లిం సోదరుల కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షేక్ గౌస్, షేక్ జిలాని, షేక్ నిసార్, షేక్ నూరేళ్ళ, షేక్ ఆదిల్, ఇమ్రాన్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## జనసేన ఆధ్వర్యంలో సర్వేపల్లి జయంతి



విజయనగరం, సెప్టెంబర్,5 ప్రభాతవార్త

జనసేన నేత గురాన అయ్యలు కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురాన అయ్యలు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ అలవర్చి జీవితాన్ని నడిపించే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్యాడ రామకృష్ణ, కొర్నాన రామకృష్ణ, పిడుగు సతీష్, ఎంటి రాజేష్, మేడేపల్లి పవన్, సోమదుల సాయి, రౌతు కుమార్,సుంకరి వంశీ, జగదీశ్, వెంకటేష్, సురేష్, ఆనంద్, హిమంత్,మహేష్ పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో గురువు పాత్ర అపారం : ఎమ్మెల్సీ నార్తు రామారావు

కవిటి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



కవిటి మండలంలోని లోళ్ళ నారాయణ కళ్యాణ వద్ద గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ శ్రీ బెందాళం అశోక్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంఈఓ ధనుంజయ మజ్జి, విద్యావేత్తలు, ఉషోదయ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలి : ఏపీఈఆర్సీ సూచన



శృంగవరపుకోట,సెప్టెంబర్5, ప్రభాతవార్త

అదనపులోడును క్రమబద్ధీకరించుకోవాలని ఏపీఈఆర్సీ సూచిస్తుంది. ఈమేరకు విద్యుత్ వినియోగదారులకు మంచి అవకాశం కల్పిస్తూ క్రమబద్ధీకరణకు ఈఏడాది డిసెంబర్ వరకు ఆఫర్‌ను పొడిగించింది. అదనపు లోడును క్రమబద్ధీకరించుకున్న వారికి విద్యుత్ చార్జీల్లో 50శాతం వరకు రాయితీ వర్తిస్తుందని ఎస్.కోట ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. ఒక కిలో వాట్‌కు రూ.1250 చెల్లించి విద్యుత్ అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవచ్చనని తెలిపారు. దీనిపై ఏపీఈఆర్సీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. ఈఅవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## చిన్న శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేతలు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కు పార్టీ నెల్లిమర్ల నగర్ పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు సముద్రపు రామారావు తదితరులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరంలో జరిగిన చిన్న శ్రీను జన్మదినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని చిన్న శ్రేణికు దుస్సాలువా కప్పి పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, రామారావులతోపాటు టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కారుకొండ కృష్ణారావు, చిక్కాల సంతోష్ కుమార్, నల్లి శ్రీను, తుమ్మి నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, పెనుమత్స అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో జరిగే 11వ సిఐటియూ మహా సభలు జయప్రదం చేయండి

లక్కవరపుకోట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త




విజయనగరం జిల్లా రాజాంలో సిఐటీయూ 11వ మహా సభలు సెప్టెంబర్ 7, 8 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎల్.కోట మండల సిఐటీయూ నాయకులు తరిని వెంకట రమణ మహా సభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యమాల పురిటి బిడ్డ కార్మిక కర్శక ఉద్యోగులు రైతులు కూలీల కోసం పోరాడే నిత్య పోరాట సారధి సిఐటీయూ అని ఈ సభలు రాజాం శ్రీ సాయి నటరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారని ఈ మహా సభలలో ఉద్యోగులు కార్మికులు అలాగే జిల్లాలో అనేక ఉద్యమాలో పాల్గొన్న నాయకులు పాల్గొంటారని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లు కారణంగా జరిగే నష్టం వాటిని ఎలా తిప్పి కొట్టాలో అలాగే ఇతర కార్మిక సమస్యలపై వక్తలు మాట్లాడు తరానికి ఈ సభలకు మండలం నుంచికార్మికులు అందరు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు

### పది మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

దత్తిరాజేరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని వివిద గ్రామాల్లో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేయగా మండలంలోని గడసాం గ్రామానికి చెందిన డి.రమణ అనే వ్యక్తి పది మద్యం బాటిల్‌తో పట్టుకోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ జె జనార్ధన్ రావు తెలిపారు సదరు పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు ఎక్సైజ్ పరిధిలో ఇప్పటి వరకు 139 మంది బెల్ట్ షాపులు నిర్వాహకులపై కేసు నమోదు చేసి 256.32 లీటర్ల మధ్యమును 6.5 లీటర్ల బీరును సీసాలుస్వాధీన చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిం చిన బెల్ట్ షాపు వేలంపాట్లు వేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో మద్యం దుకాణాలను ఎప్పుడు కప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని నిబంధనలకు లోబడి మద్యం వ్యాపారాలు మద్యం విక్రయించుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు ఎమ్మార్పీ ధరకు మించి ఏ మద్యం షాపులోనైనా మద్యం అమ్మితే 94409 02367 నెంబర్‌కు ఫోన్ చేసి నాకు ఫిర్యాదు చేయవలెనని తెలియజేశారు. ఆయన వెంట ఎస్సై ఐపి నరేంద్ర కుమార్ పోలీసులు గంగాధరుడు అప్పారావు పాల్గొన్నారు.

## 3 ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన మల్యాడ యువతి



### ఘనంగా సత్కరించిన గ్రామ పెద్దలు

నెల్లిమర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మెగా డిఎస్‌సిలో 3 ఉపాధ్యాయ పోస్టులు సాధించిన నెల్లిమర్ల మండలం మల్యాడ గ్రామానికి చెందిన పప్పల భవానికి ఆ గ్రామంలో గ్రామ పెద్దలు చేతుల మీదుగా శుక్రవారం ఘన సత్కారం జరిగింది. గ్రామానికి చెందిన పప్పల సూర్య నాయుడు లక్ష్మీనారాయణ దంపతుల కుమార్తె భవాని ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ 2025లో ఎస్‌జిటిలో 55వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ లో 12వ ర్యాంకు, టిజిటిలో 11వ ర్యాంకు సాధించి మూడు ఉద్యోగాలకు ఎంపికైంది. ఆ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు భవానీని దుస్సాలువ పూలదండలతో సత్కరించారు. టిడిపి నాయకులు గేదెల మహేష్, పల్లి అప్పలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు, వైసీపీ నాయకుడు పప్పల బలరాం, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పల్లి ఈశ్వరరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఫణి కుమార్, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, తిరుమల్ రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి తూట్లు పొడుస్తున్న ఆర్టీసీ అధికారులు

### ఆర్టీసీ నిర్వాహకం స్త్రీ శక్తి పథకం మహిళలకు శాపం-అంతంతమాత్రంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు సౌకర్యం

పాచిపెంట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకము మహిళలకు ఉచిత బస్సు సదుపాయం పాచిపెంట మండల మహిళలకు అందని ద్రాక్ష పండులా ఉందని పలువురు మహిళలు ప్రభాతవార్త వద్ద వాపోయారు. మండల కేంద్రమైనపాచిపెంటకు సాలూరు నుండి నిత్యం రద్దీగా అనేక వాహనాలు రాను పోను ప్రయనిస్తుంటాయి. సాలూరు పాచిపెంట కు అనేక అవసరాలు నిమిత్తంమహిళలతో పాటు వృద్ధులు, విద్యార్థులు ఉద్యోగులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా సిక్స్ స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి రాష్ట్రమంతటా ప్రారంభం రోజున పాచిపెంటకు ఒక ఆర్టీసీ బస్సు ఆర్టీసీ అధికారులు నడిపి మరుసటి రోజు నుండి విద్యార్థుల కొరకు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 4:30 నుంచి 6 గంటల లోపు రెండుసార్లు ఆర్టీసీ అధికారులు నడుపుతున్నారు. ఇలాగా ఇలా ఆర్టీసీ బస్సు ఎన్ని సార్లు రావడం వలన విద్యార్థులకు తప్ప ఎవరికీ ఉపయోగం లేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు పత్రికల్లో ప్రజా ప్రతినిధులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఆర్టీసీ అధికారులు నీమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప పాచిపెంటకు ఆర్టీసీ బస్సును నడపడం లేదన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టినప్పటికీ ఆర్టీసీ అధికారులు కు పాచిపెంట మండలానికి ఆర్టీసీ అధికారులునిర్లక్ష్యం వలన స్త్రీ శక్తి పథకానికి అబాస్పాల్ చేస్తున్నారనీ విమర్శలు పలువురు మహిళలు ప్రభాత వార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన శాఖ మంత్రి స్పందించి స్త్రీ శక్తి పథకం ఉచిత బస్సును ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.

5.9-TERA PAGE 8.qxd:5.9-TERA PAGE 8.qxd 1/1/02 5:48 AM Page 1



# 'వీర చంద్ర హాస' 19న గ్రాండ్ రిలీజ్


జగదీష్

## 'అర్జున్ చక్రవర్తి' బెస్ట్ సినిమాటో గ్రాఫర్

'అర్జున్ చక్రవర్తి' చిత్రంతో కెమెరా మెన్‌గా జగదీష్ చీకటి పేరు ఎక్కువగా విని పిస్తోంది. విజువల్ ట్రీట్‌గా మూవీని తెరకెక్కించిన జగదీష్ చీకటి పనితనం గురించి ప్రస్తుతం అందరూ మాట్లాడుకుంటున్నారు. 'అర్జున్ చక్రవర్తి' చిత్రానికి గానూ ఎన్నో అంతర్జాతీయ వేడుకల్లో బెస్ట్ సినిమాటో గ్రఫర్‌గా జగదీష్ చీకటి అవార్డుల్ని అందుకున్నారు.'అర్జున్ చక్రవర్తి' ప్రస్తుతం విజయవంతంగా దూసుకుపోతోండటంతో కెమెరామెన్ జగదీష్ చీకటి చెప్పిన సంగతులివే.

**మీ నేపథ్యం ఏంటి? మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది?** నాకు డ్రాయింగ్, ఫోటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. ఫోటోగ్రఫీలోనూ మాస్టర్స్ చేశాను.దూరదర్శన్‌లోనూ పని చేశాను. స్టిల్ ఫోటోగ్రఫీలోనూ అవార్డులు వచ్చాయి. ఎన్నో కమర్షియల్ యాడ్స్,ఎన్నో ప్రాజెక్టులను చేశాను. అలా చేస్తున్న సమయంలోనే జత కలిసే మూవీకి అవకాశం వచ్చింది.

**మీఫ్యామిలీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండేది?**మా నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం చేస్తారు. నాకు ఎప్పుడూ కూడా ఫుల్ సపోర్ట్ ఇస్తుండేవారు. నచ్చిన పని ఏదైనా సరే చేయమని, అనేవారు. .అప్పుడు కూడా నాకు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు.

**అర్జున్ చక్రవర్తి విషయంలో మీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి.** హాలీవుడ్ స్థాయికి ధీటుగా మనం తీస్తున్నాం. మా అర్జున్ చక్రవర్తి కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఆ స్థాయి లుక్ వచ్చేందుకు నేచరల్ లైటింగ్‌లోనే షూటింగ్ చేశాం.

**అర్జున్ చక్రవర్తి షూటింగ్ టైంలో ఎదురైన సవాళ్లు?** మంచు కురిసే ప్రాంతం కదా అని కాశ్మీర్‌కు వెళ్లాం. కానీ మేం వెళ్లినప్పుడు అక్కడ మంచు పడటం లేదు. దీంతో అక్కడే మంచు కురిసే వరకు ఎదురుచూశాం. అలా చివరకు మైనస్ 8 డిగ్రీల వరకు వెళ్లింది.అలా మంచు కురుస్తుంటే స్వర్గమంటే ఇదేనేమో అన్నట్టుగా కనిపించింది. దీంతో మేం అనుకున్న దానికింటే బాగా షూట్ చేశాం.

**కంచి కామాక్షి కోల్‌కతా కాళీ** క్రియేషన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం "వీర చంద్రహాస". మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద, ప్రజ్వల్ దేవరాజ్ నటించిన 'రాక్షస' చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన. తాజాగా "వీర చంద్రహాస" తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. సెప్టెంబర్ 19న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇటీవల ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించి మూడు వందల కోట్లు కలెక్షన్స్ రాబట్టిన "మహావతార్ నరసింహా" తర్వాత హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో విడుదల చేస్తున్న "వీర చంద్రహాస" చిత్రంపై అంచనాలు నెలకొన్నాయి. ఆ చిత్రం తరహాలోనే ఇది కూడా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని నిర్మాతలు అన్నారు. కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్. వీర చంద్రహాసచిత్రానికి దర్శకత్వం వహించారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో శిథిల్ శెట్టి, నాగశ్రీ జిఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వెగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై ఎన్ ఎస్ రాజ్‌కుమార్ నిర్మించారు. కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. సందర్భంగా నిర్మాత ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ, కన్నడలో విడుదలైన' వీర చంద్రహాస" చిత్రం హిట్ టాక్‌తో పాటు మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ మూవీ తెలుగు రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి కూడా తెలుగు ఆడియెన్స్ బ్రహ్మారథం పడతారని ఆశిస్తున్నా. సినిమా సక్సెస్ గ్యారెంటీ అని నమ్ముతున్నా. తనదైన సంగీతంతో అందర్నీ మెప్పించిన రవి బస్రూర్ దర్శకుడిగానూ సత్తా చాటడం సంతోషంగా ఉంది. ఇటీవల విడుదలైన 'మహావతార్ నరసింహ' చిత్రం తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండటంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని బలంగా నమ్ముతున్నాం అని అన్నారు. సంగీత దర్శకుడు, దర్శకుడు రవి బస్రూర్ మాట్లాడుతూ. డైరెక్టర్‌గా నేను రూపొందించిన ఈ సినిమాను కన్నడ ప్రేక్షకులు బాగా ఆదరించారు. తెలుగు ఆడియెన్స్‌కు కూడా కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నా. శివరాజ్‌కుమార్‌తో పాటు ఇందులో నటించిన నటీనటులంతా చాలా బాగా సపోర్ట్ చేశారు.




జాన్వీ కపూర్

# సెన్సార్ పనులు ముగిసిన 'కిష్కింధపురి'




**టాలీవుడ్ లో** తెరకెక్కుతున్న చిత్రాల్లో 'కిష్కింధపురి' కూడా ఒకటి. హారర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమాలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమా పై సాలిడ్ అంచనాలు పెంచింది.

ఇక ఇప్పుడు ఈ సినిమా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలోని కంటెంట్ కేవలం పెద్ద వారికే అని ఈ సర్టిఫికెట్ ఇష్యూ చేసింది. హారర్ ఎలిమెంట్స్ వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది.

అయితే, ఈ సినిమా లో ఒక్క కట్ కూడా లేకుండా సెన్సార్ ఈ నిర్ణయం తీసుకోవడం తో చిత్ర యూనిట్ హర్షం వ్యక్తం చేస్తోంది. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాని కౌశిక్ పెగళ్లపాటి డైరెక్ట్ చేస్తున్నాడు. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కి రెడీ అయింది.

# ఓ.. చెలియా' చిత్రం నుండి.. నువ్వే చెప్పు చిరుగాలి పాట విడుదల

**ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్**, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం ఓ.. చెలియా. ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదఓ.. చెలియా నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయించారు.

నువ్వే చెప్పు చిరుగాలి అంటూ సాగే ఈ పాటను మంచు మనోజ్ విడుదల చేశారు. పాటను రిలీజ్ చేసిన అనంతరం చిత్ర యూనిట్‌కి మంచు మనోజ్ అభినందనలు తెలియజేశారు. ఈ పాటను సాయి చరణ్ ఆలపించగా.. ఎంఎం కుమార్ బాణీని అందించారు. ఇక సుధీర్ బగడి రాసిన సాహిత్యం ఆకట్టుకునేలా ఉంది. లిరికల్ వీడియోని చూస్తుంటే మంచి ప్రేమ కథా చిత్రాన్ని అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఇక హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా ఉంది. ఈ మూవీకి సురేష్ బాలా కెమెరామెన్‌గా, ఉపేంద్ర ఎడిటర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించబోతోన్నారు.



# ' టన్నెల్' ట్రైలర్ విడుదల




అథర్వా మురళీ క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నాడటే బ్లాక్ బస్టర్ పక్కా అన్నట్టే. ప్రస్తుతం అథర్వా యాక్షన్ ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో' టన్నెల్' అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ విడుదల చేసి అంచనాలు పెంచేశారు. 'యూనిఫామ్ వేసుకున్న తరువాత అందరూ ఫ్యామిలీనే' అని ట్రైలర్ లో హీరో చెప్పిన డైలాగ్ చూస్తే టన్నెల్ సినిమా ఎలా ఉంటుందో అర్థం అవుతుంది. ఇక ఇందులో సస్పెన్స్ థ్రిల్లర్ యాక్షన్‌కి ఎంత ఇంపార్టెన్స్ ఉందో లవ్ ట్రాక్ కి కూడా అంతే ప్రాధాన్యం ఉందని తెలుస్తోంది. లావణ్య త్రిపాఠి, అథర్వ కాంబో అందరినీ అలరించేలా ఉంది. గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు. జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. తెలుగు వెర్షన్ ప్రమోషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. అథర్వా మురళీ తెలుగు ప్రమోషన్స్‌లో సందడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

# 'రీ ర్యాంప్' నుంచి స్పెషల్ పోస్టర్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం " రీర్యాంప్ సినిమా నుంచి 'ఓనమ్' పండుగ శుభాకాంక్షలతో స్పెషల్ పోస్టర్ విడుదల, దీపావళి సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " రీర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "రీర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.ఈ రోజు 'ఓనమ్' పండుగ సందర్భంగా " రీర్యాంప్" సినిమా నుంచి విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కేరళ నేపథ్యంగా జరిగే కథను " రీర్యాంప్" మూవీలో సరికొత్తగా చూపించబోతున్నారు. ఓనమ్ పండుగ సెలబ్రేషన్స్‌తో సాగే పాటను కూడా ఈ మూవీలో ప్రత్యేకంగా చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ సక్సెస్‌ఫుల్ గా జరుగుతున్నాయి. ఈ నెల 9న "రీర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ మెలొడీ సాంగ్ 'కలలే కలలే' విడుదల చేయబోతున్నారు.నటీనటులు: కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెలకిషోర్ తదితరులు.రచన, దర్శకత్వం: జైన్స్ నాని.



# 'ది గేమ్ :యు నెవర్ ప్లే ఎలోన్' అక్టోబర్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్



శ్రద్ధా శ్రీనాథ్, రాజేష్ ఎం. సెల్వా గ్రిప్పింగ్ థ్రిల్లర్ 'ది గేమ్: యు నెవర్ ప్లే ఎలోన్ " అక్టోబర్ 2న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ శ్రద్ధా శ్రీనాథ్ లీడ్ రోల్ లో నెట్‌ఫ్లిక్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ కలసి చేస్తున్న న్యూ థ్రిల్లర్ "ది గేమ్: యూ నెవర్ ప్లే ఎలోన్" అక్టోబర్ 2న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. బ్లాక్ వారంట్ తర్వాత నెట్‌ఫ్లిక్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ని రాజేష్ ఎం. సెల్వా డైరెక్ట్ చేస్తున్నారు.

లీడ్ రోల్‌లో శ్రద్ధా శ్రీనాథ్ నటిస్తుండగా, సంతోష్ ప్రతాప్, చందినీ, శ్యామహరిని, బాలహాసన్, సుబాష్ సెల్వం, వివియా సంతోష్, ధీరజ్, హెమా ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. స్ట్రాంగ్ స్టోరీటెల్లింగ్‌తో పాటు టైమ్‌లి థీమ్స్‌ని మిక్స్ చేస్తూ ఆడియన్స్‌కి డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ.. 'ది గేమ్' మా ఈ ఏడాది ఫస్ట్ తమిళ సిరీస్. సరికొత్త స్టోరీని తీసుకొస్తున్నాం. ఒక ఫీమేల్ గేమ్ డెవలపర్‌పై జరిగే కోఆర్డినేటెడ్ అటాక్ వెనక వాళ్లను ట్రాక్ చేసే ఆమె జర్నీని ఈ థ్రిల్లర్ గా ప్రజెంట్ చేస్తునాం. అప్లాజ్ తో మా కలయికలో ఇప్పటికే బ్లాక్ వారంట్ వచ్చింది. ఇప్పుడు ఈ సిరీస్ కూడా చాలా రెలివెంట్‌గా ఉంటుంది. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎండీ సమీర్ నాయర్ మాట్లాడుతూ, ది గేమ్ అనేది డిజిటల్ యుగం రియాలిటీలను చూపించే టైమ్‌లి స్టోరీ. రాజేష్ సెల్వా స్టైల్‌తో స్ట్రాంగ్ స్టోర్బీటెల్లింగ్ తో ఆడియన్స్‌కి చాలా కనెక్ట్ అవుతుంది.డైరెక్టర్ రాజేష్ ఎం. సెల్వా మాట్లాడుతూ.. ది గేమ్ కేవలం థ్రిల్లర్ మాత్రమే కాదు, మనం ఉన్న రియల్ వరల్డ్‌కి అద్దం పడుతుంది. ఇది పీపుల్, వాళ్ల ఛాయిస్‌లు, బలహీనతలు, నిజం - అబద్ధం మధ్య సన్నని లైన్ గురించిన కథ. నెట్‌ఫ్లిక్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయిక వలన మాకు క్రియేటివ్‌గా కొత్త ఎక్స్‌పెరిమెంట్స్ చేసే లిబర్టీ దొరికింది. థ్రిల్లర్ సస్పెన్స్‌తో పాటు, ఫ్యామిలీ కాంప్లిక్ట్ కి సంబంధించిన ఎమోషన్స్‌ని కూడా కలిపి చూపించే ఈ సిరీస్ ఆడియన్స్‌కి సరికొత్త అనుభూతిని అందించబోతోంది.